RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
# లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: శిలకమర్రి రంరెడ్డి
LGTV

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,219 | పేజీలు -12 | శుక్రవారం - 04 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

## తెలంగాణ రాజకీయాల్లో
# తరువాత ఏం జరగనుంది..?

### కొండా సురేఖ, చిన్నారెడ్డిపైనా కూడా కాంగ్రెస్ అధిష్ఠానం వేటు

- పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్న నేతలకు సీఎం రేవంత్ బలమైన సంకేతం
- కొండా సురేఖ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా?
- ఆమె కాంగ్రెస్‌లో కొనసాగే అవకాశముందా?"
- మంత్రి వర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్‌కు గవర్నర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సిఫార్సు



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో సంచలన పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి. మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడంతో చిన్నారెడ్డిపైనా కూడా కాంగ్రెస్ హై కమాండ్ వేటు వేసింది. ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్‌గా చిన్నారెడ్డిని తొలగించింది. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి తన పంతాన్ని నెగ్గించుకున్నారు. దీంతో పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్న నేతలకు సీఎం రేవంత్ బలమైన సంకేతం పంపినట్లయింది. రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న మిగతా 2 లో




### స్థానిక ఎన్నికలన్నీ ఈ ఏడాదిలోపు పూర్తిచేయాలి

- వెలిగొండ, పోలవరం ఎడమ కాలువకు నీటి విడుదలపై వైకాపా దుష్ప్రచారం
- జలాశయాల్లో నీళ్లున్నా పంటలకు ఇవ్వట్లేదని గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోంది
- కూటమి ప్రభుత్వం చేసిన ప్రతి మంచి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది
- రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు సమాచారం అందించాలి
- నరసాపురంలో ప్రజల అధీనంలో ఉన్న 6 వేల ఎకరాలకు పట్టాలు లేవు

2లో

## అక్టోబరు నుంచి కొత్త పింఛన్లు: మంత్రి లోకేశ్
### స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలి



2లో

- వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ.. అర్హులకు కొత్త పింఛన్లు అందించాలి
- అక్టోబరులోగా స్థానిక ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుంది
- విద్యాశాఖను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న కుట్రలపై అప్రమత్తంగా ఉండాలి
- కొన్ని సమస్యలు ఒకరిద్దరు అధికారుల పనితీరుతోనే ఉత్పన్నమయ్యాయి

## విమానాశ్రయాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి
### విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణను పూర్తి చేసి ఇచ్చాం

- డిసెంబర్ నాటికి ఖరారు చేసి పనులకు అదే నెలలో శంకుస్థాపన చేస్తాం
- హెలీ టూరిజంతో తెలంగాణలో పర్యాటక రంగం మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుంది
- హుస్సేన్ సాగర్‌లో సీ-ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తాం



హైదరాబాద్: తెలంగాణలో ఆదిలాబాద్, మామూనూరు (వరంగల్) విమానాశ్రయాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుకి విజ్ఞప్తి చేశారు. మిగతా 2 లో



2లో

### కొండా సురేఖను బర్తరఫ్ చేయాలంటూ
### గవర్నర్ కు రేవంత్ రెడ్డి లేఖ.. చిన్నారెడ్డిపై వేటు

పార్టీలో నెలకొన్న వివాదాలకు
తెరదించిన కాంగ్రెస్ అధిష్ఠానం
సురేఖను కేబినెట్ నుంచి తొలగించేందుకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్
ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవి నుంచి చిన్నారెడ్డి తొలగింపు

# ఉత్తరాంధ్ర ఉన్నతాంధ్రగా మారుతుంది
### గోదావరి జలాలు తెచ్చిన చంద్రబాబుకు ఉత్తరాంధ్ర రైతుల జేజేలు..

- పాయకరావుపేటలో పండగ వాతావరణం
- దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు
- పాయకరావుపేట వద్ద నీటిని విడుదల చేసి జలహారతి ఇచ్చిన సీఎం చంద్రబాబు
- 4 జిల్లాల్లో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు
- ఇక ఉత్తరాంధ్రకే వలసలు వస్తాయన్న ముఖ్యమంత్రి
- గోదావరి జలాలు తీసుకొచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు





అమరావతి: "ఉత్తరాంధ్రకు గోదావరి నీళ్లు వచ్చాయి. ఇక ఈ ప్రాంతంలోని బీళ్లన్నీ పంటలతో కళకళలాడతాయి. అన్నవరం సత్యదేవుడి ఆశీస్సులతో అనకాపల్లికి వచ్చిన గోదారమ్మను.. వచ్చే ఏడాదికి సింహాచలం అప్పన్న చెంతకు, ఆపై అరసవల్లి సూరీడి పాదాల వద్దకు తీసుకెళ్లి, వంశధార వరకు గోదావరి జలాలను తరలిస్తాం" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా మిగతా 2 లో



2లో

### ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--
# 2026కు రండి

- హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7 నుంచి మూడు రోజులపాటు ఈ సదస్సు
- సదస్సులో భాగంగా రక్షణ ఎక్స్‌పో--2026ను ప్రారంభించాలని వినతి
- ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు కోసం మరో 750 ఎకరాల భూసేకరణకు సిద్ధమని వెల్లడి

## కేబినెట్ నుంచి తొలగింపు..
## కొండా సురేఖ ఏమన్నారంటే?
### జగ్గారెడ్డి, రాజగోపాల్ రెడ్డిపై చర్యలేవని సూటి ప్రశ్న

- కేబినెట్ నుంచి తనను తొలగించడాన్ని ఖండించిన కొండా సురేఖ
- వివరణ అడగకుండానే నిర్ణయం తీసుకున్నారని ఆవేదన
- కూతురి వ్యాఖ్యలకు నేను బాధ్యురాలిని కాదంటూ స్పష్టీకరణ



హైదరాబాద్: తెలంగాణ మంత్రివర్గం నుంచి తనను బర్తరఫ్ చేయడంపై మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను కేబినెట్ నుంచి తొలగించాలని గవర్నర్‌కు సిఫార్సు చేసిన నేపథ్యంలో, ఈ నిర్ణయాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఎటువంటి ముందస్తు సమాచారం మిగతా 2 లో

## యూపీ ఎన్నికలకు ముందు బీఎస్పీలో కీలక పరిణామం..



2లో

### మేనల్లుడు ఆకాశ్‌పై మాయావతి సంచలన నిర్ణయం

పెద్ద బాధ్యతలకు ఆకాశ్ ఆనంద్ ఇంకా పరిణతి చెందలేదన్న మాయావతి
కీలక పదవులకు దూరం చేసే సంకేతాలు
పార్టీలో కొనసాగుతారని స్పష్టీకరణ
'ఎక్స్' ప్రొఫైల్ మార్చిన ఆకాశ్ ఆనంద్
బీఎస్పీ జాతీయ కన్వీనర్ పదవిపై ఉత్కంఠ

## వైఎస్సార్ హయాంలోనే 79 శాతం
# కాలువ పనులు పూర్తయ్యాయి
### ప్రజాధనంతో ప్రభుత్వం పబ్లిసిటీ స్టంట్లు చేస్తోంది

- క్రెడిట్ కొట్టేసేందుకే స్టంట్లు.. కూటమి ప్రభుత్వంపై జగన్ ఆరోపణలు
- సాగునీటి ప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వాన్ని విమర్శించిన జగన్
- పాత ప్రాజెక్టులకు క్రెడిట్ కొట్టేయాలని చూస్తున్నారని ఆరోపణ
- పురుషోత్తపట్నం నీటిని పోలవరం నీళ్లుగా చూపిస్తున్నారన్న జగన్



అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం కొత్తగా పనులేమీ చేపట్టకుండా, మిగతా 2 లో



2లో

### 'వాళ్లు బాత్‌రూమ్‌కు వెళ్లినా మాకు తెలిసిపోతుంది'..
## ఇరాన్‌పై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

ఇరాన్‌పై అమెరికా నిఘా పూర్తిస్థాయిలో ఉందన్న ట్రంప్
అవసరమైతే మరోసారి దాడి చేస్తామని హెచ్చరిక
హర్మూజ్‌పై తమకు బలమైన పట్టు ఉందని వెల్లడి
ఇరాన్ తాజా దాడుల్లో 18 మంది మృతి
అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతిదాడులు

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## 'వాళ్లు బాత్‌రూమ్‌కు వెళ్లినా మాకు తెలిసిపోతుంది'..
# ఇరాన్‌పై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ: అమెరికా-ఇరాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు పెరిగాయి. ఇరాన్‌పై తమ నిఘా ఎంత పకడ్బందీగా ఉందో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఇరాన్‌లో ఏం జరుగుతుందో తమకు ఎప్పటికప్పుడు తెలుస్తోందన్నారు. అవసరమైతే ఎప్పుడైనా మరో దాడి చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఓవల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన ట్రంప్.. తాజా ఘర్షణ ఎక్కువ కాలం సాగదని అభిప్రాయపడ్డారు. ఇరాన్ కదలికలపై అమెరికాకు పూర్తి సమాచారం ఉందన్నారు. "వాళ్లు బాత్‌రూమ్‌కు వెళ్లినా మాకు తెలిసిపోతుంది" అంటూ అమెరికా నిఘా సామర్థ్యాన్ని వివరించారు. హార్ముజ్ జలసంధిపై తమకు బలమైన పట్టు ఉందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఇరాన్ ఏర్పాటు చేస్తున్న రాడార్, క్షిపణి వ్యవస్థలను అమెరికా గుర్తించిందన్నారు. సముద్రంలో మైన్స్ వేసేందుకు ఇరాన్ సిద్ధం చేస్తున్న రాకెట్‌ను దాడిలో ధ్వంసం చేశామని చెప్పారు. తాజా అమెరికా దాడుల్లో ఇరాన్‌లో కనీసం 18 మంది చనిపోయారు. మరో 108 మంది గాయపడ్డారు. హార్ముజ్ సమీపంలోని కుహెస్తాక్‌లో జరిగిన వివాహ వేడుకపై కూడా దాడి జరిగినట్లు టెహ్రాన్ తెలిపింది. అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ కూడా ఎదురుదాడులకు దిగింది. కువైట్, జోర్డాన్, యూఏఈ, బహ్రెయిన్, ఇరాక్‌లోని కుర్దిస్థాన్ ప్రాంతాల్లో ఉన్న అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. కువైట్‌లో ఇరాన్ నుంచి వచ్చిన క్షిపణి, డ్రోన్ దాడిని అడ్డుకున్నట్లు అక్కడి సైన్యం తెలిపింది.

## యూపీ ఎన్నికలకు ముందు బీఎస్పీలో కీలక పరిణామం..

ఢిల్లీ: బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ అధినేత్రి మాయావతి తన మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పెద్ద బాధ్యతలు చేపట్టే స్థాయిలో ఆయన ఇంకా పరిణతి సాధించలేదని స్పష్టం చేశారు. దీంతో వచ్చే ఏడాది జరగనున్న ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ జాతీయ కన్వీనర్‌గా ఆకాశ్ ఆనంద్ పార్టీని నడిపించే అవకాశం లేదనే సంకేతాలు వెలువడ్డాయి. బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన జాతీయ కమిటీ సమావేశంలో మాయావతి ఈ వ్యాఖ్యలు చేశారు. ఆకాశ్ ఆనంద్ పార్టీలో కొనసాగుతారని, అయితే ప్రస్తుతం ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించడం సరికాదని చెప్పారు. పరిస్థితులను ఆయన పరిణతితో ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. "ఆకాశ్ ఆనంద్ పార్టీలో పనిచేయడానికి నేను అనుమతించాను. అయితే ఈ విషయంలో ఆయన మరింత పరిణతి సాధించాలి. అప్పటివరకు ఆయనకు ముఖ్యమైన పార్టీ బాధ్యతలు అప్పగించడం సముచితం కాదు" అని మాయావతి పేర్కొన్నారు. పార్టీని కాపాడుకోవడంతో పాటు ప్రజలకు మరింత చేరువ కావడంపై దృష్టి పెట్టాలని ఆమె పార్టీ నేతలకు సూచించారు. ప్రత్యర్థులు లంచాలు, బెదిరింపులు, వివక్ష వంటి మార్గాలతో బీఎస్పీని బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మాయావతి వ్యాఖ్యల తర్వాత ఆకాశ్ ఆనంద్ తన 'ఎక్స్' ప్రొఫైల్‌ను కూడా మార్చారు. గతంలో బీఎస్పీ జాతీయ కన్వీనర్‌గా ఉన్న ఆయన ఇప్పుడు తన ప్రొఫైల్‌లో 'బీఎస్పీ కార్యకర్త'గా పేర్కొన్నారు. దీంతో ఆయన మద్దతుదారుల్లో నిరాశ వ్యక్తమైంది. ఆకాశ్ ఆనంద్‌ను 2025 ఆగస్టులో బీఎస్పీ జాతీయ కన్వీనర్‌గా నియమించారు. దీంతో ఆయన మాయావతి తర్వాత పార్టీలో కీలక నేతగా ఎదుగుతున్నారనే అంచనాలు ఏర్పడ్డాయి. యువతను బీఎస్పీ వైపు తీసుకురావడంతో పాటు యూపీలో పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తారని అప్పట్లో మాయావతి ప్రకటించారు. తాజా పరిణామాలతో ఆ అంచనాలపై అనిశ్చితి నెలకొంది.

## కొండా సురేఖను బర్తరఫ్ చేయాలంటూ
## గవర్నర్ కు రేవంత్ రెడ్డి లేఖ.. చిన్నారెడ్డిపై వేటు

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ సర్కార్, పార్టీలో నెలకొన్న తీవ్ర వివాదాలకు అధిష్ఠానం తెరదించింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలిగించేందుకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, ఆమెను బర్తరఫ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సురేఖ స్వచ్ఛందంగా రాజీనామా చేసేందుకు నిరాకరించిన నేపథ్యంలో, ఆమెను కేబినెట్ నుంచి తొలిగించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు అధికారికంగా సిఫారసు లేఖను పంపించారు. కొండా సురేఖ కుమార్తె సీఎంపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, ఆ తదనంతరం చోటుచేసుకున్న పరిణామాలు కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ సిఫారసులకు, చివరికి బర్తరఫ్‌కు దారితీశాయి. మరోవైపు పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన సీనియర్ నేత చిన్నారెడ్డిపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వేటు వేసింది. ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవి నుంచి చిన్నారెడ్డిని తొలిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో జీహెచ్ఎంసీ మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్‌గా నియమించింది. వీటితో పాటు ఇతర కీలక పదవుల్లోనూ ప్రభుత్వం నియామకాలు చేపట్టింది. మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్‌పర్సన్‌గా గుండు సుధారాణిలను నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.

## ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026కు రండి

న్యూఢిల్లీ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026కు హాజరు కావాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7 నుంచి మూడు రోజులపాటు జరిగే ఈ సదస్సులో భాగంగా రక్షణ ఎక్స్‌పో--2026ను ప్రారంభించాలని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా రేవంత్‌రెడ్డి రాజ్‌నాథ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ కార్మిక, గనుల శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి, ఎంపీలు ఎం.అనిల్‌కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కర వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ సమ్మిట్ లక్ష్యాలను రాజ్‌నాథ్‌కు సీఎం వివరించారు. రక్షణ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వారిద్దరూ చర్చించారు.

ఏరోస్పేస్, రక్షణ, అంతరిక్ష రంగాలపై ప్రత్యేక సదస్సుతోపాటు ఎయిర్ షో, ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్, భూఉపరితల రక్షణ వ్యవస్థలకు సంబంధించిన లైవ్ డెమోలు డిఫెన్స్ ఎక్స్‌పోలో ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి రాజ్‌నాథ్‌కు వివరించారు. ఈ దృష్ట్యా డిఫెన్స్ ఎక్స్‌పోకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని, ఆహూతులకు మార్గనిర్దేశం చేయాలని కోరారు. ఎయిర్ షో నిర్వహణకు గగనతల అనుమతుల మంజూరు చేయాలని.. యుద్ధ విమానాల భాగస్వామ్యంతోపాటు సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాల ప్రదర్శనలు ఉండేలా ఆదేశాలివ్వాలని విన్నవించారు. స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రదర్శనకు కూడా మద్దతు అందించాలన్నారు. త్రివిధ దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థల డెమోలను ఈ ఎక్స్‌పోలో ఏర్పాటు చేయాలని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించిన భూసేకరణ గురించి రాజ్‌నాథ్ సింగ్, రేవంత్‌రెడ్డి మధ్య చర్చ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాల భూమిని సేకరించిందని రేవంత్ చెప్పారు. ఈ విమానాశ్రయం కోసం రక్షణ శాఖ మొత్తం 1,500 కోరిందని.. ఆ మేరకు మరో 750 ఎకరాల భూసేకరణ ప్రక్రియ చేపడతామని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో డీఆర్‌డీఎల్ ప్రాజెక్టు కోసం 416.18 ఎకరాలను నామమాత్రపు రుసుముతో 33 ఏళ్ల లీజు ప్రాతిపదికన కేటాయించనున్నట్లు రాజ్‌నాథ్‌కు సీఎం వివరించారు.

## మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయండి..
# గవర్నర్‌కు సీఎం లేఖ



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మంత్రి కొండా సురేఖ , ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై కాంగ్రెస్ అధిష్ఠానం వేటు వేసింది. ఈ మేరకు హైకమాండ్ నిర్ణయం తీసుకుంది. క్యాబినెట్ నుంచి సురేఖను తొలగించేందుకు అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో సీఎం రేవంత్‌రెడ్డి (=వఝుత్‌ష్త్ర =వ꠶ఎఎ) గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లాకు లేఖ పంపారు. ఆమెను తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీఎం కోరారు. రాజీనామాకు కొండా సురేఖ ససేమిరా అనడంతో ఆమెను తొలగించాలని సీఎం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. సీఎం లేఖపై గవర్నర్ త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు.

చిన్నారెడ్డి స్థానంలో గద్వాల్ విజయలక్ష్మి

మరోవైపు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్న చిన్నారెడ్డి స్థానంలో జీహెచ్ఎంసీ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని సీఎం రేవంత్ నియమించారు. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్‌పర్సన్‌గా జి.సుధారాణి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఏం జరిగిందంటే..

ఇటీవల పరకాల నియోజకవర్గం గీసుకొండలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని కించపరిచేలా ఆమె వ్యాఖ్యలు చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలంటూ కొండా సురేఖకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ (డీఏసీ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆమె తన వివరణ పంపారు. కుమార్తె వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని.. వాటితో తనకు సంబంధం లేదని పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని కోరారు. మరోవైపు వనపర్తి వ్యవహారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డిపై మాజీ మంత్రి చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా చర్చనీయాంశమయ్యాయి. వివరణ ఇవ్వాలని ఆయనకూ డీఏసీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణలను హైకమాండ్‌కు పీసీసీ పంపింది. కొండా సురేఖతో పాటు చిన్నారెడ్డి వ్యవహారంపై గత రెండు రోజులుగా కాంగ్రెస్ అధిష్ఠానంతో సీఎం రేవంత్, ముఖ్యనేతలు చర్చలు జరిపారు. 2023 డిసెంబరులో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పడిన మంత్రివర్గంలో స్థానం పొందిన సురేఖ వ్యవహారం గతంలో కూడా వివాదాస్పదమైనా, ఈసారి సీఎం రేవంత్‌రెడ్డి చర్యకు గట్టిగా పట్టుబట్టారు. పీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి కూడా చర్య తీసుకోవాలనడం, పీసీసీ క్రమశిక్షణ కమిటీ సైతం అదే సిఫార్సు చేసిన నేపథ్యంలో అధిష్ఠానం కూడా వారిద్దరిపై వేటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# ఉత్తరాంధ్ర ఉన్నతాంధ్రగా మారుతుంది

ఈ ప్రాజెక్టు ద్వారా తొలి దశలో తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, అనకాపల్లి జిల్లాల్లో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు అందుతుందని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ కోసం ఇప్పటివరకు రూ.4,192 కోట్లు ఖర్చు చేశామని, మరో రూ.800 కోట్లతో మిగిలిన పనులు పూర్తి చేస్తామని చెప్పారు. ఈ నీటితో విశాఖ, అనకాపల్లి పారిశ్రామిక, తాగునీటి అవసరాల కోసం 23.44 టీఎంసీలు తరలించనున్నట్టు వివరించారు.

"2019లో వచ్చిన గొడ్డలి పార్టీ పోలవరం ప్రాజెక్టును సర్వనాశనం చేసింది. డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయేలా చేసింది. 2024లో ప్రజలు కూటమిని గెలిపించి పోలవరానికి శాప విముక్తి కలిగించారు" అని చంద్రబాబు విమర్శించారు. ప్రతి నీటి చుక్క వెనుక ఇంజినీర్ల ప్రతిభ, కార్మికుల కష్టం, రైతుల నిరీక్షణ, నిర్వాసితుల త్యాగం ఉన్నాయని కొనియాడారు.

"గతంలో ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లేవారు. ఇకపై ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే పరిస్థితి కల్పిస్తాం. విశాఖ ఏఐ పట్నంగా, నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా మారుతుంది. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, డేటా సెంటర్లు, ఐటీ కంపెనీలతో ఈ ప్రాంతం అభివృద్ధికి చిరునామాగా నిలుస్తుంది" అని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. డేటా సెంటర్లకు నీటి కొరత వస్తుందన్నది తప్పుడు ప్రచారమని, వాటికి అవసరమైన 5 టీఎంసీల కంటే ఎడమ కాలువ ద్వారా ఎన్నో రెట్ల నీరు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.

### దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ
### ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు

దశాబ్దాల కాలం నాటి కల సాకారమైంది. ఉత్తరాంధ్ర బీళ్లకు జీవం పోసేందుకు గోదారమ్మ పరవళ్లు తొక్కుతూ తరలివచ్చింది. ఈ చారిత్రక ఘట్టంతో పులకించిపోయిన ఉత్తరాంధ్ర రైతులు, ప్రజలు.. తమ ప్రాంతానికి గోదావరి జలాలు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మనసారా కృతజ్ఞతలు తెలిపారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వద్ద పోలవరం ఎడమ ప్రధాన కాలువ నుంచి గోదావరి జలాలను విడుదల చేసిన ముఖ్యమంత్రి, ఈ అపూర్వ ఘట్టానికి ప్రత్యక్ష సాక్షిగా నిలిచారు. పాయకరావుపేట వద్ద క్రాస్ రెగ్యులేటర్ నుంచి ఉత్తరాంధ్ర భూముల్లోకి అడుగుపెట్టిన గోదావరి జలాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక పూజలు నిర్వహించి, జలహారతి ఇచ్చారు. అరుణ వర్ణంలో ప్రవహిస్తున్న పవిత్ర జలాలను శిరస్సున చల్లుకుని, భావోద్వేగంతో కాలువలో నిల్చుని పుష్పాలు, పసుపు కుంకుమ సమర్పించారు. అనంతరం గోదావరి తల్లికి సాష్టాంగ నమస్కారం చేసి తన ప్రణామం అర్పించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన స్థానిక రైతులు, మహిళలు హారతులు పడుతూ, పూలు చల్లుతూ గోదారమ్మకు స్వాగతం పలికారు.

## తెలంగాణ రాజకీయాల్లో తరువాత ఏం జరగనుంది..?

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు, మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత సీఎంను ఉద్దేశించి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, దీనిపై వ్యక్తమైన భిన్నాభిప్రాయాలు, ప్రభుత్వంపై కొందరు ఎమ్మెల్యేలు, నేతలు బహిరంగంగా చేస్తున్న వ్యాఖ్యలు, జిల్లాల్లో బయటపడుతున్న విభేదాల నేపథ్యంలో రాష్ట్ర నేతలను ఢిల్లీకి పిలిపించిన అధిష్టానం వారితో చర్చించిన సంగతి తెలిసిందే. తన పైన కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలను రేవంత్‌రెడ్డి సీరియస్‌గా తీసుకున్నారు. కొండా సురేఖ ఆ వ్యాఖ్యలను ఖండించకపోవటం, అనంతరం ఆమె స్వయంగా చేసిన వ్యాఖ్యలతో ఆగ్రహంతో ఉన్న రేవంత్.. సురేఖ చేసిన ఆరోపణలను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఖర్గేకు వివరించారు. కొండా సురేఖ వ్యవహారాన్ని ఉపేక్షిస్తే పార్టీ కేడర్‌కు తప్పుడు సంకేతాలు వెళ్లడంతో పాటు రాష్ట్ర నాయకత్వంపై లేనిపోని అపోహలకు తావిచ్చినట్లు అవుతుందని సీఎం చెప్పినట్లుగా తెలిసింది. ఇంత జరిగాక కూడా ఆమెపై చర్యలు తీసుకోకుండా ఉపేక్షించడం తగదని అన్నట్లు సమాచారం. రేవంత్ పట్టుతో కొండా సురేఖ, చిన్నారెడ్డిపైనా కూడా కాంగ్రెస్ అధిష్టానం వేటు వేసింది. మంత్రి వర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్‌కు గవర్నర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సిఫార్సు చేశారు. ఇదిలా ఉండగా.. కొండా ఫ్యామిలీ ఏ పార్టీలో చేరబోతుంది?. తెలంగాణ రాజకీయాల్లో తరువాత ఏం జరగనుంది?. కొండా రాజకీయ భవిష్యత్తు ఎలా ఉండబోతుంది?. కొండా సురేఖ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా?. ఆమె కాంగ్రెస్‌లో కొనసాగే అవకాశముందా?" అనే చర్చ నడుస్తోంది.

## వైఎస్సార్ హయాంలోనే 79 శాతం
## కాలువ పనులు పూర్తయ్యాయి

మొదటి పేజి తరువాయి


సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం కొత్తగా పనులేమీ చేపట్టకుండా, కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమవుతోందని విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తూ, వాటిని పోలవరం ప్రాజెక్టు జలాలుగా చూపిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రచారం చేసుకుంటున్నారని జగన్ విమర్శించారు. పురుషోత్తపట్నం పంపులు కానీ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ కానీ ప్రస్తుత ప్రభుత్వం నిర్మించినవి కావని ఆయన స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే పోలవరం ఎడమ కాలువకు సంబంధించి 79 శాతం పనులు పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలో కొత్తగా ఎటువంటి పనులు చేపట్టకుండా, గతంలో పూర్తయిన ప్రాజెక్టుల ద్వారా లబ్ధి పొందాలని ప్రభుత్వం ఆరాటపడుతోందని జగన్ ఆక్షేపించారు. ప్రజాధనంతో ప్రాజెక్టుల వద్ద ప్రచార కార్యక్రమాలు, పబ్లిసిటీ స్టంట్లు నిర్వహించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు.

## కేబినెట్ నుంచి తొలగింపు..
## కొండా సురేఖ ఏమన్నారంటే?

మొదటి పేజి తరువాయి

ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, కనీసం తన వివరణ కూడా కోరకుండా ఏకపక్షంగా ఇటువంటి చర్యలు తీసుకోవడం భావ్యం కాదని ఆమె ఆక్షేపించారు. ఇటీవల తన కుమార్తె చేసిన వ్యాఖ్యల వల్ల తలెత్తిన వివాదంపై ఆమె స్పందిస్తూ, "నా కుమార్తె స్వతంత్ర వ్యక్తిత్వం కలిగిన మహిళ. ఆమె వ్యక్తం చేసిన అభిప్రాయాలకు నేను బాధ్యురాలిని ఎలా అవుతాను? ఆమె వ్యాఖ్యలను ఖండించాల్సిన అవసరం నాకు లేదు. ఆమె వ్యక్తిగత అభిప్రాయాలను విమర్శించే హక్కు ఎవరికీ లేదు" అని స్పష్టం చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై కాంగ్రెస్ అధిష్ఠానానికి తాను సమర్పించిన లేఖను త్వరలోనే మీడియాకు విడుదల చేస్తానని ఆమె వెల్లడించారు. ఇదే క్రమంలో పార్టీలోని ద్వంద్వ వైఖరిని ఆమె నిలదీశారు. గతంలో జగ్గారెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పార్టీ ఎటువంటి చర్యలు తీసుకుందని ఆమె ప్రశ్నించారు. కొండా సురేఖ ఉదంతంతో తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మరింత తీవ్రమవుతున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కాగా, కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాకు లేఖ రాశారు. కొండా సురేఖ రాజీనామాకు నిరాకరించడంతో, ఆమెను బర్తరఫ్ చేయడానికే కాంగ్రెస్ అధిష్ఠానం మొగ్గు చూపింది.

## అక్టోబరు నుంచి
## కొత్త పింఛన్లు: మంత్రి లోకేశ్
### స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు
### పూర్తిస్థాయిలో సిద్ధం కావాలి



అమరావతి: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ దశల వారీగా కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్టు తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ.. అర్హులకు కొత్త పింఛన్లు అందించాలని మంత్రులకు సూచించారు. కేబినెట్ భేటీకి ముందు మంత్రులతో సమావేశమైన లోకేశ్.. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో సిద్ధమై.. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అక్టోబరులోగా స్థానిక ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని, ఎన్నికలు వాయిదా పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను కూడా త్వరగా పరిష్కరించి.. అన్ని స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మొదట పురపాలక ఆతర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ, అనంతరం పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. స్థానిక ఎన్నికలు వాయిదా పడితే ఫైనాన్స్ కమిషన్ నిధులు నిలిచిపోయి.. రాష్ట్రానికి నష్టం జరుగుతుందనే దురుద్దేశంతో ప్రతిపక్షం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. విద్యాశాఖను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న కుట్రలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మాట వినని అధికారులు, శాఖకు లేదా మంత్రికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించే అధికారుల విషయంలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుందామని తెలిపారు. ఇటీవల కొన్ని సమస్యలు ఒకరిద్దరు అధికారుల పనితీరుతోనే ఉత్పన్నమయ్యాయని అభిప్రాయపడ్డారు. వైద్య రంగంలో చిన్న పొరపాటు జరిగినా సోషల్ మీడియాలో.. ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్ జరుగుతోందని, ఇలాంటి అంశాలపై కూడా మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. (సెప్టెంబరు 9న) అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి, అన్యాయంగా నిర్బంధించి మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలని లోకేశ్ సూచించారు. నాటి దుశ్చర్య నుంచి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తీరును ప్రజలకు గుర్తు చేసేలా కార్యక్రమం ఉండాలన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున.. ముందస్తు ప్రణాళికలు, పొదుపు చర్యలతో సమస్యను అధిగమిద్దామని లోకేశ్ సూచించారు.

## విమానాశ్రయాల నిర్మాణ
## పనులు వేగవంతం చేయాలి

మొదటి పేజి తరువాయి

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుకి విజ్ఞప్తి చేశారు. మామూనురు విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణను పూర్తి చేసి ఇచ్చామని తెలిపారు. ఢిల్లీలోని పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో ముఖ్యమంత్రి గారు సమావేశమయ్యారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్) వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఆదిలాబాద్‌లో రన్‌వే ఫైనలైజ్ చేయడానికి సంబంధించి రక్షణ, పౌర విమానయాన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి గారికి విజ్ఞప్తి చేశారు. మామునూరు (వరంగల్) విమానాశ్రయం టెండర్లను రెండు వారాల్లో పిలిచి డిసెంబర్ నాటికి ఖరారు చేసి పనులకు అదే నెలలో శంకుస్థాపన చేస్తామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి తెలిపారు. తెలంగాణలో చాపర్ల ద్వారా హెలీ టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని రామ్మోహన్ నాయుడు కి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. హెలీ టూరిజంతో తెలంగాణలో పర్యాటక రంగం మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని చెప్పారు. హుస్సేన్ సాగర్‌లో సీ-ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని ఈ సందర్భంగా పౌర విమానయాన శాఖ అధికారులు ముఖ్యమంత్రి గారికి తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ గారు, సురేశ్ షెట్కార్ గారు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల రావు గారు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గారు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ గారితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలన్నీ ఈ ఏడాదిలోపు పూర్తిచేయాలి



అమరావతి: జలాశయాల్లో నీళ్లున్నా పంటలకు ఇవ్వట్లేదని గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు. వాటిని సమర్థంగా తిప్పికొట్టడంతోపాటు ప్రజలకు వాస్తవ పరిస్థితులు వివరించాలని మంత్రులను ఆదేశించారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం మంత్రులతో సీఎం మాట్లాడారు. తాము చేసిన ప్రారంభోత్సవాలను వారి ఘనతగా గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ ప్రచారాలు చేయడంలో వైకాపా ముందుంటుందన్నారు. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువకు నీటి విడుదలపై ఆ పార్టీ దుష్ప్రచారం చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన ప్రతి మంచీ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రులు నిత్యం ప్రజల్లో ఉంటూ వారికి అన్ని వాస్తవాలు చెప్పాలన్నారు. ఈ సందర్భంగా జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇంజినీరింగ్ అధికారులను సీఎం అభినందించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు సమాచారం అందించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు వివరించేందుకు అందరినీ భాగస్వాముల్ని చేద్దామన్నారు. నిత్యావసర ధరలు పెరగకుండా చూడాలని మంత్రులకు సీఎం సూచించారు. రైతు బజార్లలో బియ్యం తక్కువ ధరకు ఇస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల తెలిపారు. మిగిలిన వాటి ధరల నియంత్రణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. సీడ్ బాల్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందేలా ఇన్‌ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లాల్లో జఠిల సమస్యల పరిష్కారానికి వారిదే బాధ్యతని చెప్పారు. నరసాపురంలో ప్రజల అధీనంలో ఉన్న 6 వేల ఎకరాలకు పట్టాలు లేవని, రెండు నెలల్లో సమస్య పరిష్కారించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి భూములు ఎక్కడున్నాయో గుర్తించి పట్టాలివ్వాలన్నారు. సూర్యఘర్ వినియోగంలో 4వ స్థానంలో ఉన్న ఏపీ మొదటి స్థానానికి రావాలన్నారు. 20 లక్షల కనెక్షన్లయినా వాడుకోవాలన్నారు.

స్థానిక ఎన్నికలన్నీ ఈ ఏడాదిలోపు పూర్తిచేయాలి

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలన్నీ ఈ ఏడాదిలోపు పూర్తి చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. వచ్చే ఏడాదికి ఏ ఎన్నికా మిగలకుండా కోర్టు సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. కోర్టు కేసులున్న 23 మున్సిపాలిటీలతో పాటు మిగిలిన 100 చోట్ల కూడా ఎన్నికలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## హైకమాండ్‌ను సీఎం రేవంత్ బ్లాక్‌మెయిల్ చేశారు



హైదరాబాద్: తనను మంత్రివర్గం నుంచి తొలగించాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేశారని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. ఆమెను బర్తరఫ్ చేయాలంటూ గవర్నర్‌కు సీఎం లేఖ పంపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొండా సురేఖ మీడియా సమావేశం నిర్వహించారు. "నా వివరణ తీసుకోకుండా బర్తరఫ్ నిర్ణయం తీసుకున్నారు. ఉరిశిక్ష పడిన ముద్దాయిని కూడా చివరి కోరిక ఏంటని అడుగుతారు. ఏ తప్పు చేయకపోయినా.. ఎందుకు చేస్తున్నామో చెప్పకుండా నన్ను బర్తరఫ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. మంత్రి పదవి నుంచి నన్ను తొలగించే ఉద్దేశం కాంగ్రెస్ హైకమాండ్‌కు లేదు. ఆ విషయం నాకు వంద శాతం తెలుసు. కానీ.. సీఎం రేవంత్‌రెడ్డి హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేశారు. ఆమెను మంత్రి పదవి నుంచి తొలగిస్తారా? నన్ను రాజీనామా చేయమంటారా? అని సీఎం బెదిరించారు. నాతో పాటు మాజీ ఓఎస్డీ సుమంత్‌పై కుట్ర చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎం సోదరులు కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి కక్షగట్టారు. నాకు తెలియకుండా సుమంత్‌ను తప్పించారు. పోలీసులపై ఒత్తిడి తెచ్చి ఆయన కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారు.

నేను తప్పు చేయలేదు.. అవమానంగా భావించను

నాపై చర్యలకు సిఫార్సు చేసిన క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి కూడా గతంలో కాంగ్రెస్‌ను తిట్టినవారే. గతంలో రోశయ్య, జైపాల్‌రెడ్డి కూడా ఇందిరాగాంధీని దూషించారు. మంత్రి పదవి నుంచి తొలగించినందుకు నేనేమీ బాధపడట్లేదు. నేను తప్పుచేయలేదు.. బర్తరఫ్‌ను అవమానంగా భావించడం లేదు. మేం ప్రజాబలం ఉన్న నాయకులం.. జనం మా వెంటే ఉంటారు. మంత్రులు, ఎమ్మెల్యేలూ.. మీరు సంతోషంగా ఉన్నారా?గుండెల మీద చేయి వేసుకుని చెప్పాలి. బయటకు వచ్చి మీ బాధలు చెప్పుకోండి. ప్రజాప్రతినిధులకే పనులు జరగని పరిస్థితి నెలకొంది.

కాంగ్రెస్‌కు రాజీనామా చేసే ఆలోచన లేదు

హామీలు నెరవేర్చకపోవడం వల్ల ప్రజల్లో వ్యతిరేకత వస్తోంది. క్షేత్రస్థాయి పరిస్థితిపై ప్రభుత్వం సర్వే చేయించుకుంటే మంచిది. ఇప్పటికైనా అందరూ బయటకు వచ్చి ధైర్యంగా మాట్లాడాలి. పనులు జరగాలంటే ఎవరి వద్దకు వెళ్లాలో తెలియని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారు. ప్రజలకు సేవ, ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేకపోతున్నామనే బాధ అందరిలోనూ ఉంది. బర్తరఫ్‌పై పునరాలోచించుకోమని చెప్పను.. పార్టీ తీరు మారాల్సిన అవసరముంది. మళ్లీ కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే చాలా మార్పులు చేసుకోవాలి. రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదు. నావైపు ఒక వేలు చూపితే.. రేవంత్ వైపు నాలుగువేళ్లు చూపుతాయి. ప్లాన్-బిపై ఇంకా ఏమీ ఆలోచించుకోలేదు. ఎమ్మెల్యేగా కొనసాగుతా. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసే ఆలోచన లేదు" అని కొండా సురేఖ అన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


# సొంత నిధులతో మట్టి రోడ్డు పనులకు శ్రీకారం

**చౌలపల్లిలో మట్టి రోడ్డు పనులు ప్రారంభించిన రవీందర్ యాదవ్**





**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** కేశంపేట: ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందించడంలో ముందుండే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ మరోసారి సేవాభావాన్ని చాటుకున్నారు. కేశంపేట మండలం చౌలపల్లి గ్రామంలోని కోట మైసమ్మ దేవాలయం నుంచి హనుమాన్ దేవాలయం వరకు మట్టి రోడ్డు నిర్మాణ పనులను తన సొంత నిధులతో చేపట్టారు. ఈ మేరకు రోడ్డు పనులను గురువారం గ్రామస్థుల సమక్షంలో ప్రారంభించారు. దేవాలయాలకు వెళ్లే భక్తులతో పాటు గ్రామస్థులు రాకపోకల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు రవీందర్ యాదవ్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పర్వత్ రెడ్డి, ఎన్ఆర్ఐ నాయకులు గోగు వెంకట నారాయణరెడ్డి, సర్పంచులు హరి శేఖర్, వేణుగోపాల్ చారి, భాస్కర్ నాయక్, రమేష్ యాదవ్, ధనలక్ష్మి రామకృష్ణ, మాజీ సర్పంచులు శ్రీశైలం, వెంకట్ రెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకటేష్ యాదవ్, నవీన్ కుమార్, తిర్మల్రెడ్డి శ్రీనివాస్, బీరప్ప, జగన్, నాయకులు జగన్మోహన్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్, జమాల్ ఖాన్, సాటు రామకృష్ణ, నాగేష్, రాజశేఖర్, శ్రీను, దర్శన్, జె.శ్రీను, అంజయ్య, చెన్నయ్య, నరసింహా, మహేష్, చంటి, బాబు యాదవ్, యాదగిరి యాదవ్, నరేష్ యాదవ్, కుమ్మరి వెంకటేష్, బి. కృష్ణయ్య, రవి నాయక్, సాజిద్, గోపాల్, బైకని శేఖర్, ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, కార్తీక్, గోపి రాము, షకీల్, సలీం, కృష్ణ యాదవ్, యాదగిరి, మంగలి మహేష్, రాజు, యాదగిరి, శివ, అసిఫ్, గణేష్ గౌడ్, చుక్క శ్రీను, హరీష్, అనిల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల పాలనలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట

**రైతు, మహిళ, యువత, పేదలే కేంద్రంగా కాంగ్రెస్ ప్రభుత్వం..**

**వైరా నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతోంది**

**కారేపల్లి మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు**



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 3, లోకల్ గైడ్ న్యూస్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజా పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి నాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం కారేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. వెయ్యి రోజుల కాలంలో రైతులు, మహిళలు, యువత, పేదలు, ఉద్యోగులు, విద్యార్థుల సంక్షేమానికి పలు కార్యక్రమాలను అమలు చేసినట్లు తెలిపారు. మహిళలకు ఆర్థిక భరోసా : మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు రుణాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారిని ఆర్థికంగా స్వావలంబన దిశగా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా: రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, ఉచిత విద్యుత్, సన్నవడ్లకు బోనస్ వంటి కార్యక్రమాలతో వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, ధాన్యం కొనుగోళ్లను మరింత పటిష్టం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు.యువతకు ఉపాధి అవకాశాలు: ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తరిస్తూ యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. వైరా నియోజకవర్గానికి అభివృద్ధి ఊపు : వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య , పోలగాని శ్రీనివాసరావు , సురేందర్ మనియార్ , మత్రునాయక్ , ఆదర్ల రాములు , అనీఫ్ , యాకూబ్ , తాజుద్దీన్ , షేర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ ల విలీనం ఆపాలి



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 3:** జీవో 97 ప్రకారం పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీ నం చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంట నే ఉపసంహరించుకోవాలని పాలిటెక్నిక్ అధ్యాపకులు డిమాండ్ చేశారు. సర్కారు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం పట్టణంలోని సంజ య్ గాంధీ పాలిటెక్నిక్ ఆవరణలో టీపీ-జేఏసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలిటెక్నిక్ల విలీనం వల్ల బడుగు, బలహీన, పేద, మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్య అందే అవకాశాలు దూరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్కు శక్తిశాఖలోకి కాకుండా సాంకేతిక విద్యలోనే కొనసాగించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేష్, టీపీ జేఏసీ లోకల్ యూనిట్ అధ్యక్షుడు సాయన్న, కోశాధికారి కే. మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి రాథోడ్ శ్రీకాంత్, జాయింట్ సెక్రెటరీ రాథోడ్ జైపాల్, సభ్యులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరభేరి!

**కారేపల్లి క్రాస్‌రోడ్డులో శుక్రవారం 'వంటా వార్పు'.. భారీగా తరలిరావాలని పిలుపు**

**ఆరు గ్యారెంటీలు.. రైతు రుణమాఫీ.. మహాలక్ష్మి, నిరుద్యోగ భృతి హామీలు అమలు చేయాలి: బీఆర్ఎస్ నేతలు**



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 03, లోకల్ గైడ్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలు అమలుకాలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా శు క్రవారం కారేపల్లి క్రాస్‌రోడ్డులో భారీ వంటా వార్పు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు తెలిపారు. కారేపల్లి క్రాస్‌రోడ్డులో వంటా వార్పు కార్యక్రమానికి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను గురువారం వారు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకం, నిరుద్యోగ భృతి తదితర హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే ఇల్లెందు--ఖమ్మం ప్రధాన రహదారిపై కారేపల్లి క్రాస్‌రోడ్డులో శుక్రవారం వంటా వార్పు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ హామీల అమలు కోసం చేపడుతున్న ఈ నిరసనకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై వంటా వార్పు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా యువజన సంఘం నాయకుడు ముత్యాల వెంకట అప్పారావు, నాయకులు తాత వెంకటేశ్వర్లు, సిద్ధంశెట్టి నాగయ్య, శివరాత్రి అచ్చయ్య, బానోతు రాందాస్, వెగ్గలం రాజు తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారెంటీలు.. 420 మోసాలు

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 3 :** వెయ్యిరోజుల ప్రజాపాలనపై వెల్లువెత్తిన నిరసన ఆదిలాబాద్ కలెక్టరేట్ వద్ద మహాధర్నా సర్కారు వైఫల్యాలను ఎండగట్టిన మాజీ మంత్రి రామన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన మోసపూరిత కాంగ్రెస్ను గద్దె దించే వరకు పోరాటం వెయ్యి రోజుల ప్రజా పాలన వైఫల్యాలను ఎండగడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చే యాలంటూ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా నిరసన ప్రదర్శనలతో హోరెత్తించారు. జిల్లా కేంద్రాలు, డివిజన్ కేంద్రాల్లో బుధవా రం ధర్నాలు, నిరసన ర్యాలీలు, బాకీ కా ర్డుల పేరిట భారీ ఫ్లెక్సీల ప్రదర్శనలు మి న్నంటాయి. సిఎం రేవంత్ రెడ్డి అధికా రంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ప్ర జలకు ఇచ్చిన ఒక్క హామీ కూడ నెరవే ర్చలేదని నేతలు దుయ్యబడ్డారు. సర్కా రు వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టిప్రభు త్వం గద్దె దించే వరకు ప్రజల పక్షాన పో రాటాలు సాగిస్తామని అల్టిమేటం జారీ చేశారు.

బోథ్ లో ఉవ్వెత్తున ఎగిసిన గులాబిశ్రేణుల నిరసన

బోద్ నియోజక వర్గ కేంద్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో భారీ నిర సన ప్రదదర్శన హోరెత్తింది. శివాజీచౌక్ లో మానవ హారంలా నిలబడి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈసంద ర్భంగా 420 అడుగుల



పొడవున ఏర్పా టు చేసిన బాకీ కార్డుల ఫ్లెక్సీ ప్రదర్శన ఆ కట్టుకుంది. మోసపూరిత హామీలతో గ ద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఒక్కక్షణం కూడ అ ధికారంలో కొనసాగేందుకు నైతిక అర్హత లేదని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దుయ్యబ ట్టారు. వృద్ధ మహిళకు రూ.4000, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, కళ్యాణ లక్ష్మి, సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిచి పోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడు తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లయిన లేదని విమర్శించారు. పేద వర్గాల సంక్షే మం కోసం రాష్ట్రాన్ని సర్వోన్నతంగా తీ ర్చిదిద్దిన కెసీఆర్ పాలన వైపే ప్రజలు ఎ దురుచూస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఆరుగ్యారెంటీల సుష్క వాగ్దానాలతో 620 మోసాలతో ప్రజలను దగా చేసిన ప్ర భుత్వం గద్దె దించే వరకు ప్రజల పక్షాన పోరాడుతునే ఉంటామని అనిల్ జాదవ్ స్పష్టం చేశారు.

కాంగ్రెస్, బిజెపి దొందుదొండే.. మాజీ మంత్రి జోగురామన్న ఫైర్

ఆచరణకు సాధ్యం కాని హామీలతో మా భ్య పెట్టి ప్రజలను దగా చేసిన కాంగ్రెస్ ప్ర భుత్వం మోసాలను ప్రజల్లో ఎండగట్టేం దుకు పోరాటం చేస్తామని మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. బుధవారం ఆదిలాబాద్లో డప్పుల వాయిద్యాలతో భారీ నిరసన ప్రదర్శన చేపట్టి వెయ్యి రోజుల పాలనపై దుయ్యబట్టారు. ఈ సందర్భంగా మహాధర్నాలో రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ విమర్శించారు. బిజెపి, ఎమ్మె ల్యే ఎంపీ కాంగ్రెస్ తో మిలాకత్ అయి ప్రజల సంక్షేమాన్ని నీరు గారుస్తున్నారని విమర్శించారు. ప్రజలంతా కెసీఆర్ పాలన వైపు ఎదురుచూస్తున్నారని. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ చిత్తుగా ఓడి పోవడం ఖాయమని అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి నాయకులు తరలివచ్చి ధర్నాలో పాల్గొన్నారు.

# పాత రికార్డుల పేరుతో హక్కులు హరించొద్దు

**ఎస్టీ సర్టిఫికెట్ల సమస్యపై ట్రైబల్ వెల్ఫేర్ కమిషనరేట్ ముట్టడి**

**సమస్య పరిష్కారానికికమిషనర్ సానుకూల హామీ**

**ఆదిలాబాద్ నేరడిగొండ, సెప్టెంబర్ 3(లోకల్ గైడ్) :** లంబాడీల ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాల జారీ సమస్యను పరిష్కరించాలని డి మాండ్ చేస్తూ లంబాడి హక్కుల ఐక్యవే దిక ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ట్రైబల్ వెల్ఫేర్ కమిషనరేట్ను ము ట్టడించారు. ఆదిలాబాద్ జిల్లానుంచి,నే రడిగొండ మండలం నుంచి లైవ్ ప్రతి నిధులు హైదరాబాద్కు తరలివెళ్లి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంత రం గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ను కలిసి సమస్యలను వివరించి వినతిప త్రం అందజేశారు. పాత రికార్డులు లేవనే కారణంతో అర్హులైన లంబాడీ కుటుంబా లకు ఎస్టీ సర్టిఫికెట్లు జారీ కాకపోవడంతో విద్యార్థులు ఉన్నత విద్య, స్కాలర్షిప్ లు, రిజర్వేషన్ అవకాశాలను కోల్పోతు న్నారని ప్రతినిధులు తెలిపారు. నిరుద్యో గులు ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్ ప్రయోజనాలు పొందలేక నష్టపోతు న్నారని పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్యపై కమి షనర్ సానుకూలంగా స్పందించి, త్వర లోనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు లైవ్ జిల్లా అధ్యక్షుడు జా



దవ్ మహేందర్ తెలిపారు. పాత రికార్డు ల నిబంధనలు పునఃపరిశీలించి చారిత్ర కంగా లంబాడీలు పశుపోషణ, ఆటవీ ఆ ధారిత వృత్తులు, వ్యవసాయ కూలీపను లపై ఆధారపడి జీవించారని తెలిపారు. 1950లకాలంలో అనేకపేద కుటుంబాల కు పహాణీలు, భూ రికార్డులు, పట్టాదార్ పాస్ పుస్తకాలు వంటి పత్రాలు ఉండేవి కాదన్నారు. అప్పటి సామాజిక, ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పాత రికార్డులు లేని కుటుంబాలకు ప్ర త్యామ్నాయ ఆధారాలతో అర్హతను నిర్ధా రించాలని కోరారు. 1977 ఓటర్ల జాబితా ను పరిగణనలోకి తీసుకోని పాత రికార్డు లు లేని కుటుంబాల విషయంలో గ్రామ స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి స్థానిక పెద్దలు, గ్రామస్తుల వివరాలను పరిగణ నలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1977 నాటి ఓటర్ల జాబితాను ప్రామాణిక ఆధారంగా తీసుకోవడంతో పాటు పాత ప్రభుత్వ, పాఠశాల రికార్డులను పరిశీలిం చాలని కోరారు. అన్ని ఎస్టీ తెగలకు ఒకేని బంధనలు ఎస్టీ సర్టిఫికెట్ల జారీ విషయం లో అన్ని ఎస్టీ తెగలకు ఒకే నిబంధనలు, ఒకే విధానం, ఒకే న్యాయం అమలు చే యాలని లైవ్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఒక తెగకు ఒక నిబంధన, మరో తెగ కుమరో విధానం ఉండకూడదన్నారు ప్ర భుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకుని విద్య, ఉద్యోగాలు, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులకు అందే లా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్య క్రమంలో లైవ్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్, రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త రమేష్ నాయక్, సోమేశ్ నాయక్, మం డల ఇంచార్జ్ అరవింద్ జాదవ్, చౌహన్ విలాస్, రాందాస్ రాథోడ్, జాదవ్ ప్రవీ ణ్, మంగులాల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీనామా చేసే ఆలోచనలో కొండా సురేఖ

**అనుచరులతో చర్చించి మధ్యాహ్నం**

**3 గంటలకు మీడియా ముందుకు రానున్న కొండా దంపతులు**

**అధిష్టానం నిర్ణయం కంటే ముందే రాజీనామా ప్రకటించే ఆలోచనలో కొండా సురేఖ**

**పార్టీలో ఉండాలా లేదా అనే అంశంపై అనుచరులతో చర్చ**

**నాణ్యమైన విద్య, వసతుల కల్పనే**

**ప్రభుత్వ ధ్యేయం:జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 3 :** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం బజార్హత్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహాన్ని స్థానిక శాసన సభ్యులు అనిల్ జాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధికారులు అతిథులకు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బజార్‌హత్నూర్‌లో ఎస్సీ, బీసీ హాస్టళ్ల నూతన భవనాల నిర్మాణానికి త్వరలోనే పరిపాలనాపరమైన అనుమతులు రానున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించే లక్ష్యంతో త్వరలోనే బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తామని, కొల్హారిలో హరిరామ్, హరికృష్ణ అందజేసిన గోడౌన్‌ను ఇందుకు సద్వినియోగం



చేసుకుంటున్నట్లు వెల్లడించారు. అలాగే ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చక్కటి వ్యక్తిగత వికాసం, మంచి అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో సమాచార మార్పిడి నైపుణ్యాలను పెంపొందించేందుకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగట్లతో పాటు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, ఖాన్ అకాడమీ ద్వారా డిజిటల్ విద్యనభ్యసించాలని సూచించారు. అలాగే కొత్త యూనిఫాంలు, షూలు అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు రోజూ క్రమం తప్పకుండా పాఠశాలలకు వచ్చి సబ్జెక్టులను క్షుణ్ణంగా అభ్యసించాలని, ప్రాథమిక స్థాయి నుంచే కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటే భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించేలా ఇప్పటి నుంచే లక్ష్యంతో కష్టపడి చదవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకుంటే తల్లిదండ్రుల పేరుతో పాటు ఉపాధ్యాయులు, పాఠశాల పేరును కూడా నిలబెట్టవచ్చున్నారు. తాను సైతం ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని నేడు ఎమ్మెల్యే స్థాయికి వచ్చానని గుర్తుచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సర్టిఫైడ్ ఉపాధ్యాయులు, అత్యుత్తమ బోధన అందుతుందని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులు ప్రభుత్వ బడుల్లోనే చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లాకు మంచి గుర్తింపు వస్తుందని వెల్లడించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సయ్య మాట్లాడుతూ, ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి అందరూ సహకరించాలని అన్నారు. తల్లితండ్రులు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. బజార్హత్నూర్ మండలంలో పెండింగ్లో అభివృద్ధి పనులను పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు గ్రంథాలయాల్లో పుస్తక పఠనం అలవాటుగా మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సునీతకుమారి, ఎంఆర్ఓ శ్యాంసుందర్, ఎంపిడిఓ మహేందర్, సర్పంచ్ సాయన్న, ఎంఈఓ రాంకిషన్, ఏపిసి చైర్మన్ నవనీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమన్న, వార్డెన్ చైతన్య, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ అధికారుల చర్యతో ఎల్టీలకు ఇబ్బందులు

**కొందరికి టర్మినేట్ ఆర్డర్.. మరికొందరికి నోటీసు**

**మెడికల్ కళాశాలలో పనిచేసేవారికి వేతనాలు..**

**ఆస్పత్రిలో పనిచేసే వారికి మొండిచెయ్యి అధికారుల తీరుపై విమర్శలు**

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 3:** రిమ్స్ అధికారుల తీరుపై ఔట్సోర్సింగ్ సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొంత మందికి టర్మినేట్ ఉత్తర్వులు అందజేసి.. మ రికొంత మందికి నోటీసులు జారీ చేసి వారిని కొనసాగించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రిమ్స్కు సంబంధించిన కళాశాల, ఆస్పత్రిలో వేర్వేరుగా నిబంధనలు పాటించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత మార్చి 31న డీఎంఈ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లను టర్మినేట్ చేయాలని ఉత్తర్వులు జారీ చే సింది. రెగ్యులర్ సిబ్బందిని నియమించడంతో మ ళ్లీ కొనసాగింపు ఉత్తర్వులు జారీ చేయలేమని అందులో స్పష్టం చేశారు. తీరా జూలైలో మళ్లీ ల్యాబ్ టెక్నీషియన్లను కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో కొందరికి మాత్రమే చోటు దక్కింది. ఆస్పత్రిలో పనిచేసే ఎల్టీలకు టర్మినేట్ చేయగా, మెడికల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లను కొనసాగిస్తుండటం, ఇటీవల వారికి వేతనాలు జమ చేయడం గమనార్హం.

అసలేం జరిగిందంటే..

మార్చి 31న డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) నుంచి ఔట్సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లను టర్మినేట్ చేయాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి. రిమ్స్ జనరల్ ఆస్పత్రిలో ఆరుగురు ఎల్టీలు ఔట్సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్నారు. రిమ్స్ కళాశాల పరిధిలో 9 మంది విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో ఇద్దరు రిమ్స్ కళాశాలలో, కొంత మంది సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో, ఇంకొందరు టీ-హబ్లో పనిచేస్తున్నారు. వీరందరికీ ఒకే నిబంధనలు వర్తిస్తాయి. అయితే డీఎంఈ ఆదేశాల మేరకు ఆస్పత్రిలో పనిచేస్తున్న ఆరుగురిని టర్మినేట్ చేస్తూ ఉత్తర్వులు అందజేశారు. కళాశాలలో పనిచేస్తున్న వారికి మాత్రం టర్మినేట్ ఆర్డర్ ఇవ్వకుండా నోటీసులు జారీ చేసి కొనసాగిస్తున్నారు. అనధికారికంగా వారితో సేవలు చేయించుకుంటున్నారు. అయితే కొనసాగింపు ఉండదని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొనడం గమనార్హం. ఉన్నతాధికారుల ఆదేశాలు లేనప్పటికీ వారితో పనులు చేయించడంపై చర్చ సాగుతోంది. వారికోసం ప్రత్యేకంగా ఓ హాజరుపట్టిక ఏర్పాటు చేసి సంతకాలు చేయించినట్లు సమాచారం.

వేతనాలు ఇస్తారా..

ఔట్సోర్సింగ్ పద్ధతిన పనిచేసే ఉద్యోగికి నెలకు రూ.22,500 వేతనం చెల్లిస్తారు. గత జూలై నుంచి ఇప్పటివరకు ఆస్పత్రి పరిధిలోని ఎల్టీలు విధులకు హాజరవుతున్నప్పటికీ అటెండెన్స్ వేయలేదు. అధికారికంగా వీరు పనిచేయని కిందికే వస్తుంది. అయితే వీరికి వేతనాలు చెల్లిస్తారా.. లేదా అనేదానిపై స్పష్టత కరువైంది. ఇదిలా ఉండగా ఆస్పత్రికి సంబంధించిన సిబ్బంది ఎల్టీలను టర్మినేట్ చేశామని చెబుతున్నారు. అటెండెన్స్ లేదని, వారికి ఏవిధంగా వేతనాలు ఇస్తామని పేర్కొంటున్నారు. ఒకే ఆస్పత్రి పరిధిలో ఇలా ఇద్దరికి వేర్వేరు నిబంధనలు ఉండటంపై గందరగోళం నెలకొంది. కళాశాల పరిధిలోని అధికారులు, సిబ్బందిని ఈ విషయమై అడగగా, కొనసాగింపు ఉత్తర్వులు వచ్చేవరకు పనిచేస్తామని చెప్పడంతోనే కొనసాగించామని, జూలైలో కొనసాగింపు ఉత్తర్వులు రావడంతో వారికి వేతనాలు చెల్లించామని చెబుతున్నారు. ఈ విషయమై రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ను వివరణ కోరేందుకు ఫోన్లో ప్రయత్నించగా, ఆయన అందుబాటులోకి రాలేదు

# కారేపల్లి మాంటిస్సోరి స్కూల్‌లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**స్కూల్ ప్రిన్సిపాల్ మినీ జోజో**

**కారేపల్లి (సింగరేణి ): సెప్టెంబర్ 3,లోకల్ గైడ్ న్యూస్ :** కారేపల్లి మాంటిస్సోరి స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మినీ జోజో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి, అందమైన అలంకరణలతో శ్రీకృష్ణుడు, గోపికల పాత్రల్లో మెరిశారు. విద్యార్థుల చిలిపి చేష్టలు, అల్లరి సందడి, ఉత్సాహభరితమైన వాతావరణంతో పాఠశాల ప్రాంగణం కృష్ణాష్టమి పండుగ శోభను సంతరించుకుంది. చిన్నారుల నూతన వస్త్రధారణలు, సంప్రదాయ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శ్రీకృష్ణుడి వేషంలో చిన్నారులు చూపిన చిలిపితనం, గోపికల వేషధారణలో విద్యార్థినుల సందడి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకుంది. చిన్నారులను చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన :

కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా ప్రిన్సిపాల్ మినీ జోజో, ఉపాధ్యాయులు విద్యార్థులకు శ్రీకృష్ణుడి జన్మవృత్తాంతం, కృష్ణాష్టమి పండుగ విశిష్టతను వివరించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాధాన్యతను చిన్నారులకు తెలియజేశారు. పండుగలను కేవలం వేడుకలుగా కాకుండా వాటి వెనుక ఉన్న విలువలు, సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం ద్వారా పిల్లల్లో మన సంస్కృతిపై గౌరవం పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు పండుగల ప్రాముఖ్యతను తెలుసుకోవడంతో పాటు సంప్రదాయ వేషధారణల ద్వారా భారతీయ సంస్కృతిని ప్రత్యక్షంగా అనుభవించేలా కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది.



ఆనందోత్సాహాల మధ్య వేడుకలు :

కృష్ణాష్టమి వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. చిన్నారుల వేషధారణలు, వారి ఆనందోత్సాహాలు వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. చిన్నారుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేలా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని తల్లిదండ్రులు పేర్కొన్నారు. కృష్ణాష్టమి వేడుకలు పాఠశాలలో ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మికమైన వాతావరణాన్ని నెలకొల్పి అందరినీ ఆనందింపజేశాయి.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

## నాయకుడి గెలుపే మొక్కు.. గెలుపు తర్వాత మొక్కే తీర్చిన వీరాభిమాని!

### మాలోత్ రాందాస్ నాయక్ విజయాన్ని కోరుతూ సమ్మక్క--సారలమ్మకు మొక్కులు..

### ఘనంగా పూజలు నిర్వహించిన డీసీసీ జిల్లా కార్యదర్శి ఆర్కే నాయుడు



**జూలూరుపాడు, సెప్టెంబర్ 3, లోకల్ గైడ్ న్యూస్:** అభిమాన నాయకుడి విజయమే లక్ష్యంగా మొక్కుకున్న ఓ వీరాభిమాని.. తన కోరిక నెరవేరడంతో అమ్మవార్లకు మొక్కు తీర్చుకున్నారు. వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ విజయాన్ని కోరుతూ జూలూరుపాడు మండలం పడమటి నర్సాపురం గ్రామంలోని సమ్మక్క--సారలమ్మ అమ్మవార్లకు మొక్కుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ కార్యదర్శి గోపు రామకృష్ణ (ఆర్కే నాయుడు) గురువారం కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా మొక్కులు చెల్లించారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆర్కే నాయుడు సమ్మక్క--సారలమ్మ అమ్మవార్లను మొక్కుకున్నారు. తన అభిమాన నాయకుడికి విజయం దక్కిన అనంతరం అమ్మవార్లకు మొక్కు చెల్లించాలని నిర్ణయించుకున్న ఆయన.. సమయం అనుకూలించక కొంతకాలం వేచి చూసి, గురువారం పడమటి నర్సాపురంలోని సమ్మక్క--సారలమ్మ గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించారు. తన అభిమాన నాయకుడిపై తనకున్న అభిమానం, విశ్వాసం, నిబద్ధతను ఈ కార్యక్రమం ద్వారా ఆర్కే నాయుడు చాటుకున్నారు. ఆయన మొక్కు చెల్లింపు కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, ఓబీసీ జిల్లా చైర్మన్ అల్లాడి నరసింహారావు, జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ మధుసూదన్ రావు, వేల్పుల నరసింహారావు, గోపాల్ రెడ్డి, సుమంత్, బొడ్డు మల్లికార్జున్, గోసు రామారావు, హరీష్, లేగల మల్లికార్జున్, సాయికుమార్ తదితర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలి: ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 3 :** ఉట్నూర్: ఉట్నూర్ మండల కేంద్రంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి నేడు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన హెడ్ సొసైటీ ఉట్నూర్, ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే గారు అన్నారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కావడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గారు సూచించారు. ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడంతో పాటు ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ప్రజల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది అని, భవిష్యత్‌లో కూడా ఇలాంటి ఆరోగ్య సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## పొలంలో నీటి నిల్వ.. కూలీలకు ఉపాధి కల్పన!

### గాదెపాడులో ఫారం పాండ్‌కు శ్రీకారం



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 3, లోకల్ గైడ్ న్యూస్ :** గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలో రైతులకు నీటి భద్రత కల్పించడంతో పాటు ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించే లక్ష్యంతో ఫారం పాండ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన రైతు గలిగా వెంకటేశ్వర్లు వ్యవసాయ క్షేత్రంలో ఫారం పాండ్, ఇంకుడు గుంత తవ్వకం పనులకు గురువారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా వ్యవసాయానికి నీటి లభ్యత పెరగడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు ఫారం పాండ్లు, ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలోని కూలీలకు నిరంతరం పనులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతిరోజూ పనుల్లో పాల్గొని ఉపాధి పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ వాంకుడోత్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ కేవలం, ఉపాధి హామీ కూలీలు, రైతు గలిగా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


## క్రిస్టియన్ మైనారిటీలకు గ్రాఫిక్ డిజైన్ విత్ ఏఐ టూల్‌లో శిక్షణ, ఉపాధి అవకాశాలు..... జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్

### దరఖాస్తు సమర్పణకు సెప్టెంబర్ 10 చివరి తేదీ

**ఖమ్మం, సెప్టెంబర్-03: లోకల్ గైడ్:** తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి క్రిస్టియన్ మైనారిటీలకు గ్రాఫిక్ డిజైన్ విత్ ఏఐ టూల్ లో శిక్షణ అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు క్రిస్టియన్ మైనారిటీ వర్గానికి చెందిన వారై ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 2 లక్షలలోపు, గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థుల వయసు 18 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలని, కనీస విద్యార్హతగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు.అర్హత కలిగిన క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తులను కలెక్టరేట్ రెండవ అంతస్థు, ఎస్-29లో గల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో లేదా బల్లేపల్లిలో యూనియన్ బ్యాంక్ పైన గల విన్సోల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో సమర్పించాలని తెలిపారు. దరఖాస్తు సమర్పణకు సెప్టెంబర్ 10 చివరి తేదీ అని, అర్హత కలిగిన క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు ఈ శిక్షణ, ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9704003002 మొబైల్ నంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సిద్దిపేటలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి



సిద్దిపేట, సెప్టెంబర్ 3(లోకల్ గైడ్): సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 5 ఉదయం 6 గంటల నుంచి సెప్టెంబర్ 20 ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ తెలిపారు. ఈ కాలంలో కమిషనరేట్ పరిధిలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించాలంటే సంబంధిత ఏసీపీ అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.బంద్‌ల పేరుతో వివిధ సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయాలని ఒత్తిడి చేయడం, బెదిరింపులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీజే సౌండ్లపై నిషేధాజ్ఞలు అదే విధంగా సెప్టెంబర్ 5 ఉదయం 6 గంటల నుంచి సెప్టెంబర్ 20 ఉదయం 6 గంటల వరకు సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో భారీ శబ్దాలతో కూడిన డీజే సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.మైక్‌సెట్ వినియోగం తప్పనిసరి అయిన సందర్భాల్లో సంబంధిత డివిజన్ ఏసీపీ అధికారుల అనుమతి పొందాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలు వినియోగించినా, అనుమతి లేకుండా ఆందోళనలు, సభలు, ర్యాలీలు నిర్వహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 బీఎన్ఎస్, సిటీ పోలీస్ యాక్ట్, పోలీస్ యాక్ట్ 1861 తదితర సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మిలిటెంట్ పోరాటాలను నిర్మిస్తాం..

### పీడీఎస్ యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం..

### పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. మహేష్, పొడపంగి నాగరాజు .




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్ యూ ) రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులు సెప్టెంబర్ 1, 2, 2026 తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రం లోని ఎస్.వి.ఆర్ గార్డెన్ లో విజయవంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్ మీట్ లో పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు లు మాట్లాడుతూ రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిసాయని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి ఎంపికైన విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు.ప్రొఫెసర్స్, టీచర్స్, ప్రజా సంఘాలు, ప్రజా ఉద్యమ నాయకులు హాజరై విద్యార్థులకు అనేక అంశాలపై శిక్షణ కల్పించడం జరిగిందన్నారు.విద్యారంగ సమస్యలను చర్చించడం జరిగిందని, రాష్ట్రంలో మిలిటెంట్ ఉద్యమాలు నిర్మించేందుకు తగిన కార్యచరణను నిర్దేశించుకోవడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందిందన్నారు. 10 వేల కోట్ల పెండింగ్ రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు, 200 కోట్ల బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితి నెలకుందని, విద్యారంగానికి ప్రత్యేకమైన మంత్రిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు.పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటీకరించే జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జిల్లాకు ఒక యూనివర్సిటీని నిర్మిస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందన్నారు. మరోవైపు కొత్తగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతిలిచ్చి ఉన్నత విద్యారంగాన్ని పేదవర్గాలకు దూరం చేస్తున్నారన్నారు.కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడి చేస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలని టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. విద్యారంగానికి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తగిన ఆర్థిక వనరులు లేకపోవడంతో ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువైతున్నాయని, దీనివల్ల పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకునే అవకాశాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో విద్యారంగంపై ప్రత్యేకంగా చర్చించి తగిన కార్యచరణను విడుదల చేయాలని, లేని పక్షంలో చలో అసెంబ్లీ నిర్వహించి విద్యార్థుల ఆగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉన్నత విద్యారంగాన్ని కార్పొరేటీకరించే నూతన జాతీయ విద్యా విధానం 2020 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఉద్యమించిన విద్యార్థులపై పెట్టిన అన్ని కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని రద్దు చేయాలని అన్నారు.నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఐఐటి, ఎన్ఐటి లాంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగాయని దీనికి ఆర్థిక భారం, కుల అసమానతలే కారణమని అన్నారు.వందలాదిమంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న కనీసం స్పందించలేదన్నారు.నరేంద్ర మోడీ విధానాలను ప్రశ్నిస్తున్న వారిని అర్బన్ నక్సలైట్, దిమాగి నక్సలైట్ అంటూ చిత్రీకరణ చేస్తున్నారని అన్నారు.మోడీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాటం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యారంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులను పెద్ద ఎత్తున కదిలించి పోరాటాల నిర్మిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ ఉమ్మడి జిల్లా ఇంచార్జి ఇందూరు సాగర్, జిల్లా అధ్యక్షులు పోలె పవన్, ప్రధాన కార్యదర్శి కామల్ల సంజయ్, నాయకులు అంబటి శ్రీనాద్, ఇందూరు లోకేష్, గౌతమ్, వేణు, సంతోష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో పెండింగ్ ఆర్అండ్‌బీ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరిన మంత్రి పొన్నం ప్రభాకర్





**సిద్దిపేట సెప్టెంబర్ 03(లోకల్ గైడ్):** హుస్నాబాద్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు ఆర్అండ్‌బీ రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, ఇప్పటికే ప్రతిపాదనలు పంపిన రోడ్లకు వెంటనే మంజూర్లు ఇవ్వాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఈ మేరకు సచివాలయంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో సమావేశమై నియోజకవర్గంలోని రోడ్డు సమస్యలపై చర్చించారు.ప్రత్యేకంగా సిద్దిపేట--ఎల్కతుర్తి జాతీయ రహదారి పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. రహదారిపై పెండింగ్‌లో ఉన్న కల్వర్టుల నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు మిట్టపల్లి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) పనులను కూడా త్వరితగతిన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ పనులు పూర్తయితే వాహనదారులు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు.ఎల్కతుర్తి జంక్షన్ వద్ద బాటిల్‌నెక్‌కు పరిష్కారం ఎల్కతుర్తి జంక్షన్ వద్ద కరీంనగర్, హనుమకొండ, సిద్దిపేట వైపు వెళ్లే రహదారులు కలిసే ప్రాంతంలో రోడ్డు ఇరుకుగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జంక్షన్ వద్ద రహదారిని విస్తరించి బాటిల్‌నెక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు.అలాగే కరీంనగర్--ఎల్కతుర్తి, ఎల్కతుర్తి--హనుమకొండ మధ్య కొనసాగుతున్న రోడ్డు పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి రోడ్డు మౌలిక వసతులు అత్యంత కీలకమని, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తే ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## మహనీయుల విగ్రహాలకు అవమానం సహించం.

### సంతు రవిదాస్ చిత్రపటానికి నల్లరంగు పూయడం దుర్మార్గం.

### బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాకీ నరసింహ.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** మహనీయుల విగ్రహాలను అవమానించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాకీ నరసింహ అన్నారు. గురువారం స్థానిక డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్ ఆదేశానుసారం సంత్ రవిదాస్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. .ఈ సందర్భంగా బాకీ నరసింహ మాట్లాడుతూ సంత్ రవిదాస్ మహారాజ్ వంటి మహనీయుల చిత్రపటాలకు నల్లరంగు పూయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని సంబదితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ కార్యకర్తల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.మహనీయుల ఆశయాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, వారి విగ్రహాలను అవమానించడం ద్వారా సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు.రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ మహనీయుల పట్ల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉందని, అయితే రాజకీయ విభేదాలను వ్యక్తిగత దాడులకు, అవమానకర చర్యలకు దారితీయడం మంచిది కాదని పేర్కొన్నారు. ఇటీవల బీజేపీ నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులను కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాజకీయ కక్షలకు తావులేకుండా శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రవిదాస్ మహారాజ్ ని అవమానించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహనీయుల గౌరవాన్ని కాపాడుతూ, వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ ఎస్సీ మోర్చా నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం స్థానిక ఎస్సై కి పిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చింత ముత్యాల రావు, గోలి ప్రభాకర్, కార్యాలయ కార్యదర్శి మంగళపల్లి కిషన్, మన్ కీ బాత్ జిల్లా కన్వీనర్ నెవర్సు నీరజ, మండల అధ్యక్షులు బొగరి అనిల్ కుమార్, వన్ టౌన్ ఇంచార్జ్ పెరిక నరసింహ, ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి చినేని జాని, ఎస్సీ మోర్చ సీనియర్ నాయకులు కొమ్ము రాందాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి వెంకన్న, పుల్లెంల శ్యామ్, చామకూరి మహేష్, జిల్లా కోశాధికారి అదిమల్ల దేవేందర్, కొత్తపల్లి ప్రమోద్, మహిళా నాయకురాలు గూగులోతు తార, కందుకూరి సుధాకర్, చింతపల్లి వెంకన్న, మర్రి ఏడుకొండలు, పోత లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## యశోద ఆసుపత్రిలో డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పరామర్శ



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతిని. లోకల్ గైడ్. :** హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి తల్లి నాగం శ్రీదేవి ని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పరామర్శించారు.నల్గొండలో డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై జరిగిన దాడి ఘటనలో ఆయన తల్లిపై దాడి చేయడంతో పాటు, ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేసిన ఘటనను డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వైద్యులను అడిగి నాగం శ్రీదేవి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.ఆమెకు మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా అవసరమైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు.బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు వారి కుటుంబ సభ్యులపై జరుగుతున్న దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేస్తూ, ఈ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాగం వర్షిత్ రెడ్డి కుటుంబానికి భారతీయ జనతా పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ భరోసా ఇచ్చారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం... రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు

### గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి



**ఖమ్మం/కూసుమంచి, సెప్టెంబర్- 3: లోకల్ గైడ్: :** గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, కూసుమంచి మండలం కేశవాపురం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత రెండున్నర ఏళ్లలో కేశవాపురం గ్రామానికి రూ. 4 కోట్ల నిధులు మంజూరు చేసి, అభివృద్ధి పనులు చేశామన్నారు. ఇందులో రూ. 40 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, రూ. 3.30 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు ఎలక్ట్రికల్ లైన్లు, అంగన్‌వాడీ కేంద్రం, మంచినీటి సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేశామన్నారు. పేద మహిళలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నామన్నారు. నిరుపేదల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. మూడో విడత, నాల్గో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. రైతును రాజు చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత రెండున్నర ఏళ్లలో రైతు రుణమాఫీ, రైతు భరోసాతో కలిపి మొత్తం రూ. 1,76,000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. నిరుద్యోగ యువతకు భరోసానిస్తూ ఇప్పటివరకు 72,000 ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. మరో 11,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు సిద్ధంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ పథకం కింద రూ. 67,000 కోట్లు విడుదల చేశామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అక్కడక్కడా ఉన్న యూరియా కొరత సమస్యను ఒకటి రెండు రోజుల్లో పూర్తిగా పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసివో గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, డీపీవో వినోద్ కుమార్, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కూసుమంచి మండల తహశీల్దార్ సైదులు, కేశవాపురం గ్రామ సర్పంచ్ బానోతు మమత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా చిన్నారి సాదియా



**కారేపల్లి (సింగరేణి ), సెప్టెంబర్ 3, లోకల్ గైడ్ న్యూస్ :** పేరేపల్లి పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల సంప్రదాయ వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గోపిక వేషధారణలో పాల్గొన్న చిన్నారి షేక్ సాదియా తన అందమైన వేషధారణ, ఆకట్టుకునే రూపంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాదియా గోపిక వేషంలో అలరించడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు. శ్రీకృష్ణుడి వేషధారణలో విద్యార్థులు, గోపికల వేషాల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, వేషధారణలు కృష్ణాష్టమి వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చాయి. చిన్నారుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తిని పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## "నారాయణ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు"




**ఖమ్మం: లోకల్ గైడ్:** ఖమ్మం : నారాయణ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి . ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం రంగురంగుల అలంకరణలతో కళకళలాడింది . విద్యార్థులు శ్రీకృష్ణుడు , రాధ , గోపికలు మరియు ఇతర పౌరాణిక పాత్రల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు . వేడుకలలో భాగంగా చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో నృత్య ప్రదర్శనలు , భజనలు , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు . విద్యార్థులకు శ్రీకృష్ణుని జీవితం , ఆయన బోధనలు , ధర్మ పరిరక్షణలో ఆయన పాత్ర గురించి ఉపాధ్యాయులు వివరించారు . ప్రత్యేకంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం అందరినీ ఉత్సాహపరిచింది . ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జి. నవీన్ కుమార్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి , సంప్రదాయాల పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు . విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## అనారోగ్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 3 :** ఉట్నూర్: ఉట్నూర్ మండలం నాగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భారతపు శ్రీరాములు గారు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.

## పేదల ఆపన్నహస్తం.. విద్యార్థుల సమస్యలపై భరోసా

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఆర్థిక సహాయ పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి

అనారోగ్యంతో ఉన్న శేఖర్‌రెడ్డికి పరామర్శ..

విద్యార్థుల వినతిపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ







**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 3:** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం హైదరాబాద్ లోని తన నివాసంలో వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులు, అనుమతి పత్రాలను ఆయా మండలాల ముఖ్య నాయకుల సమక్షంలో అందజేశారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ కు చెందిన శేఖర్‌రెడ్డి ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించడంతో పాటు అవసరమైన అన్ని రకాల వైద్య సహాయాలు అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు వెంకటరెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవానికి ఆహ్వానం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తలకొండపల్లి మండల విద్యాధికారి చంప్లా నాయక్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ని కలిసి కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎమ్మెల్యే ఆహ్వాన పత్రికను స్వీకరించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషిఅనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని కలిసి ఉపాధ్యాయ ఉద్యోగాల నియామక పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ అంశాలపై వినతిపత్రం సమర్పించారు. విద్యార్థులకు అనుకూలంగా నిర్ణయం తీసుకునేలా తమ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని వారు ఎమ్మెల్యేను కోరారు. విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత మేరకు పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వారికి హామీ ఇచ్చారు.

## రైతులకు సహజ, సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ



నారాయణపేట సెప్టెంబర్ 3:రైతులు తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించ దంతో పాటు భూసారాన్ని పరిరక్షించేందుకు సహజ, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా అవలంబించాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, నారాయణపేట సమన్వయకర్త డా. ఈటెల సత్యనారాయణ సూచించారు. ఎ టి ఎం ఎ సమన్వయంతో రైతులకు సహజ వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, భూసార ఆరోగ్య నిర్వహ ణ, పంటల వైవిధ్యీకరణ, నానో ఎరువుల వినియో గంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా డా. ఈటెల సత్య నారాయణ రైతులకు భూసార పరీక్షల ప్రాధాన్య తను వివరించి, నేల అవస రాలకు అనుగుణంగా సమతుల్య ఎరువుల వినియోగం చేపట్టాలని సూచించారు. అధిక రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ సేంద్రియ ఎరువులు, జీవ ఎరువులు, సహజ వ్యవ సాయ పద్ధతులను సమ ర్థవంతంగా ఉపయోగిం చుకోవాలని తెలిపారు. అలాగే తక్కువ నీటితో సాగు చేయగల పప్పుధా న్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజల పంటలను ప్రోత్సహించడం ద్వారా పంటల వైవిధ్యీకరణ చేపట్టాలని సూచించారు. నానో ఎరువులను శాస్త్రీ య సూచనల మేరకు, సరైన మోతాదులో విని యోగిస్తే ఎరువుల విని యోగ సామర్థ్యాన్ని మెరు గుపరచుకోవచ్చని వివరిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సాక్రియా నాయక్,డి పి డి ఎ టి ఎం ఎ శాంతి నిర్మల, వ్యవసాయ అధికారి బాల దినకర్, ఎ ఈ ఓఅనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:1.రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

## కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈవీఎంలు

**ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక.**



నారాయణపేట సెప్టెంబర్ 3:నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈవీఎం గోదాములో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు), వీవీప్యాట్లు కట్టుదిట్టమైన భద్రత మధ్య భద్రపరిచినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక తెలిపారు. గురువారం త్రైమాసిక తనిఖీలో భాగంగా రాజ కీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ ఈవీఎం గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగాఈవీఎంలు, వీవీప్యాట్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేసి, అక్కడ భద్రపరిచిన యంత్రాల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, వీవీప్యాట్లకు సంబంధించిన రికార్డులు, సీల్స్ పరిస్థితి, భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిఘా, పోలీస్ బందోబస్తు, భద్రతా సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను పరిశీ లించారు.గోదాములోని ఒక ఫైర్ సేఫ్టీ పరికరం కాలప రిమితి ముగిసినట్లు గుర్తించిన కలెక్టర్, వెంటనే దానిని మార్చాలని సంబం ధిత అధికారులను ఆదే శించగా, పరికరాన్ని అధి కారులు ఆ పరికరాన్ని అప్పటికప్పుడే మార్చారు. ఎన్నికల సంఘం మార్గదర్శ కాలకు అనుగుణంగా ఈవీ ఎంలు, వీవీప్యాట్లను అత్యంత భద్రంగా సంరక్షిం చాలని అధికారులను ఆదేశించారు. త్రైమాసిక తనిఖీలో భాగంగా ఈవీఎం లు, వీవీప్యాట్ల భద్రత, నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.స్ట్రాంగ్ రూమ్ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ తనిఖీలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రమేష్, ఎన్నికల విభాగం అధికారి జయసుధ, మున్సిపల్ కమిషనర్ శంకర్, సంబం ధిత రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధు లు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:2.ఈ వి ఎం గోదాం తనిఖీ చేసిన కలెక్టర్

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంబించిన శివారెడ్డి



**నారాయణపేట సెప్టెంబర్ 3:** నారాయణపేట మండలం బోయిన్ పల్లి బోయిన్పల్లి లోమాల రాము నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును నారాయణపేట జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం సదాశివ రెడ్డి అలాగే నారా యణపేట శాసనసభ్యులు ముఖ్య సహాయకులు చిట్టెం మాధవరెడ్డి సార్ ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, వెంకటయ్య, బోయ శరణప్ప, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్, బోయిన్పల్లి గ్రామ సర్పంచ్ వెంకటేష్ బోయిన్పల్లి తండా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ నారాయణపేట కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాజీ ఎంపీటీసీ శంకర్ గ్రామ పెద్దలు గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:3.ఇందిరమ్మ ఇంటిని ప్రారంబించిన శివారెడ్డి

## ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత శిక్షణను ప్రారంభించిన రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**ఖమ్మం, సెప్టెంబర్– 3: లోకల్ గైడ్: :** స్థానిక రామకృష్ణ ఫంక్షన్ హాల్లో మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన యువత ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆశయంతో పీఎస్ఆర్ ట్రస్ట్, రైట్ చాయిస్ అకాడమీ ల ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణా కార్యక్రమాన్ని గురువారం రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల కుటుంబాల్లో కనిపించే ఆనందం, వారు చూపే కృతజ్ఞత వర్ణించలేనిదని పేర్కొన్నారు. గతంలో సెలెక్ట్ అయిన అభ్యర్థులతో కలిసి భోజనం చేసిన క్షణాలు తన జీవితంలో అత్యంత మధురమైన జ్ఞాపకాలని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు సాధించిన తర్వాత, మీ వద్దకు సహాయం కోసం వచ్చే పేదలను, బాధితులను మనుషుల్లా గౌరవించి, ప్రేమ ఆప్యాయతలతో న్యాయం చేయాలన్నారు. కష్టపడకుండా ఏదీ రాదని, ఒకవేళ అయాచితంగా లభించినా అది శాశ్వతంగా నిలవదని మంత్రి అన్నారు. మన సొంత కష్టంతో సాధించిన విజయమే మనకు నిజమైన తృప్తిని, శాశ్వత స్థానాన్ని ఇస్తుందని తెలిపారు. అధికారాలు, పదవులు శాశ్వతం కావని, జీవితంలో పదవులు, డబ్బు ఎప్పుడూ ఒకేలా ఉండవని, జీవితం ఒడుదుడుకులతో కూడుకున్నదన్నారు. ఉచిత శిక్షణకు సుమారు 2,200 నుండి 2,300 మంది నమోదు చేసుకున్నారని, అందులో 1,500 మంది రోజూ క్రమం తప్పకుండా వచ్చే వారుంటారని, అభ్యర్థులందరికీ మంచి ఫ్యాకల్టీతో పాఠాలు, నాణ్యమైన స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు తెలిపారు.



అంతేకాకుండా, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజన వసతి కూడా ఏర్పాటు చేస్తున్నామని మంత్రి ప్రకటించారు. రాబోయే 60 రోజుల కాలాన్ని అభ్యర్థులు క్రమశిక్షణతో ఉపయోగించుకుని, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని, తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని ఆకాంక్షిస్తూ, అందరికీ ఆల్ ది బెస్ట్" అని మంత్రి ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవితంలో అనుకున్న లక్ష్యాలను, పోటీ పరీక్షల్లో విజయం సాధించడంలో సబ్జెక్ట్ పరిజ్ఞానంతో పాటు సరైన మానసిక దృక్పథం అత్యంత కీలకమైనదని అన్నారు. విద్యార్థుల విజయంలో 90% పాత్ర వారి మైండ్ సెట్‌పైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. సబ్జెక్టు నేర్పించడానికి నిపుణులు, పుస్తకాలు, టెస్ట్ సిరీస్‌లు అందుబాటులో ఉంటాయని, కానీ మనసులో గెలుపుపై నమ్మకం పెంచుకోవడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. మనం అనుకున్న కల ను సాధించి గమ్యాన్ని చేరుకోవడానికి రెండు కీలక గుణాలు అవసరం. ఆత్మవిశ్వాసం, పట్టుదల అవసరమని అన్నారు. నాకు ఇంగ్లీష్ రాదు, తెలుగు మీడియంలో చదివాను, పేదరికంలో పుట్టాను వంటి ఆలోచనలను పక్కన పెట్టాలన్నారు. పుట్టుకతో ఎవరికీ ఏ విద్య రాదని, సమయం కేటాయించి నేర్చుకుంటే ఏదైనా సాధించవచ్చు అనే నమ్మకం మనపై మనకు ఉండాలని కలెక్టర్ తెలిపారు. చదువుకునే క్రమంలో నిద్రపోవడం, ఆర్థిక సమస్యలు, పరిసరాల ప్రభావాలు వంటి అనేక అడ్డంకులు వస్తాయన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా అనుకున్న లక్ష్యం పూర్తయ్యే వరకు ఆగకుండా ముందుకు సాగడమే నిజమైన పట్టుదల అని, ఈ రెండింటినీ అలవర్చుకొని ఉపాధ్యాయులు చెప్పే సలహాలను పాటిస్తూ, రాబోయే పరీక్షల్లో విద్యార్థులందరూ అద్భుత విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు డీసీపీ రామానుజం, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఎదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పొకబతిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగ ఆధునీకరణతోనే రైతన్నకు మరింత మేలు

జిల్లా స్థాయి కిసాన్ మేళాలో ఎంపీ గోడం నగేష్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 3 :** వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడం, రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు సమష్టి కృషి అవసరమని ఎంపీ గోడం నగేష్ అన్నారు.మావల మండల కేంద్రంలోని చిలుకూరి లక్ష్మీ గార్డెన్‌లో గురువారం ఆత్మ (ఝాహీూ) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కిసాన్ మేళాను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం పి మాట్లాడుతూ, దేశ జనాభాలో సుమారు 80 శాతం మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నప్పటికీ, జీడీపీలో వ్యవసాయ రంగం వాటా తక్కువగా ఉందని అన్నారు. రైతుల ఆదాయం పెంచేందుకు సంప్రదాయ సాగు విధానాలతో పాటు ఆధునిక సాంకేతికత, శాస్త్రవేత్తల సూచనలు, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాలన్నారు. ప్రాంతీయ వాతావరణ పరిస్థితులు, భూసారం, నీటి లభ్యతకు అనుగుణంగా ఆయిల్‌పామ్‌తో పాటు ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పెంచేందుకు ఎగుమతి అవకాశాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు ఒకే వేదికపై సమావేశమై ప్రభుత్వ పథకాలు, ఆధునిక సాగు విధానాలు, నూతన సాంకేతికతపై అవగాహన పొందేలా కిసాన్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో సేంద్రీయ వ్యవసాయం, ఆయిల్‌పామ్ సాగు, డ్రోన్ సాంకేతికత వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగ గిరిజన యువతకు డ్రోన్ ఆపరేషన్‌పై శిక్షణ అందించి, బ్యాంకు రుణాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ద్వారా తక్కువ వడ్డీతో డ్రోన్లు, ద్విచక్ర వాహనాలు తదితర వ్యవసాయ అవసరాల కోసం రుణ సదుపాయాలు పొందవచ్చని రైతులకు వివరించారు. యాసంగిలో నీటి వినియోగం తక్కువగా ఉండే పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ధాన్యం నిల్వకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా కొత్త గోదాముల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులపై ఎలాంటి ప్రీమియం భారం లేకుండా ఉచిత పంటల బీమా అమలు చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. రైతుల పొలాలకు రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు ప్రతి గ్రామంలో గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల్లో 50 శాతం వ్యవసాయ రంగానికి కేటాయించాలని కోరారు. అప్పుల భారంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని, రైతులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు దళారులపై ఆధారపడకుండా మార్కెట్ యార్డులు, మార్కెట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, రైతు భరోసా, రైతు బీమా తదితర ప్రభుత్వ పథకాలు రైతు కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించాలని రైతులకు సూచించారు. అనంతరం ముఖ్య అతిథులు కిసాన్ మేళాలో ఏర్పాటు చేసిన వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖలకు చెందిన స్టాళ్లతో పాటు ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాల ప్రదర్శనను సందర్శించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక యంత్రాల వినియోగం, రైతులకు అందుబాటులో ఉన్న వివిధ సేవలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ బోథ్, ఇచ్చోడ ఆత్మ చైర్మన్లు సంతోష్ రావు, రాజు, నారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, పశు సంవర్ధక శాఖ అధికారి రామారావు, ఉద్యాన శాఖ అధికారి సందీప్ కుమార్, ఆర్డీఓ రాథోడ్ రవీందర్, వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## పేట మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

మండల బిజెపి అధ్యక్షులు జ్యోతి



**నారాయణపేట సెప్టెంబర్ 3:** ఎల్నోనో ప్రభావంతో వర్షంలేక నారాయణపేట మండలంలో సాగు పడిపోయిందని సాగు అయిన పంటలకు సాగు నీరు లేక ఎండి పోతున్నాయని రైతుల పరిస్థితిని చూసి వెంటనే మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలనీ మండల బిజెపి అధ్యక్షులు జ్యోతి సాయిబన్న ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. వర్షాకాలం ప్రారంభం అయి మూడు నెలలు గడుస్తున్నా అడపా దడప కురిసినటువంటి వర్షాలకు వరి నాట్లు పత్తి చేనులో నాటుకోవడం జరిగిందన్నారు.నాటుకున్న వరి పత్తి అన్ని పోలాలు ఇప్పుడు వర్షాలు లేక 80 శాతం ఎండి పోయిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం కన్ను తెరిచి ఈ నారాయణపేట మండలా న్ని కరువు మండలంగా ప్రకటించి ప్రధానమంత్రి ప్రకటించినటువంటి పసల్ బీమా యోజన అమల్లోకి తేవాలని రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఒకవేళ రైతులని ఆదుకు లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఫోటో రైట్ అప్:4.బిజెపి మండల అధ్యక్షులు జ్యోతి

## నేడు వి ఎచ్ పి ఆవిర్భావ దినోత్సవం

**నారాయణపేట సెప్టెంబర్ 3:** విశ్వహిందూ పరిషత్ 63వఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 4న జిల్లా మొత్తంలో, నగరం లోఅన్ని గ్రామ సమితిలో, హిందూ బంధువులందరినీ కలుపుకుని కాషాయం జెండా ఎగరవేసి స్థాపన దివస్ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్ తెలిపారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు మురళి భట్టాడ్, కార్యదర్శి కడదా సు ప్రవీణ్ కుమార్, బజ రంగ్దళ్ సంయోజకులు వడ్ల శ్రావణ్ కుమార్, మిస్కిన్ సందీప్, బజరంగ్దళ్ నగర అధ్యక్షులు నీరటి వెంకటేష్, రవికుమార్ గౌడ్ చెన్నా రెడ్డి ,సంపంగి కృష్ణ సత్యా, గిరీష్ ఆకాష్ చక్రి అనిల్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లపై కార్మిక గర్జన!

సెప్టెంబర్ 6న ఖమ్మంలో టీయుసీఐ రాష్ట్ర జనరల్ కౌన్సిల్

కార్మిక సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణకు రూపకల్పన

అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలి: టీయుసీఐ కారేపల్లి--కామేపల్లి ఏరియా కార్యదర్శి ధరావత్ సక్రు




**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 3, లోకల్ గైడ్ న్యూస్ :** కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలను బలోపేతం చేయాలని, లేబర్ కోడ్‌లపై కార్మిక వర్గం గళమెత్తాలని టీయుసీఐ కారేపల్లి--కామేపల్లి ఏరియా కార్యదర్శి ధరావత్ సక్రు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 6న ఆదివారం ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను విజయవంతం చేయాలని కోరారు. గురువారం కారేపల్లి మండలం మాధారం స్టీల్ ప్లాంట్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ధరావత్ సక్రు మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గ పరిస్థితులు రోజురోజుకూ దిగజారుతున్నాయని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను పరిమితం చేసే విధంగా, పెట్టుబడిదారీ వర్గాలకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యోగ భద్రత, వేతనాలు, కార్మిక హక్కుల పరిరక్షణ తదితర అంశాలపై రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌లో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సవాళ్లపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన పోరాట కార్యాచరణకు దిశానిర్దేశం చేయనున్నట్లు పేర్కొన్నారు.

'పెట్టుబడిదారీ సంక్షోభం--కార్మిక వర్గంపై ప్రభావం'పై చర్చ :

రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌లో 'పెట్టుబడిదారీ సంక్షోభం--కార్మిక వర్గంపై ప్రభావం' అనే అంశంపై రాజకీయ విశ్లేషకులు, విద్యావేత్త వి.వి. రమణరావు ప్రసంగించనున్నారు. టీయుసీఐ జాతీయ ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు కేసూర్యం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎల్. పద్మ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, జి. రామయ్య తదితరులు ప్రసంగించనున్నట్లు తెలిపారు. కార్మికులు తమ హక్కుల కోసం సంఘటితంగా పోరాడాల్సిన బాధ్యత ఉందని ధరావత్ సక్రు అన్నారు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌కు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో శివ, చందూలాల్, వీరన్న, బిక్కు, లాలు, సంతు, నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకకు

ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ శ్రీ చల్లా వెంకట్రామిరెడ్డి

ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు ఆహ్వానించిన జిల్లా విద్యాశాఖ అధికారులు





**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ సెప్టెంబర్ 03 :** నేడు కర్నూలు జిల్లా కేంద్రంలో చల్లా కాంపౌండ్ నందు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ శ్రీ చల్లా వెంకట్రామిరెడ్డి రెడ్డిని మరియు ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఎమ్మెల్సీ గారికి ఽ ఎమ్మెల్యే గారికి శాలువాతో సత్కరించి జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం నందు సెప్టెంబర్ 5వ తేదీన జరగబోయే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకకు హాజరుకావాలని జోగులాంబ గద్వాల్ జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారి (ఇజుూ) శ్రీమతి కె. విజయలక్ష్మి గారు మరియు వివిధ మండలాల ఎం.ఈ.ఓ లు భగీరథ రెడ్డి, అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 64 వ రోజు లయన్స్ క్లబ్ 'అన్న దానం'



**నారాయణపేట సెప్టెంబర్ 2 :** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా గురువారం 64వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో కొనసాగింది. కిరణ్ పెందు అన్నదానాన్ని స్పాన్సర్ చేసి సత్యనారాయణ స్వామి చౌరస్తా లో బాట దారులకు అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవడం, సామాజిక బాధ్యతగా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయణ భట్టా డ్ ,శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, డాక్టర్ సచిన్ ,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:5.అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

# సిఎం రేవంత్ రెడ్డి ఓటుకు నోటు దొంగ....

కెసిఆర్ కాలి గోటికి సరిపోడు....

ఇసుక అమ్ముకోవడానికే మక్తల్ నారాయణ పేట కొడంగల్ ప్రాజెక్టు....

ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి



**నారాయణ పేట సెప్టెంబర్ 3 :** కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులకు ధీమా లేదు భీమా లేదు అని కరెంటు, రైతు భరోసా,ఎరువులు అన్ని కష్టాలే అని మాజీ ఎం ఎల్ ఎ చిట్టెం రాంమో హన్ రెడ్డి విమర్శించారు, కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల విఫల పాలనకు నిరసనగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో మాగనూర్ మండల కేంద్రంలో సమర భేరి కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగామాజీ ఎం ఎల్ ఎ చిట్టెం రాంమో హన్ రెడ్డి మాట్లాడుతూ చిన్న గోపాలపుర్ పంపు హౌస్ లో పనిచేస్తున్న కార్మికుల కు 6 నెలలు గడిచిన జీతాలు ఇవ్వలేని దుస్థితి ఈ ప్రభుత్వానిదని విమర...

## అట్టహాసంగా జరిగిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలు



**నారాయణపేట సెప్టెంబర్ 3:** మాగనూరు మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలు గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల, మాగనూరులో అట్టహాసంగా నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కేజీబీవీ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్ తదితర క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ క్రీడల్లో చక్కటి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మండల స్థాయి జట్లకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెలలో జరగనున్న జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో మండలానికి ప్రాతినిధ్యం వహించను న్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యప్ప , మాజీ సర్పంచ్ ఆనంద్ , శివరాం రెడ్డి హాజ రై క్రీడాకారులను పరిచ యం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, విద్యార్థులు మండల స్థాయి పోటీల్లోనే కాకుండా జిల్లా, రాష్ట్ర స్థాయి పోట...

## శ్రీ సాయి స్కూల్ లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**నారాయణపేట సెప్టెంబర్ 3:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణ ,గోపికల వేషధారణ చూపరులను ఆకర్షించింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఉట్టి కొట్టుట కు చిన్ని కృష్ణులు పోటాపో టీ పడ్డారు. విద్యార్థుల కేరింతల నడుమ చిన్ని కృష్ణులు ఎంతో ఉల్లాసంతో ఉట్టిని కొట్టారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి యొక్క చిన్నారులలోగోపికమ్మలను చిన్నికృష్ణులను చూసుకొని మురిసిపోయారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపల్ వసంత రావు, అమీనా, బాలప్ప, హెచ్.నర్సింహా,హరీష్,సురేష్,సుమ,శ్రావణి,సుమలత,మాధవి,అనసూయ,లక్ష్మి, ఉమ తదితరులు పాల్గొ న్నారు.

ఫోటో రైట్ అప్:8.కృష్ణుడు,భామల వేషాదారణలో చిన్నారి విద్యార్థులు

# కేస్లాగూడ టఎంఉ పాఠశాలకు కాంపౌండ్ వాల్..

# ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 3 :** ఇంద్రవెల్లి: మండలంలోని కేస్లాగూడ గ్రామ ప్రాథమిక పాఠశాలలో రూ.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన కాంపౌండ్ వాల్‌ను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు ప్రారంభించారు. పాఠశాల ఆవరణ భద్రత, విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# వెయ్యొంతుల... జోష్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన వెయ్యి రోజుల పూర్తి

సందర్భంగా....కూసుమంచిలో 1,000 బైకులతో భారీ ర్యాలీ

ఓపెన్ టాప్ జీప్ లో ముందుకు సాగి.. మరింత ఉత్సాహం

నింపిన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి

బీఆర్ఎస్ తీరుపై భగ్గు..

అసలు దొరే ఫాం హౌస్ కు పరిమితమయ్యాడని.. పిల్ల కాకులు

కారు కూతలు మానుకోవాలని ఎద్దేవా

పాలేరులో మళ్లీ గెలిచేది.. నిలిచేది కాంగ్రెస్సేనన్న శీనన్న





**కూసుమంచి: లోకల్ గైడ్:** కూసుమంచి: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా.. కాంగ్రెస్ ఆధ్వర్యంలో 1,000 బైకులతో నాయకన్ గూడెం నుంచి కూసుమంచి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఓపెన్ టాప్ జీపులో ముందుకు సాగుతూ.. పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా కూసుమంచి ప్రధాన సెంటర్లో కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. 3,475 రోజుల మీ పాలనలో చేసిందేమీ లేదు...లిపిల్ల కాకులు కారు కూతలు మానుకోవాలంటూ హెచ్చరిక ప్రజలు బీఆర్ఎస్ దొరను ఫామ్ హౌస్ కే పరిమితం చేశారనే అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజాపాలనపై బీఆర్ ఎస్ నేతలు విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. 3,475 రోజుల వారి పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. పేదలకు ఇందిరమ్మ ఇళ్లిచ్చామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇలా ఎన్నో చేసామని వివరించారు. నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా...తమ పాలనలో చూపామని అన్నారు. అసలు పెద్ద దొరనే ఫామ్ హౌస్ కు పరిమితం అయ్యాడని, పిల్ల కాకులు కారు కూతలు మానుకోవాలని హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమాన్ని పేదల గడపకు చేర్చాం.. ప్రజల దీవెనలతో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చి..సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం పేదల ఇంటి గడపలకు చేర్చి వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన రంగాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నామని, రైతులు, మహిళలు, నిరుద్యోగులు, దళిత, బీసీ, మైనారిటీలకు ప్రభుత్వ లబ్ధి కలిగేలా కృషి చేస్తున్నామని చెప్పారు.పాలేరులో మళ్ళీ గెలిచేది... నిలిచేది కాంగ్రెస్సే పాలేరు నియోజకవర్గానికి.. రూ.కోట్లాది నిధులతో ఎంతో చేశామని, భవిష్యత్ లో ఇంకెంతో చేస్తానని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో పాలేరు రిజర్వాయర్ ను తీవ్ర నిర్లక్ష్యం చేశారని, ఇక్కడి రైతులను విస్మరించి మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు నీటిని తరలించారని.. ఇప్పుడు గుడ్డు వచ్చి పిల్లని వెక్కిరించినట్లుగా.. మాట్లాడడానికి సిగ్గుండాలని తీవ్రంగా హెచ్చరించారు. పాలేరు అంటేనే కాంగ్రెస్ అని, పాలేరు నియోజకవర్గం అంటే తనకు సొంతిల్లు అని, ఎవరెన్ని పొర్లుదండాలు పెట్టినా.. మళ్ళీ ఇక్కడ గెలిచేది, నిలిచేది ముమ్మాటికీ కాంగ్రెస్సే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి హఫీజ్ ఉద్దీన్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, జూకూరి గోపాలరావు, కూసుమంచి సర్పంచ్ కొండా కృష్ణవేణి, పాలేరు సర్పంచ్ బానోత్ నాగేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు

# సమన్వయంతో కృషి చేయాలి -రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.





రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతియుతంగా, సురక్షితంగా ఉత్సవాలు నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గణేష్ చవితి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ డా. కె. కిరణ్మయితో కలిసి డీసీపీలు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమై, 24న నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో పాటు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. గణేష్ శోభాయాత్ర మార్గాల్లో గుంతలు, దెబ్బతిన్న రహదారులకు ప్యాచ్‌వర్క్ చేపట్టాలని, నిమజ్జన ప్రదేశాల్లో క్రేన్లు, బారికేడింగ్, వేదికలు, మొబైల్ టాయిలెట్లు, తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆర్డీఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు సమన్వయంతో ప్రతి ఉత్సవ కేంద్రాన్ని ముందుగానే పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. విద్యుత్ సరఫరా, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ వైర్లు, కనెక్షన్లు తదితర అంశాలను విద్యుత్ శాఖ నిపుణుల సహకారంతో తనిఖీ చేయాలని సూచించారు. ఉత్సవ మండపాలు, విగ్రహాల ఏర్పాటు ప్రదేశాలను సురక్షితంగా ఎంపిక చేసి, అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పొందాలని, మండపాల నిర్మాణం పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉత్సవాల సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మండపాల వద్ద పరిశుభ్రత, ఫాగింగ్, పారిశుధ్య చర్యలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయాలని సూచించారు.విగ్రహాల ఊరేగింపు సమయంలో వాహనాల్లో యాంత్రిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు తనిఖీలు చేపట్టాలని, నిమజ్జన మార్గాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు, వంగిన చెట్లు తదితర ప్రమాదకర అంశాలను తొలగించాలని తెలిపారు. చెరువుల వద్ద అవసరమైన సంఖ్యలో క్రేన్లు, బారికేడింగ్, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, వైద్య, ఆర్అండ్‌బీ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు, కంట్రోల్ రూమ్, వేగవంతమైన స్పందన వ్యవస్థను ఏర్పాటు చేసి, ఎక్కడైనా సమస్య తలెత్తిన వెంటనే స్పందించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి ప్రమాదాలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు.భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, నిమజ్జన ప్రదేశాల్లో తగినన్ని క్రేన్లు, నిరంతర విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి స్టేట్ ఎగ్జిక్యూటివ్ రవీందర్ రెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఛైర్మన్ కె.నిరంజన్, సెక్రెటరీ సాయికిరణ్ చారి, వైస్ ప్రెసిడెంట్ టి.ఆనంద్ గౌడ్, ఆర్డీఓలు శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, ఆర్అండ్‌బీ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం...

హామీలు మాత్రం కొండంత..

అమలు మాత్రం చీమంత శూన్యం..

అయోమయంలో వ్యవసాయం సంక్షోభంలో రైతాంగం..

కాంగ్రెస్ 1000 రోజుల విధ్వంస పాలనపై బీఆర్ఎస్ పోరాటం..

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్





**లోకల్ గైడ్ న్యూస్ 03 కొందుర్గ్. :** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల నిర్బంధ పాలనలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిందని, ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్నదాతలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కొందుర్గ్ మండల కేంద్రంలోని జి.ఎం. పటేల్ గార్డెన్‌లో ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి వ్యవసాయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను బీఆర్ఎస్ నాయకులు వివరించారు. వరంగల్ చేవెళ్ల నిరుద్యోగులకు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను గాలికొదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేసిందని విమర్శించారు. రైతులకు రైతు భరోసా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రూ.2 లక్షల రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి ఆ హామీని కూడా నీరుగార్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అందిన రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం రైతులకు కనీసం పది గంటల పాటు కూడా నిరంతర విద్యుత్ అందని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని బోగస్‌గా మార్చిందని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. మద్దతు ధర కోసం రైతులు ఎదురుచూస్తుంటే, పంటల కొనుగోలు కేంద్రాల విషయంలో కూడా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. వర్షాలు, తుఫాన్లు, ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోయిన రైతులకు సకాలంలో పంటల బీమా పరిహారం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మీరు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చక పోతే మరో ఉద్యమం తప్పదహని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ వైస్ చైర్మన్లు, మాజీ వైస్ ఎంపీపీలు, బీఆర్ఎస్ మండల, గ్రామ, మున్సిపాలిటీ, వార్డు అధ్యక్షులు, ప్రస్తుత మరియు మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ యువత, అనుబంధ విభాగాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రావిచేడ్‌లో ఘనంగా జల మహోత్సవం

నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన.. ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహణ

ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం: సర్పంచ్ బొప్పిడి గోపాల్





**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 3: :** నీటి సంరక్షణ ఆవశ్యకతను ప్రజలకు తెలియజేస్తూ, సురక్షిత తాగునీటి వినియోగంపై అవగాహన కల్పించేందుకు రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో గురువారం జల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు బొప్పిడి గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జల మహోత్సవంలో భాగంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగిస్తామని, నీటి వనరులను పరిరక్షిస్తామని గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. నీటి విలువను ప్రతి ఒక్కరూ గుర్తించి, భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా ఇప్పటి నుంచే సంరక్షణ చర్యలు చేపట్టాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొప్పిడి గోపాల్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించడంలో మిషన్ భగీరథ ఎంతో కీలకంగా పనిచేస్తోందన్నారు. నీటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నీటి వనరులతో పాటు సహజ వనరులను కూడా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గోపాల్ పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామస్థులు తమ ఇళ్ల పరిసరాల్లో ఇంకుడు గుంతలు, నీటి కుంటలు నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవచ్చని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటి ప్రతి చుక్కను విలువైన వనరుగా భావించి పొదుపుగా వినియోగించాలని, వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా భూగర్భ జలాల పెంపునకు ఉపయోగించుకోవాలని ఆయన గ్రామస్థులకు సూచించారు. నీటి సంరక్షణపై ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పించేందుకు గ్రామస్థులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ సహాయ ఇంజనీర్ జయశ్రీ, ఉపసర్పంచ్ బందరి యాదయ్య, మాజీ ఎంపీటీసీ యాదయ్య, వార్డు సభ్యులు హనుమంతు నాయక్, అనిల్, గ్రామ నాయకులు పాండు, సాయికుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి నాయక్, క్షేత్ర సహాయకుడు యాదగిరి, మిషన్ భగీరథ సిబ్బంది శివలింగం, సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు. నీటి సంరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు, ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. గ్రామస్థుల భాగస్వామ్యంతో జల మహోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక




## సరూర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి.



**రంగారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 3 ( లోకల్ గైడ్ ):** రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి సరూర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, రోగుల హాజరు, ఓపీ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, ల్యాబొరేటరీ సేవలు, ప్రసూతి, శిశు ఆరోగ్య సేవలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందేలా సిబ్బంది సమయపాలన పాటిస్తూ, అందుబాటులో ఉన్న అన్ని సేవలను ప్రజలకు తెలియజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, మందుల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి సూచించారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం, డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 3 :** ఖానాపూర్: కేస్లాగూడ గ్రామంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. గ్రామానికి చెందిన కోడి గంగన్న నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, నూతన గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను అభినందించారు. అనంతరం గ్రామంలో నూతనంగా మంజూరైన డిజిటల్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.

## ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలి: ఎమ్మెల్యే బొజ్జు పటేల్




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 3 :** ఉట్నూర్: ఉట్నూర్ మండల కేంద్రంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి నేడు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన హెడ్ సొసైటీ ఉట్నూర్, ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే గారు అన్నారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కావడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గారు సూచించారు. ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడంతో పాటు ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ప్రజల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది అని, భవిష్యత్‌లో కూడా ఇలాంటి ఆరోగ్య సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ.

ప్రిన్సిపల్ బ్యూలా.




**లోకల్ గైడ్/బంట్వారం:** విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్యూలా సూచించారు. మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో గురువారం విద్యార్థులకు ఉచిత యూనిఫాంల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బ్యూలా, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భ్రమరాంబ కలిసి విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం పలు సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి విద్యలో రాణించాలని విద్యార్థులకు సూచించారు. యూనిఫాంల పంపిణీతో విద్యార్థుల్లో ఉత్సాహం నెలకొందని, పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై మెరుగైన ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండె , ఊపిరితిత్తుల వైఫల్యంలో ఎకమో కీలక ప్రాణాధార చికిత్స

ఖమ్మంలో యశోద మెడికల్ సెంటర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం




**ఖమ్మం, సెప్టెంబర్,3: లోకల్ గైడ్:** ఖమ్మం : తీవ్రమైన గుండె లేదా ఊపిరితిత్తుల వైఫల్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ఎక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ (ఎకమో) ఒక కీలకమైన అధునాతన ప్రాణాధార చికిత్సగా ఉపయోగపడుతుందని యశోద హాస్పిటల్స్ వైద్యులు తెలిపారు . ఖమ్మంలోని యశోద మెడికల్ సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ డి. మధు కిరణ్ , డాక్టర్ వినీత్ ఇలాపురం , డాక్టర్ బి. అభిషేక్ మాట్లాడుతూ హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్‌లో అత్యాధునిక వైద్య మౌలిక సదుపాయాలు , అనుభవజ్ఞులైన నిపుణుల బృందం మరియు అధునాతన చికిత్సా విధానాలతో ఎకమో సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు . ఎకమో ఎలా పనిచేస్తుంది ? ఎకమో లో ప్రత్యేకమైన కాన్యులాల ద్వారా రోగి శరీరం నుంచి రక్తాన్ని బయటకు తీసి , ఎకమో సర్క్యూట్‌లోని మెంబ్రేన్ ఆక్సిజనేటర్ ద్వారా రక్తంలోకి ఆక్సిజన్‌ను అందించి , కార్బన్ డయాక్సైడ్‌ను తొలగిస్తారు . అనంతరం ఆక్సిజన్‌తో సమృద్ధిగా ఉన్న రక్తాన్ని తిరిగి రోగి శరీరంలోకి పంపిస్తారు. ఈ విధంగా ఎకమో కొంతకాలం పాటు ఊపిరితిత్తుల పనితీరుకు, అవసరమైన సందర్భాల్లో గుండె పనితీరుకు కూడా మద్దతు అందించే కృత్రిమ జీవనాధార వ్యవస్థగా పనిచేస్తుంది . తీవ్రమైన గుండెపోటు కారణంగా ఏర్పడిన కార్డియోజెనిక్ షాక్ , తీవ్రమైన గుండె వైఫల్యం , తీవ్రమైన శ్వాసకోశ వైఫల్యం ( ఏ ఆర్ డి ఎస్ ) , ఊపిరితిత్తుల వైఫల్యం వంటి ప్రాణాపాయ పరిస్థితుల్లో, ఎంపిక చేసిన రోగులకు ఎకమో ప్రాణాలను నిలబెట్టే వంతెనగా (బ్రిడ్జి థెరపీ) ఉపయోగపడుతుందని వైద్యులు వివరించారు . అలాగే గుండె లేదా ఊపిరితిత్తుల మార్పిడి (ట్రాన్స్‌ప్లాంటేషన్) కోసం ఎదురుచూస్తున్న లేదా మార్పిడికి సిద్ధమవుతున్న ఎంపిక చేసిన రోగులకు కూడా ఎకమో కీలకమైన మద్దతును అందించగలదని తెలిపారు . ఎకమో లో ప్రధానంగా వి ఏ - ఎకమో ( వినో - అరటీరియల్ ఎకమో ) మరియు వి వి - ఎకమో ( వినో - వేనొస్ ఎకమో ) అనే రెండు విధానాలు ఉంటాయి. గుండె పనితీరుకు కూడా మద్దతు అవసరమైన సందర్భాల్లో వి ఏ - ఎకమో ను ప్రధానంగా తీవ్రమైన ఊపిరితిత్తుల వైఫల్యంలో గుండె పనితీరు తగినంతగా ఉన్నప్పుడు వి వి - ఎకమో ను ఉపయోగిస్తామని వైద్యులు తెలిపారు . హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్‌లో అత్యంత అనుభవజ్ఞులైన వైద్యులు , సర్జన్లు , క్రిటికల్ కేర్ నిపుణుల సమన్వయంతో పాటు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం , కఠినమైన భద్రతా ప్రమాణాలు , వ్యక్తిగతీకరించిన చికిత్సా ప్రణాళిక మరియు సమగ్ర శస్త్రచికిత్సకు ముందు , అనంతర సంరక్షణ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఏ. శ్రీధర్ రావు, కె. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాగితాల్లో ఘనం - రోగులకు నరకం!

అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం!

ప్రైవేటు దందాకు పేదల ప్రాణాలు బలి!

సకల సౌకర్యాలంటూ ప్రజాప్రతినిధుల డొల్ల మాటలు!

కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం

**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** పేదవాడికి ప్రాణవాయువు కావాల్సిన ప్రభుత్వ వైద్యశాల నేడు శాపంగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట సామాజిక ఆసుపత్రి రోగుల పట్ల పూర్తి నిర్లక్ష్యానికి సజీవ నిదర్శనంగా దర్శనమిస్తోంది. కాగితాలపై సకల సౌకర్యాలతో మూడు పూలు ఆరు కాయలుగా అభివృద్ధి చెందుతోందని ప్రజాప్రతినిధులు చేస్తున్న ప్రచారాలు కేవలం మాటలకే పరిమితమయ్యాయి. రోగం నయమవుతుందన్న ఆశతో లోపలికి వెళ్లిన పేదలు అక్కడి సిబ్బంది తీరు చూసి భయభ్రాంతులకు గురై వెనుతిరిగే దయనీయ పరిస్థితి దాపురించింది. దందాగా మారిన వైద్య సేవలు ప్రభుత్వ జీతాలు పొందుతూ పేదలకు ఉచితంగా వైద్యం అందించాల్సిన ప్రధాన బాధ్యులే ప్రైవేటు క్లినిక్‌లు, ఆసుపత్రులు వెలగబెట్టి వ్యాపారం చేస్తున్నారు. సర్కారు దవాఖానాకు వచ్చే అమాయక రోగులకు లేని జబ్బులను ఆపాదించి మా ఆసుపత్రికి వస్తే రూ.50 వేలకు బదులు రూ.40 వేలకే వైద్యం చేస్తాం అంటూ బహిరంగంగానే దోపిడీకి తెరతీస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని తమ సొంత దందాలకు రిక్రూట్‌మెంట్ కేంద్రంగా మార్చుకున్న తీరు ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. ఇదంతా ఒక ఎత్తు అయితే ఆసుపత్రిలో కొందరు నర్సులు పేషంట్ల నుండి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేస్తూ పేద రోగులను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేరుకే పెద్దాసుపత్రి.. చేసేదంతా 'రెఫరల్' దందా! సర్వరోగ నివారిణిగా వెలుగొందుతోందని ప్రచారం చేసుకుంటున్న అశ్వారావుపేట ప్రభుత్వ వైద్యశాల సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది.




రోగి లోపలికి అడుగుపెట్టడమే ఆలస్యం ఇక్కడ సౌకర్యాలు లేవు, పై దవాఖానాకు పొండి అంటూ రెఫరల్ చీటీ రాసి చేతిలో పెట్టడమే ఇక్కడి నిపుణులైన వైద్యుల ప్రధాన విధిగా మారిందన్న విమర్శలు



తీవ్రస్థాయిలో వెల్లువెత్తుతున్నాయి. అత్యాధునిక యంత్రాలు, సకల హంగులు సమకూర్చామని ప్రజాప్రతినిధులు ఆకాశానికెత్తుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం చిన్నపాటి చికిత్స అందించేందుకు కూడా చేతులెత్తేస్తూ రోగులను ఇతర ప్రాంతాలకు పరుగులు పెట్టిస్తున్నారు. అత్యవసర స్థితిలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వచ్చే పేదలను అంబులెన్సుల చుట్టూ తిప్పుతూ నరకం చూపిస్తున్నారు.

పండంటి బిడ్డ పుడితే.. పక్కాగా వసూళ్లు!




మరోవైపు, ప్రభుత్వం ఉచిత కాన్పులంటూ కోట్లు ఖర్చు పెడుతుంటే, ఇక్కడ పనిచేసే కొందరు సిబ్బంది మాత్రం కాసుల కక్కుర్తితో పేదలను పీల్చి పిప్పి చేస్తున్నారు. డెలివరీ కోసం వచ్చే గర్భిణుల బంధువులను ఏదో ఒక కారణం చెప్పి వేధించడం పరిపాటిగా మారింది. ?పండంటి బిడ్డ పుట్టిన వేళ ఆనందంలో ఉన్న పేద కుటుంబాల నుంచి రూ.1,000 నుంచి రూ.3,000 వరకు నిర్లజ్జగా వసూలు చేస్తున్నారు.

అడిగినంత ముట్టజెప్పకపోతే తల్లీబిడ్డల సంరక్షణను గాలికొదిలేసి ముఖం చాటేస్తున్నారన్న ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.

పైసలు ఇస్తేనే మందులు, సపర్యలు లేదంటే నిర్లక్ష్యపు చూపులే శరణ్యమనే రీతిలో గైనిక్ విభాగంలో అక్రమ వసూళ్ల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. వంద పడకల స్థాయికి ఎదుగుతోందంటూ ఊదరగొట్టే ముందు, ఉన్న రోగులకు వైద్యం అందించే బాధ్యతను, గైనిక్ వార్డుల్లో జరుగుతున్న పచ్చి దోపిడీని ఎందుకు అరికట్టలేకపోతున్నారని స్థానికులు నిలదీస్తున్నారు. రెఫరల్ కేంద్రంగా మారిన ఈ ఆసుపత్రి తీరుపై, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సిబ్బందిపై జిల్లా వైద్యాధికారులు ఎప్పుడు కొరడా ఝుళిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పట్టించుకోని సిబ్బంది మురుగునీటి కుంటల మధ్య రోగులు

ఆసుపత్రి లోపల వైద్యుల నుంచి నర్సుల వరకు కనికరం లేని వైఖరి ప్రదర్శిస్తున్నారు.




మలేరియా, టైఫాయిడ్ వంటి తీవ్ర జ్వరాలతో బాధపడుతూ కోర్సు ప్రకారం ఉదయం, సాయంత్రం ఇంజక్షన్లు తీసుకోవాల్సిన రోగులు గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు. రాత్రి 9 గంటలకు ఇవ్వాల్సిన మందులను అర్ధరాత్రి 11 గంటలైనా వేయకపోవడంతో పసిపిల్లలు, వృద్ధులు అల్లాడిపోతున్నారు.?డయాలసిస్ యూనిట్, ఆసుపత్రి వార్డుల నుంచి వెలువడే కలుషిత వ్యర్థ నీరు బయటకు వెళ్లే దారి లేక ప్రధాన ప్రాంగణంలోనే నిలిచిపోయింది. దీంతో రోగాలను నయం చేయాల్సిన ఆసుపత్రే కొత్త రోగాల పుట్టగా మారింది.?మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా రూపుదిద్దుకున్న క్యాంటీన్ నిరుపయోగంగా పడి ఉండడంతో రోగులు, వారి సహాయకులకు కనీసం ఆహారం కూడా దొరకని పరిస్థితి. ?బయటి వ్యక్తులు మీడియా ముసుగులో ఆసుపత్రిలో పెత్తనం చలాయిస్తూ, లోపాలను కప్పిపుచ్చుతూ అధికారుల కంటే ఎక్కువజోక్యం చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలూ బేఖాతరు.. ఇక ఉద్యమమే శరణ్యం చుట్టుపక్కల గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం త్వరలోనే ఈ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి విస్తరించాలని ప్రభుత్వం భావిస్తున్న తరుణంలో, క్షేత్రస్థాయిలో ఉన్న ఈ అధ్వాన పరిస్థితులు వ్యవస్థకే మచ్చ తెస్తున్నాయి. జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు ఎన్నిసార్లు తనిఖీలు చేసి హెచ్చరించినా స్థానిక యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ప్రజాప్రతినిధులు సమావేశాల పేరుతో కాలయాపన చేయకుండా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా తక్షణ చర్యలు చేపట్టాల్సి ఉంది. ?ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, వైద్యారోగ్య శాఖ రంగంలోకి దిగి ప్రైవేటు దందాలు నడుపుతున్న ప్రధాన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పూర్తిస్థాయి విచారణ జరిపి సేవలను మెరుగుపరచకపోతే ప్రాథమిక ఆరోగ్య హక్కు కోసం ప్రజా ఉద్యమానికి దిగుతామని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## దామరకుంటలో శ్రీ కృష్ణాష్టమి సంబరాలు



**కాటారం , లోకల్ గైడ్ :** మండల పరిధిలోని దామరకుంట గ్రామం అంగన్‌వాడీ-3 కేంద్రంలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం కేంద్రంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. వేడుకల్లో భాగంగా అంగన్‌వాడీ చిన్నారులను రాధాకృష్ణుల వేషధారణలతో అందంగా ముస్తాబు చేశారు. బుడిబుడి అడుగులతో, చేతిలో పిల్లనగ్రోవులతో చిన్నారులు చేసిన అల్లరి, ఆటపాటలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు టి త్రివేణి మాట్లాడుతూ చిన్నారుల్లో భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకే ఈ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ కోడిపెల్లి పద్మ రాము, కారోబార్ దామోదర్ పటేల్, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు ఎం శ్రీనివాస్, ఏ రవీందర్, బి వెంకటరమణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రజాపాలన 1000 రోజులు పూర్తి.. చర్లలో ఘనంగా భారీ బైక్ ర్యాలీ



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో 1000 రోజులు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా చర్ల మండల కేంద్రంలో గురువారం భారీ బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే శ్రీ తెల్లం వెంకట్రావు పాల్గొని కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ చీమలమర్రి మురళి ఆధ్వర్యంలో, చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ విజయ్ నాయుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లంక రాజు, బ్రహ్మానంద రెడ్డి నేతృత్వంలో బైక్ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజలకు అందిస్తున్న సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. భారీ సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు ర్యాలీలో పాల్గొని ప్రజా ప్రభుత్వానికి తమ మద్దతును తెలిపారు. ర్యాలీతో చర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, బూత్ స్థాయి నాయకులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు




**కాటారం, లోకల్ గైడ్ :** మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను గురువారం కన్నులపండువగా నిర్వహించారు. పండుగను ప్రతిబింబించేలా పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులు, తోరణాలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణల్లో ముస్తాబై సందడి చేశారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు లీలాకృష్ణుడి లీలలను తలపించాయి. అనంతరం ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టిని పగులగొట్టారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే శ్రీకృష్ణుడి జీవితం ద్వారా ధర్మం, సత్యం, కర్తవ్యనిష్ఠ, స్నేహభావం వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి పండుగలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## చర్ల మండలంలో అడవి నల్లేరు అక్రమ రవాణా భగ్నం

3 క్వింటాళ్ల సరుకు స్వాధీనం.. ఆటో సీజ్‌కు చర్యలు



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని కలివేరు గ్రామం నుంచి అడవి నల్లేరును ఆటోలో అక్రమంగా తరలిస్తున్న ఘటనను చర్ల అటవీ అధికారులు పట్టుకున్నారు. ముందస్తు విశ్వసనీయ సమాచారం మేరకు కొద్దిరోజులుగా నిఘా పెట్టిన అధికారులు, సరుకును ఆటోలో తరలిస్తుండగా పట్టుకున్నారు. సెక్షన్ ఆఫీసర్ రాజేష్ ఆధ్వర్యంలోని అటవీ సిబ్బంది నిర్వహించిన తనిఖీల్లో ఆటోలో సుమారు 3 క్వింటాళ్ల అడవి నల్లేరు ఉన్నట్లు గుర్తించారు. బహిరంగ మార్కెట్‌లో ఈ సరుకు విలువ సుమారు రూ.30 వేల వరకు ఉంటుందని సెక్షన్ ఆఫీసర్ రాజేష్ తెలిపారు. అయితే అడవి నల్లేరు అక్రమ రవాణాకు బాధ్యుడైన ప్రధాన వ్యక్తిని వదిలేసి కేవలం ఆటో, డ్రైవర్‌ను మాత్రమే పట్టుకున్నారంటూ కొందరు ఆటోడ్రైవర్లు ఆరోపిస్తూ అటవీ అధికారులతో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. అక్రమ రవాణాకు ఉపయోగించిన ఆటోను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని అటవీ అధికారులు వెల్లడించారు. అక్రమ రవాణా వెనుక ఉన్న వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అటవీ నిబంధనల ఉల్లంఘన : రిజర్వ్ ఫారెస్ట్ లేదా ప్రభుత్వ అటవీ భూముల నుంచి అనుమతులు లేకుండా అటవీ ఉత్పత్తులను పెద్ద మొత్తంలో సేకరించి వాణిజ్య ప్రయోజనాల కోసం వాహనాల్లో తరలించడం నిబంధనలకు విరుద్ధమని అధికారులు తెలిపారు. అనుమతులు లేకుండా అటవీ సంపదను అక్రమంగా రవాణా చేసిన సందర్భాల్లో సరుకుతో పాటు రవాణాకు ఉపయోగించిన వాహనాన్ని కూడా సీజ్ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# గర్జించిన రైతు గర్జన.



**లోకల్ గైడ్ జడ్చర్ల సెప్టెంబర్ 3. :** సెప్టెంబర్ 1 నుంచి 8 వరకు వారం రోజులపాటు బాకీ కార్డుల తో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు 420 హామీల మోసాలను ఎండగట్టే కార్యక్రమాల్లో భాగంగా, కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా పాలనపై రైతు బీమా, రైతుబంధు, యూరియా, 22 ఏ నిషేధిత భూములపైన గురువారం రోజు నవాబుపేట మండల కేంద్రంలో స్థానిక స్టార్ ఫంక్షన్ హాల్ నందు రైతు గర్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబ్నగర్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్. సి. లక్ష్మారెడ్డి హాజరైయ్యారు. నవాబుపేట మండల రైతులు భారీగా తరలివచ్చారు.

## గణనాథుని నామస్మరణతో మార్మోగిన భగవాన్‌దాస్ కాలనీ.



**భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ :** భద్రాచలం పట్టణంలోని భగవాన్‌దాస్ కాలనీలో శ్రీ విఘ్నేశ్వర గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కర్ర పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గణనాథుని ఉత్సవాలకు శ్రీకారం చుడుతూ నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాలనీ వాసులతో పాటు పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ కర్ర పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు గణపతిని స్మరిస్తూ ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. దీంతో కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గణనాథుని నామస్మరణతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. గణేష్ ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు సమష్టిగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులపాటి నాగేశ్వరరావు, కుంజ ధర్మా, సున్నం భూలక్ష్మి, శుభలక్ష్మి, రామకృష్ణ, రాంబాబు, హరి, కుంజ సంతోష్, సాయి కౌశిక్, రాజా, మణి, నిర్మల, మాధవి, నాగేశ్వరరావు, సందీప్, బుబమ్మ, శ్రీదేవి, శ్రీను, ఝాన్సీ, గౌరి, భాస్కర్‌రావు, విష్ణు, నందిని, లక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




# కేస్లాపూర్ నాగోబ ఆలయ అభివృద్ధికి రూ.21 కోట్ల నిధులు

**అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్**





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 3 :** ఇంద్రవెల్లి: మండలంలోని ప్రసిద్ధ కేస్లాపూర్ శ్రీ నాగోబ దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.21 కోట్ల నిధులు మంజూరు చేయడంతో ఆలయ అభివృద్ధి పనులకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే శ్రీ నాగోబ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పీఠాధిపతి, ఆలయ కమిటీ చైర్మన్, మెస్రం వంశస్థులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో మంజూరైన రూ.21 కోట్ల నిధులతో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ ప్రాంగణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేలా పనులను చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా వీఐపీ గెస్ట్‌హౌస్ నిర్మాణం, ఆలయ ముఖద్వారం అభివృద్ధి, కోనేరు పొడిగింపు, గార్డెన్ ఏర్పాటుతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. అనంతరం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆయా అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. నాగోబ దేవాలయం ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో విశిష్టమైనదని, ఆలయ అభివృద్ధితో భక్తులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నాగోబ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మెస్రం వంశస్థులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఊషన్నపల్లి పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**పండుగలు మన సంస్కృతికి సజీవ రూపాలు**

**రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 (లోకల్ గైడ్) :** పండుగలు మన సంస్కృతికి సజీవ రూపాలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో చిన్నారులు వివిధ స్టెప్పులతో నృత్యాలు చేస్తూ, చూపరులను అలరించారు. పిల్లలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో కలిసి ఆనందోత్సాహాలతో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతీ, సంప్రదాయాలకు సజీవ రూపాలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న ఇద్దరు బాలికలు కొమ్ము కార్తిష, ధరణి లక్ష్మీప్రసన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిల్లలిద్దరూ బాగా చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు దీవించి, ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, బండారి సరిత, పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు పలువురు పాల్గొన్నారు.

# నర్సంపల్లి తండాలో డ్రైనేజీ పనుల ప్రారంభం.


**అభివృద్ధిలో మరో ముందడుగు తిరుమలాపూర్ గ్రామపంచాయతీ.**



**లోకల్ గైడ్ జడ్చర్ల సెప్టెంబర్ 3.:** జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామపంచాయతీ నర్సంపల్లి తండాలో డ్రైనేజీ పనులు ప్రారంభం చేసిన గ్రామ సర్పంచ్ బంగారి సంతోషా వెంకటేష్. ఈ సందర్భంగా సర్పంచ్ బంగారి సంతోషా వెంకటేష్ మాట్లాడుతూ, అభివృద్ధిలో మరో ముందడుగు వేసిన తిరుమలాపూర్ గ్రామపంచాయతీ, మరియు గ్రామ ప్రజలందరికీ మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమని డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగింది. ఇకముందు ముందు గ్రామంలో ఉన్నటువంటి అండర్ డ్రైనేజీ పనులు విడుదల వారీగా పరిష్కరిస్తామని, దీనికి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలందరి సహకారంతో గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ మంత్రి రామచంద్ర, పంచాయతీ కార్యదర్శి భరత్ కుమార్, వార్డు సభ్యులు కేతావత్ అరుణ రెడ్య నాయక్, మాజీ సర్పంచ్ రామకృష్ణ గౌడ్, వార్డు సభ్యులు శ్రీనివాసరెడ్డి, సంతోష్ నాయక్, రహమత్, చెన్నయ్య, ఉన్ని సంఘం అధ్యక్షులు చుక్క రాజు, శ్రీశైలం, పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎన్ పుల్లారెడ్డి, మాజీ డిప్యూటీ రాజు, మండల నాయకులు చుక్క మల్లయ్య, చుక్క నరసింహులు, గుర్రం కాడి యాదగిరి, పోలేపల్లి నరేష్, వీరేష్ నాయక్, పి. నరసింహులు, సి.లింగం,పి.చంద్రయ్య, కావలి శ్రీశైలం, అనిల్ కుమార్, సంతోష్, రమేష్, బాసు, రవి, శివ, మరియు లస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సాకేతపురి వరకు రైల్వే పనులకు వేగం

**మంత్రి తుమ్మల విజ్ఞప్తికి కేంద్ర రైల్వే మంత్రి సానుకూల స్పందన**




**కొత్తగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రైల్వే కనెక్టివిటీ కల్పించే దిశగా కీలక ముందడుగు పడింది. పాండురంగాపురం--మల్కన్‌గిరి రైల్వే లైన్‌లో భాగంగా పాండురంగాపురం నుంచి సాకేతపురి (సారపాక) వరకు సుమారు 16 కిలోమీటర్ల రైల్వే లైన్ పనులను ముందుగా చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరారు. దీనిపై కేంద్ర మంత్రి వెంటనే సానుకూలంగా స్పందించి అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. పూర్తి రైల్వే లైన్ నిర్మాణానికి భూసేకరణ, అటవీ అనుమతులు, గోదావరి వంతెన, ఇతర వంతెనల నిర్మాణం వంటి అంశాలు అవరోధంగా ఉన్నాయని మంత్రి తుమ్మల వివరించారు. అయితే పాండురంగాపురం--సాకేతపురి మధ్య రైల్వే లైన్ నిర్మాణానికి పెద్దగా ఇబ్బందులు లేనందున ఈ పనులను ముందుగా పూర్తి చేయాలని కోరారు. ఈ మార్గానికి అవసరమైన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి, భూమిని రైల్వే శాఖకు అప్పగించేందుకు సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్రం నుంచి సానుకూల స్పందన రావడంతో భద్రాచలం రైల్వే కనెక్టివిటీపై ఆశలు చిగురించాయి. సాకేతపురి వరకు రైల్వే సౌకర్యం అందుబాటులోకి వస్తే భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించే భక్తులు, పర్యాటకులకు రాకపోకలు సులభతరం కానున్నాయి. దీంతో ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధి చెందడంతో పాటు స్థానికంగా ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరగనున్నాయి. జిల్లాలోని పారిశ్రామిక రంగానికి కూడా రైల్వే రవాణా మరింత బలాన్ని చేకూర్చనుంది.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయి .!!

**--- కేసీ ఆర్ వ్యవసాయాన్ని పండగ చేస్తే...రేవంత్ ధ్వంసం చేసిండు.**

**---- వెయ్యి రోజుల రేవంత్ పాలనలో... వెయ్యి మంది రైతుల ఆత్మహత్యలు.**

**---- అన్నదాతల ఆక్రోశానికి ప్రభుత్వం పతనమౌతది..**

**--- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.**





**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 3 :** కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం వనపర్తి పట్టణంలోని సహారా ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో వ్యవసాయ విధ్వంసంపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీ ఆర్ వ్యవసాయాన్ని పండగలా చేస్తే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ధ్వంసం చేశారని ఆయన మండిపడ్డారు. వెయ్యి రోజుల రేవంత్ పాలనలో వెయ్యి మంది రైతుల ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతల ఆక్రోశానికి కాంగ్రెస్ ప్ర భుత్వం పతనమౌతుందని ఆయన జోష్యం చెప్పారు . కెసిఆర్ రైతు బంధు, రైతు బీమా పథకాలు దేశానికే దిక్సూచిగా నిలిచాయన్నారు. .దేశంలోనే రైతులకు 24గంటల కరెంట్ ఇచ్చిన ఏకైక నాయకుడు కేసీ ఆర్ అని చెప్పారు. రైతులలో ఆత్మవిశ్వాసం, ఆత్మాభి మానం పెంచింది బీ ఆర్ ఎస్ ప్రభుత్వమన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కాంగ్రెస్ పార్టీ అమలు చేయకుండా రైతులను హరిగోసా పెడుతుందని, రైతుల ఆక్రోశంతో ఈ ప్రభుత్వం పతనం కావడం తధ్యమన్నారు. ప్రజా వ్యతిరేకత వస్తేనే నిరసనలు వెల్లువెత్తాయన్నారు. వలసల రాష్ట్రాన్ని పాడిపంటల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్ అని ఆయన గుర్తు చేశారు. ఆంధ్రుల హేళన నుండి తెలంగాణకు ఆత్మగౌరవాన్ని తెచ్చిపెట్టింది కె.సి.ఆర్ అన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఆంధ్రుల దోపిడిని లెక్కలతో వివరించారని ఆయన చెప్పారు. నీళ్ల,నిధులు, నియామకాలు నినాదంతో తెలంగాణను సుభిక్షంగా మార్చామన్నారు. బచావత్ ట్రిబ్యునల్ జూరాల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి 20టి.ఏం.సి హక్కుగా పేర్కొందన్నారు. జూరాల ప్రాజెక్టు నిర్మాణం 11టి.ఎం.సి నీళ్లకు డిజైన్ చేసి కేవలం 6టి.ఎం.సి లు వాడుకునే హక్కు కల్పించి ఆంధ్రులు జలదోపిడి చేశారన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగం అయిందన్నారు. దశాబ్దాల కాలంగా పాలమూరుకు కాంగ్రెస్ సాగు నీళ్లు అందించలేని అసమర్థత పార్టీ అన్నారు. నీటి కేటాయింపులు లేకున్నా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పోతిరెడ్డి పాడు,వెలుగొండ ప్రాజెక్టులు శరవేగంగా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి సాగించారన్నారు. ప్రతి బడ్జెట్లో కె.ఎల్.ఏ ప్రాజెక్టుకు నిధులు పెట్టీ చంద్రబాబు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేద న్నారు . ప్రజల ఆక్రోశం,ఆకాంక్షలతో తెలంగాణ ఉద్యమం పుట్టిందన్నారు. తెలంగాణకు జలద్రోహ ములో నీలంసంజీవ్ రెడ్డి నుంచి వై.ఎస్ వరకు ఉన్నారన్నారు. కె.సి.ఆర్ తెలంగాణను అభివృద్ధిలో పరుగులు పెట్టించారన్నారు .దేశంలోనే వరిని అత్యధికంగా పండిన రాష్ట్రంగా కె.సి.ఆర్ చేశారన్నారు. పదవులతో సంబంధం లేకుండా అభివృద్ధి లక్ష్యంగా పనిచేశామన్నారు . 33నెలలో కాంగ్రెస్ ఒ క్క ఎకరానికి నీళ్లు ఇవ్వని దుస్థితి?అన్నారు. రేవంత్ రెడ్డి ఆయన మంత్రివర్గం ఎవరు ఎంత దోచుకున్నారో ఒకరిమీద ఒకరు ఆరోపించుకోవడం తప్ప అభివృద్ధి మీద ధ్యాస లేదన్నారు. ముఖ్యమంత్రిపై ఆయన మంత్రివర్గంలోని మంత్రులకు విశ్వాసం లేదన్నారు. ఎవరో వారి అవినీతి బయట పెటాల్సిన పనిలేదు, వాళ్ళ అనుచరులే బయట పెడుతున్నారన్నారు. తెలంగాణలో 33నెలల్లో రేవంత్ రెడ్డి 4 .50లక్షల కోట్లు అప్పుచేసి రికార్డ్ సృష్టించారని ఆయన విమర్శించారు. ఈ సమావేశములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ,మాజీ జెడ్.పి.టి.సి కర్రెస్వామి, మండల పట్టణ అధ్యక్షులు వనం.రాములు, దిలీప్ రెడ్డి, మాజీ చైర్మెన్ ఎద్దులకరుణశ్రీ,, పలుసశంకర్ గౌడ్, రాజశేఖర్, హరిశంకర్ నాయుడు,శ్రీతంగాపూర్ నాయకులు వెంకటస్వామి,పృథ్వీనాథ్, వద్దే రమేష్ ,సర్పంచులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చిదినేపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఘనంగా భూమిపూజ

**అర్హులైన నిరుపేదలందరికీ సొంతింటి కల సాకారం: సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి**



**కాటారం, లోకల్ గైడ్ :** కాటారం మండల పరిధిలోని చిదినేపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ ఇండ్ల' నిర్మాణానికి పండగ వాతావరణంలో ఘనంగా భూ మిపూజ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని లబ్ధిదారుల సమక్షంలో వేదమంత్రాల సాక్షిగా, శాస్త్రోక్తంగా భూమిపూజ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నిజం చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని అన్నారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ నేత శ్రీను బాబుల ప్రత్యేక చొరవతో చిదినేపల్లి గ్రామానికి ఇండ్లు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. లబ్ధిదారులంతా నాణ్యతా ప్రమాణాలతో తమ ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసుకోవాలని, అధికారుల సమన్వయంతో పనులను వేగవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, ఉప సర్పంచ్ కోరల రాజయ్య, వార్డు సభ్యులు కాయిరి పోషమల్లు, బౌతు ప్రభాకర్, భౌతు అరుణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోనాల రమేష్, ఎత్తిరాజీ గణేష్, ఎలా లింగయ్య, జూకంటి రమేష్, బాల్నే తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే సంబరాలు.

**విద్యార్థులు ఒత్తిడిని జయించి క్రమశిక్షణ గా చదివితే లక్ష్యాన్ని చేరుకోవడం సులభం అవుతుంది.**

**కళాశాల చైర్మన్ డాక్టర్ లయన్ రేకులపల్లి విజయ.**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 (లోకల్ గైడ్) :** సెప్టెంబర్ మూడో తేదీ గురువారం రోజున నర్సయ్య పల్లి గ్రామంలోని విజయ ఏసి ఫంక్షన్ హాల్లో శ్రీవాణి జూనియర్ కళాశాల ప్రెషర్స్ డే సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ లయన్ డాక్టర్ రేకులపల్లి విజయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని జయించి క్రమశిక్షణ గా చదివితే లక్ష్యాన్ని చేరుకోవడం సులభం అవుతుంది అని తెలిపారు . ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ విద్యార్థులు సమయమును సద్వినియోగపరుచుకుని విజయం సాధించాలని తెలపడం జరిగింది.డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా శ్రద్ధగా చదివి తల్లి తల్లిదండ్రులకు కళాశాలకు పేరు తీసుకురావాలని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ కళాశాల విద్యార్థులు సాధించిన మార్కులు మార్కులు విజయాలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల టాపర్లకు ముఖ్య అతిథి డాక్టర్ రేకులపల్లి విజయ మేడం చేతుల మీదుగా బహుమతులు ప్రధాన చేయడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం వివిధ కళాశాలలో ఇంజనీరింగ్ సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలతో ఆహుతులను అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేత్ర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిపై బీఆర్ఎస్ ధ్వజం.

**- భూకబ్జాలు, అవినీతిపై తీవ్ర ఆరోపణలు**

**- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్**




**లోకల్ గైడ్ / తాండూర్ :** తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజుగౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. గురువారం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఫ్యూచర్ సిటీ పరిధిలోని తుమ్మలూరు, ఇబ్రహీంపట్నంతో పాటు వికారాబాద్ జిల్లా పరిధిలోని వివాదాస్పద, ప్రభుత్వ భూములను ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారని ఆరోపించారు. గతంలో డీసీసీబీ చైర్మన్‌గా ఉన్న సమయంలో టెండర్లు నిర్వహించకుండా నిర్మాణ పనులను ఒకే కాంట్రాక్టర్‌కు అప్పగించారని, ఇందులో అవినీతి జరిగిందని విమర్శించారు. తాండూరు నియోజకవర్గంలో ఇసుక, ఎర్రమట్టి అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆలయ స్థలాల్లో దుకాణాల నిర్మాణంలోనూ నిబంధనలు పాటించలేదని పేర్కొన్నారు. 'ఎకరాలు కొని బకరాలకు అమ్మొద్దు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సమాధానం చెప్పాలని రాజుగౌడ్ డిమాండ్ చేశారు. తాము చేసిన ఆరోపణలు కాదని, స్వయంగా ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను మాత్రమే గుర్తు చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని, నిజాయితీ నిరూపించుకోవాలంటే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్‌గౌడ్, నాయకులు పట్లోళ్ల నర్సింలు, మాజీ వైస్ చైర్మన్ ఆసిఫ్, శోభ రాణి,మాజీ కౌన్సిలర్ పరిమళ రవీందర్, ఇర్ఫాన్, ఏఎంసీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బంట్వారం మండలానికి రూ.6.91 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం.



**లోకల్ గైడ్/బంట్వారం: :** ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని నాయకులు తెలిపారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కృషితో బంట్వారం మండలానికి రూ.6.91 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) మంజూరైంది. మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై. మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా సంబంధిత లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో భరోసానిస్తోందన్నారు. పేదలు, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంట్వారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి. పురుషోత్తంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారుల సందడి.




**లోకల్ గైడ్/బంట్వారం:** మండల కేంద్రంలోని నవోదయ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. రంగురంగుల వస్త్రాలు ధరించి చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. శ్రీకృష్ణుడి బాల్య లీలలను ప్రతిబింబించేలా చిన్నారులు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బాల బ్రహ్మచారి మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్నారులకు పరిచయం చేయడంతో పాటు పండుగల ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, ఐక్యత, సృజనాత్మకతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనిల్ కుమార్ పై చర్యలు తీసుకోవాలి.

**- పట్టణ పోలీసులకు టిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు.**



**లోకల్ గైడ్/తాండూర్:** టిఆర్ఎస్ పార్టీ అధినేత కవిత అక్కపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అనిల్ కుమార్ అనే వ్యక్తి పై సిద్ధపరమైన చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ తాండూర్ నియోజకవర్గ ఇన్చార్జి వీరమని డిమాండ్ చేశారు. ఈ మేరకు, గురువారం పట్టణ సిఐకి లిఖితపూర్వ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కవిత అక్కపై వ్యక్తిగతంగా, అనుచితంగా వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.ఈ కార్యక్రమంలో వీరమణి, పెట్లోళ్ల అజయ్ కుమార్, కే. శ్రీనివాస్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బాధితునికి పరామర్శించిన ప్రజా ట్రస్ట్ చైర్మన్



**నిర్మల్ జిల్లా భైంసా లోకల్ గైడ్ సెప్టెంబర్ 3 :** ఈ రోజు నర్సాపూర్ మండలం బామ్ని గ్రామ మాజీ సర్పంచ్ దత్తూరం గారు ఇటీవల అనారోగ్యానికి గురికావడం వల్ల అయిన యొక్క ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవడానికి ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పాటిల్ గారు వారి గ్రామానికి చేరుకొని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితం కొనసాగించాలని మనోధైర్యాన్ని అందివ్వడం జరిగింది .ఈ సందర్భంగా వీరితో పాటు సుదర్శన్ గారు ,దత్తసాయి గారు, గుడ్డేటి నర్సయ్యా గారు, రాములు గారు,మాజీ ఎంపీపీ సుభాష్ జాదవ్ గారు , అయిండ్ల ముత్యం రెడ్డి గారు ,మండల నాయకులు ,గ్రామస్థులు పాల్గొనడం జరిగింది

# ఉదారతను చాటుకున్న మంచాల మల్లేష్.

**ప్రభుత్వ పాఠశాలకు తాగునీటి ఆర్ ఓ ప్లాంట్ బహూకరణ.**

**మల్లేష్ ను అభినందించిన మండల విద్యాధికారి సుధాకర్.**



**లోకల్ గైడ్ జడ్చర్ల సెప్టెంబర్ 3. :** జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని చొక్కంపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చొక్కంపేట్ గ్రామానికి చెందిన మంచాల మల్లేష్ తన ఉదారతను చాటుకున్నారు. స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కోసం ఇచ్చిన మాటకు కట్టుబడి గురువారం ప్రాథమిక పాఠశాలలో మిని ఆర్ ఓ మినరల్ వాటర్ ప్లాంట్ ను మంచాల మల్లేష్ పాఠశాలకు బహుకరించడం జరిగింది. ఈ సేవ కార్యక్రమానికి సహకరించిన దాత మంచాల మల్లేష్ కి పాఠశాల మరియు విద్యార్థుల తరపున గ్రామ పంచాయతీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు మెంబర్స్, యువకులు, మహిళలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక


# కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో హామీల వైఫల్యం



**గండిపేట్, సెప్టెంబర్ 03 లోకల్ గైడ్:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ పరిపాలనలో ప్రజల ఇచ్చిన 6 గ్యారంటీల హామీల తో ప్రభుత్వం వైఫల్యం చెందిందని మణికొండ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం వెయ్యి రోజుల గడువు తీరిన తెలంగాణ ప్రాంత ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను నెరవేర్చలేదని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మణికొండ డివిజన్ జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ నాయకులు కలిసి స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఇలాంటి నీటి సరఫరా బిల్లులు మంజూరు చేయకుండా గత ఐదు సంవత్సరాల క్రితం వాడిన నీటి బిల్లులను చూపిస్తూ అధిక వసూళ్లకు పాల్పడడం సరికాదన్నారు. నేక్నంపూర్ మణికొండ ప్రాంత పరిధిలో దాదాపు 1500 ఎకరాలపై 22 ఏ నిషేధిత భూ భూభారతి జాబితాలో పెట్టి స్థానిక ప్రజలను ఇబ్బందుల గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రజల ఆస్తి హక్కులకు భంగం కలిగిస్తూ రిజిస్ట్రేషన్లు కాకుండా చేస్తున్నారని వారన్నారు. భూభారతిలో విధించిన నిషేధానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు అయినా ఇంకా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందని ఆయన విమర్శించారు. వచ్చే ఎన్నికలలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

## కారోబార్ గౌడుగు శ్రీనివాస్.

## కులం పేరుతో దూషించి బెదిరించారని పోలీసులకు ఫిర్యాదు




**లోకల్ గైడ్/పెద్దేముల్:** విధులు నిర్వహిస్తున్న తనపై కొందరు దాడి చేసి, కులం పేరుతో దూషించి బెదిరించారని కొంగాపూర్ గ్రామ పంచాయతీ కారోబార్ గౌడుగు శ్రీనివాస్.. ఎమ్మార్పీఎస్ నాయకుల సమక్షంలో పెద్దేముల్ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. శ్రీనివాస్ గత 13 సంవత్సరాలుగా కొంగాపూర్ గ్రామ పంచాయతీలో కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పంచాయతీ పాలకవర్గం ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన మంగలి మొగులయ్య ఇంటి నిర్మాణానికి సంబంధించిన పంచాయతీ పన్ను చెల్లింపుల విషయమై సమాచారం ఇచ్చేందుకు గురువారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఆయన ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా మొగులయ్య కుటుంబ సభ్యులు, వారి బంధువు తన విధులకు ఆటంకం కలిగించి తనపై దాడి చేశారని శ్రీనివాస్ ఆరోపించారు. తన చొక్కా చింపి, నలుగురి సమక్షంలో కులం పేరుతో దూషించడంతో పాటు చంపుతానని బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనను అక్కడే ఉన్న కొందరు వ్యక్తులు గమనించారని తెలిపారు. తనపై దాడి చేసి, కులం పేరుతో దూషించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పెద్దేముల్ ఎస్‌హెచ్‌ఓను శ్రీనివాస్ కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు పలువురు మాట్లాడుతూ... కులం పేరుతో దూషించిన వ్యక్తులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధితుడికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు స్వామిదాస్, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల

# మధిర సీఎం కిట్ లో భాగంగా కాలేజ్ బ్యాగ్స్ పంపిణీ



**మధిర: లోకల్ గైడ్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర ప్రిన్సిపల్ +.శంకర్ గారు ఆధ్వర్యంలో సీఎం కిట్ లో భాగంగా కాలేజీ బ్యాగ్స్ పంపిణీ చేసిననారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత , వైస్ చైర్మన్ కోన ధని కుమార్ , మున్సిపల్ కమిషనర్ కే సామ్యూల్ బి ఐ పాల్, రెండో వార్డ్ కౌన్సిలర్ రమణ నాయక్, పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసినారు. సామినేని సుజాత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నో గొప్ప చదువులు చదువుకోవాలని తెలియజేశారు. మధిర మున్సిపల్ కమిషనర్ గారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మంచి పట్టుదలతో చదివి ఉన్నతమైనటువంటి ఉద్యోగాలను అధిరోహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీూ౹ూ దీ తౌరియా, = లత, ూని షాహిన్ బేగం, ఖ కృష్ణ, ఖ గురవయ్య,కమల, = జ౹ సాంబయ్య,దీ ఉపేందర్,ు నాగరాజు, వీ లాలయ్య, ఖ కొండలరావు అధ్యాపక మరియు అజ్ఞాపకేత్ర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షం ఫామ్ హౌస్ లో, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల గుండెల్లో.


## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ ఆరేళ్ల యాదయ్య.



**లోకల్ గైడ్ జడ్చర్ల సెప్టెంబర్ 3.:** వెయ్యి రోజులుగా కేసీఆర్ ఫాం హౌస్ కి పరిమితమైతే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వెయ్యి రోజులుగా ప్రజల మధ్య ఉంటూ, ప్రజల కోసం పనిచేస్తుందని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ అన్నారు. కెసిఆర్ వెయ్యి రోజుల కాలంలో తీసుకున్న జీతభత్యాలు రూపంలో సుమారు రూ.22.24 కోట్ల ప్రజాధనం అని అన్నారు. వెయ్యి రోజులు ఇంట్లో పడుకున్న కేసీఆర్కు, వెయ్యి రోజులు ప్రజల కోసం పనిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఇదే అని ఆరేళ్ల యాదయ్య అన్నారు. కెసిఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు రాకపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం సచివాలయం నుంచి పల్లె వరకు అభివృద్ధి తీసుకెళ్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూడకుండా బి ఆర్ ఎస్ నాయకులు అవినీతి రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

# సంకల్ప్ ప్రాజెక్టు కింద రిమ్స్

# చిన్న పిల్లల విభాగం ఎంపిక: కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 3 :** కేంద్ర ప్రభుత్వం ద్వారా అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలవుతున్న సంకల్ప్' ప్రాజెక్టు కింద ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రి చిన్న పిల్లల విభాగం ఎంపిక కావడం శుభపరిణామమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ××ఎఖీఔ ఛైర్పర్సన్ డా. కవిత రెడ్డి సీలం తో కలిసి వైద్య శాఖ అధికారులతో సంకల్ప్ ప్రాజెక్ట్, రిమ్స్ లో వైద్య సేవలు, ఇతర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిమ్స్ ఆసుపత్రిలోని చిన్న పిల్లల విభాగంలో అందుతున్న వైద్య సేవలు, అక్కడ అందుబాటులో ఉన్న వసతులు, మౌలిక సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయని అన్నారు. మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం అవసరమైన సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ డా.రాథోడ్ జైసింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.సాధన, ఇతర వైద్య బృందం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేస్లాపూర్ ఆశ్రమ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఆదిలాబాద్ (లోకల్ గైడ్) సెప్టెంబర్ 3 :** ఇంద్రవెల్లి: మండలంలోని కేస్లాపూర్ ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాలను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతులను పరిశీలించి, విద్యార్థినులతో ముచ్చటించారు. విద్యార్థినులతో నేరుగా ఇంటరాక్ట్ అయిన ఎమ్మెల్యే వారి చదువు, పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యలు, అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు తమకు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేస్తూ కష్టపడి చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, తల్లిదండ్రులు, గురువులు గర్వపడేలా ఎదగాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు. విద్యార్థి దశలోనే మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గారు తెలిపారు.

# ప్రతిపక్ష నాయకునిగా కేసీఆర్ విఫలం

## పదవికి రాజీనామా చేయాలి: టీపీసీసీ సభ్యుడు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్

## కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నేతలకు అసహనం





**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 3:** ప్రతిపక్ష నాయకుడిగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని, అసెంబ్లీకి హాజరుకాకుండా ప్రజా సమస్యలను పట్టించుకోని ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని టీపీసీసీ సభ్యుడు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్ నాయకులు తమ రాజకీయ భవిష్యత్తుపై ఆందోళనతో ప్రభుత్వంపై విష ప్రచారానికి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఆమనగల్లు పట్టణంలోని మార్కెట్ యార్డులో బుధవారం మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. బీఆర్ఎస్ రాష్ట్రంలో ప్రతిపక్షంగా కూడా విఫలమైందని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలను కలవకుండా ఉంటే ప్రజల సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తి ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఆధిపత్యం కోసం కొందరు బీఆర్ఎస్ నాయకులు రాజకీయ విమర్శలకు దిగుతున్నారని, వారి రాజకీయ ఎత్తుగడలను ప్రజలు గమనిస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు చేసే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొడతారని పేర్కొన్నారు. వ్యక్తిగత దూషణలు తగవు: పత్యా నాయక్ మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ మాట్లాడుతూ, రాజకీయంగా లబ్ధి పొందేందుకు కొందరు బీఆర్ఎస్ నాయకులు అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ధన అహంకారంతో వ్యక్తిగత దూషణలకు పాల్పడటం సరికాదని, రాజకీయ విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తాను గిరిజనుడిగా మున్సిపల్ చైర్మన్ పదవిలో కొనసాగడాన్ని కొందరు జీర్ణించుకోలేక పదేపదే కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధిని అడ్డుకునేందుకే కొందరు సభలు, సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల్లో అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో కడ్తాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, మార్కెట్ డైరెక్టర్ పసుపుల శ్రీశైలం, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్, ఆదివాసీ రాష్ట్ర నాయకుడు కృష్ణ నాయక్ తదితరులతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ నేతల సంబురాలు...

## 1000రోజుల ప్రజాపాలన పూర్తి సందర్భంగా వేడుకలు...

## సీఎం, పీసీసీ చీఫ్, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం..



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 3( లోకల్ గైడ్) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1,000 రోజులు పూర్తైన సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు సంబురాలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం.... శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కీలక అభివృద్ధి కార్యక్రమాలు, ఊహించనిస్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాల పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవాలు జరుపుకున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, ఉత్సవాలు జరిపారు. తుర్కయంజాల్ చెరువు కట్ట వద్ద, మున్సిపల్ కార్యాలయం ముందు, అంబేద్కర్ విగ్రహం వద్ద మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధారాంరెడ్డి నేతృత్వంలో పార్టీ నేతలు వేడుకలు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ లో ,ఆదిభట్లలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అటు, మంచాల మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. పదేళ్ల కుటుంబ, నిర్బంధ బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా జీవించలేని గ౼డీల పాలననకు విముక్తి లభించి వెయ్యి రోజులు గడిచిందని కాంగ్రెస్ నేతలు అన్నారు. పోలీసుల నిర్బంధాలు, ఆంక్షలు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాకాంక్షల మేరకు ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.

**మల్‌రెడ్డి సారథ్యంలో నియోజకవర్గానికి అగ్రతాంబూలం ...**

మల్‌రెడ్డి రంగారెడ్డి సారథ్యంలో ఇబ్రహీంట్నం నియోజకవర్గానికి నిధుల కేటాయింపులో ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తోందని కాంగ్రెస్ నేతలు తెలిపారు. గత దశాబ్దానికి పైగా కాలంగా ఇక్కడి నుంచి గెలిచిన వారు తమ స్వార్థ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారించారని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి లేని విధంగా ఇబ్రహీంపట్నం ప్రాంతానికి నిధులు తెచ్చి అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మల్‌రెడ్డి రంగారెడ్డి మార్చుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ భూపతిగల్ల మహిపాల్, సీనియర్ నేతలు ఈసీ శేఖర్‌గౌడ్, కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ 'ఏ' బ్లాక్ ప్రెసిడెంట్ పాండురంగారెడ్డి, 'బి' బ్లాక్ ప్రెసిడెంట్ భాస్కరాచారి, మహిళా నేతలు కొత్తకుర్మ మంగమ్మ, గుండమోని జయమ్మ ఇబ్రహీంపట్నం, మంచాల మండలాల పార్టీ అధ్యక్షులు లింగం, నరేందర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం టౌన్ పార్టీ అధ్యక్షులు గౌస్‌పాష, డివిజన్ల అధ్యక్షులు శ్రీనివాస్, ఐలయ్య, రజినీకాంత్, యూత్‌కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు సికిందర్‌రెడ్డి, అయన్‌పటేల్, కౌన్సిలర్లు, వివిధ గ్రామాలు సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో క్రమశిక్షణకు పెద్దపీట

## కొండా సురేఖ, చిన్నారెడ్డి వ్యవహారంపై అధిష్టానానికి నివేదిక

## మహిళలకు కీలక పదవులు.. ప్రజా పాలనలో మరింత ప్రాతినిధ్యం



**లోకల్ గైడ్ ఆమనగల్లు సెప్టెంబర్ 3. :** కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ విషయంలో ఎలాంటి రాజీ లేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణా చర్యల కమిటీ చైర్మన్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి స్పష్టం చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను వెల్లడించారు. శ్రీమతి కొండా సురేఖ, డాక్టర్ జి. చిన్నారెడ్డికి సంబంధించిన వ్యవహారాలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణా చర్యల కమిటీ పరిశీలించిందని మల్లు రవి తెలిపారు. కమిటీ విచారణ అనంతరం సంబంధిత నాయకులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేస్తూ పార్టీ అధిష్టానానికి నివేదిక సమర్పించినట్లు చెప్పారు. క్రమశిక్షణ విషయంలో రాజీ లేదు పార్టీలో పదవి, స్థాయి, సీనియారిటీతో సంబంధం లేకుండా క్రమశిక్షణ అందరికీ సమానంగా వర్తిస్తుందని మల్లు రవి స్పష్టం చేశారు. కమిటీ సిఫార్సుల ఆధారంగా పార్టీ అధిష్టానం, రాష్ట్ర ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని నిర్ణయించి, గవర్నర్‌కు అధికారిక సిఫార్సు పంపినట్లు మల్లు రవి వెల్లడించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా డాక్టర్ జి. చిన్నారెడ్డి నియామకాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. మహిళలకు కీలక బాధ్యతలు పాలన, ప్రజా పరిపాలనలో మహిళలకు మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుందని మల్లు రవి తెలిపారు. ఇందులో భాగంగా గద్వాల్ విజయలక్ష్మిని క్యాబినెట్ మంత్రి హోదాతో తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా, నెరెళ్ల శారదను తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా, జి. సుధా రాణిని వరంగల్ కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్‌పర్సన్‌గా నియమించినట్లు పేర్కొన్నారు. ఈ నియామకాలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు సెప్టెంబర్ 3న జారీ అయ్యాయని తెలిపారు. సుధా రాణి కుడా చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి రెండేళ్లపాటు పదవిలో కొ న సా గ౼ ు తా ౼ ని వివరించారు. క్రమశిక్షణే పార్టీ బలోపేతానికి కీలకం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క్రమశిక్షణ, పార్టీ విధానాల పట్ల నిబద్ధత అత్యంత అవసరమని మల్లు రవి పునరుద్ఘాటించారు. ఎంతటి సీనియర్ నాయకుడైనా, ఏ పదవిలో ఉన్నా క్రమశిక్షణ విషయంలో ఒకే విధమైన నిబంధనలు వర్తిస్తాయని స్పష్టం చేశారు. ప్రభుత్వంలోని కీలక పదవుల్లో మహిళలకు మరింత ప్రాతినిధ్యం కల్పించడాన్ని ఆయన స్వాగతించారు. క్రమశిక్షణకు కట్టుబాటు.. మహిళలకు సముచిత ప్రాతినిధ్యం.. ప్రజా పాలనకు ప్రాధాన్యం అనే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మల్లు రవి పేర్కొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కులాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత, అర్హత కలిగిన వారికి బెస్ట్ అవైలబుల్, ఉన్నత విద్య అమలు,

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 03 మహబూబాబాద్ :** ఎస్సీ,ఎస్టీల కేసుల పరిష్కారంలో వేగవంతంగా చర్యలు, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్. మహబూబాబాద్ జిల్లా జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో కమిటీ చైర్పర్సన్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు హాజరయ్యారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం (౹ూూ ూష్) కింద నమోదైన కేసుల పురోగతి, బాధితులకు అందాల్సిన పరిహారం, కేసుల దర్యాప్తుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,బాధితులకు తక్షణ సహాయం: ఎస్సీ, ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందాల్సిన నష్టపరిహారం, పెన్షన్ , ఇతర సంక్షేమ ఫలాలను ఆలస్యం లేకుండా వెంటనే అందించాలని,రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి కేసుల పరిష్కార వేగాన్ని పెంచాలని ,క్షేత్రస్థాయిలో ఎస్సీ, ఎస్టీ వర్గాలు , ఇతర అన్ని వర్గాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి ప్రభుత్వం అందిస్తున్న చట్టపరమైన రక్షణలపై అవగాహన సదస్సులు నిర్వహించాలనీ, జిల్లాలో 51% ఎస్సీ ఎస్టీలు ల జనాభా ఉందని జనాభా ప్రాతిపదికన వారికి అందాల్సిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, సబ్సిడీ రుణాలు, కొత్తగా నోటిఫికేషన్లు జారీ చేసిన అంగన్వాడీ పోస్టులు, తదితర విభాగాలలో ఆర్ఓఆర్ రోస్టర్ పాయింట్ కచ్చితంగా అమలు చేయాలని, కార్యాలయాలలో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలతో పాటు అన్ని వసతి గృహాలలో కచ్చితంగా పక్కా డైట్ మెనూ పాటించాలని, హాస్టల్ వెల్ఫేర్ అధికారులకు కేటాయించిన వసతి గృహాలలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు, భూ సమస్యలు, అంబేద్కర్ ఓవర్సీస్ స్టడీ, బెస్ట్ అవైలబుల్ స్కీమ్స్, కార్పొరేట్ ఇంటర్ విద్య తదితర పథకాలలో అర్హులైన వారికి కచ్చితంగా అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, జిల్లాలో ప్రజావాణి కార్యక్రమాలలో ప్రత్యేకంగా న్యాయ సేవల కోసం కౌంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా కూడా ఎస్సీ ఎస్టీ, అన్ని వర్గాల ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు, కొత్తగా నియామకమైన కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో అన్ని పరిస్థితులను గమనిస్తూ ఉండాలని ఏమైనా సమస్యలు ఉంటే కమిటీ దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరించే విధంగా ముందుకు సాగాలని సూచించారు, అందరూ అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ మాట్లాడుతూ వేగవంతమైన నమోదైన కేసుల్లో ఎస్డీపిఓ/డిఎస్పీ స్థాయి అధికారులు దర్యాప్తును నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, సంబంధిత న్యాయస్థానాల్లో సకాలంలో ఛార్జిషీట్ దాఖలు చేయాలని, నిష్పక్షపాత విచారణ: ప్రతి కేసులోనూ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు చట్టపరంగా తగిన న్యాయం జరిగేలా చూడాలనీ,ముందస్తు చర్యలు: సమస్యాత్మక గ్రామాలు, ప్రాంతాలను గుర్తించి, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, ప్రతి మాసం జరిగే క్రైమ్ మీటింగ్లో ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టీ కేసుల గురించి చర్చించి వేగవంతంగా చర్యలు తీసుకుంటామన్నారు, ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ కె. అనిల్ కుమార్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పీడీ పురుషోత్తం, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, కమిటీ సభ్యులు, గుగులోతు కిషన్ నాయక్, పంజా కల్పన, గొల్లపల్లి రజనీకాంత్, పులుసం పుష్పలత, గూగులోత్ దేశీ రామ్ నాయక్, పి.రాజేంద్రప్రసాద్, రజిత, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నోటీసులు అందుకొన్న ఓటర్లు ఎలక్షన్ కమీషన్ నిర్దేశించిన 11 పత్రాలలో ఏదో ఒకటి సమర్పించాలి - ఆర్డిఓ, ఈ ఆర్ ఓ ఎన్. జగదీశ్వర్ రెడ్డి.



**లోకల్ గైడ్, (మహేశ్వరం) :** నోటీసులు అందుకొన్న ఓటర్లు ఎలక్షన్ కమిషన్ నిర్దేశించిన 11 పత్రాలలో ఏదో ఒకటి సమర్పించాలని ఆర్డీఓ, ఈ ఆర్ ఓ సూచించారు. తమ ఓటు పోతుందని ఎవరు భయపడొద్దన్నారు. బుధవారం జలపల్లి సర్కిల్ పరిధిలోని పహడి షరీఫ్ వార్డ్ కార్యాలయం లో నిర్వహించిన హియరింగ్ కు హాజరై ఓటర్లందరినీ ఉద్దేశించి మాట్లాడారు. ఇయర్ రింగ్ జరుగుతున్న తీరును తనిఖీ చేశారు. ఏదైనా కారణం చేత హియరింగ్ కు హాజరుకాలేని ఓటర్లు తమ పత్రాలను బి ఎల్ ఓ కు అందజేయవచ్చునన్నారు. ఇప్పటివరకు మహేశ్వరం నియోజకవర్గంలో వారి వారి ఏ ఈ ఆర్ ఓ ల పరిధిలో నిర్వహించిన హియరింగ్ కు హాజరు కాలేకపోయిన ఓటర్లకు వచ్చే సెప్టెంబర్ 5, 6 తేదీలలో మెగా హియరింగ్ ను ఏ ఏ ఆర్ ఓ లు నిర్వహిస్తారని, ఈ మెగా హియరింగ్ కు ఇప్పటివరకు నోటీసులు అందుకున్న ఓటర్లు ఎవరైతే ఇంకా డాక్యుమెంట్స్ ఇవ్వలేదో, ఆ ఓటర్లందరూ వచ్చి తమ తమ పత్రాలను సబ్మిట్ చేయవచ్చునన్నారు. వృద్ధులు, వికలాంగులు, ఆరోగ్యం బాగా లేనివారు, ఇంకా ఏదైనా కారణం చేత హియరింగ్ కు హాజరుకాలేని ఓటర్లు తమ తమ పత్రాలను డైరెక్ట్ గా బి ఎల్ ఓ లకు అందించవచ్చును. ఈ కార్యక్రమంలో జల్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి వెంకట్ రామ్ , మహేశ్వరం నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ నరేష్ , జలపల్లి సర్కిల్ ఏ ఎం సి వినయ్ కుమార్ ,బి, ఎల్, ఓ లు తదితరులు అందరూ పాల్గొన్నారు.

## దగాకోరు ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టలేవ్..!

దమ్ముంటే ఆధారాలతో రండి.!!

ఎమ్మెల్యే పై బురద జల్లితే బీఆర్ఎస్ నేతల గతాన్ని ప్రజల ముందుంచుతాం.

3 ఎకరాలు కొన్నట్లు చూపించి 13 ఎకరాలు కబ్జా చేసింది మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వదిన గారే

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పై మండి పడ్డ కాంగ్రెస్ నాయకులు.




**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 3:** దగాకోరు ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టలేవని, దమ్ముంటే ఆధారాలతో రావాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ నాయక్, కోళ్ల వెంకటేష్, వాల్యానాయక్, కొమ్ము వెంకట స్వామిలు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డి పై బురద జల్లితే బీఆర్ఎస్ నేతల గతాన్ని ప్రజల ముందుంచుతామన్నారు .3 ఎకరాలు కొన్నట్లు చూపించి 13 ఎకరాలు కబ్జా చేసింది మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వదిన గారు కదా అని వారు ప్రశ్నించారు. రూ. 1కోటి 13 లక్షలు గవర్నమెంట్ టాక్స్ ఎగ్గొట్టింది సాక్షాత్తు మాజీ మంత్రి గారే కదా అన్నారు. కుమ్మరి నాగన్నకు గిఫ్ట్ డిడి ఎలా చేస్తారు... కుమ్మరి నాగన్న మీ బంధువా, మీ దయాదులా ...గిఫ్ట్ డిడి చేసేందుకు వాళ్లకు మీకు ఏం బంధుత్వ సంబంధం ఉందా అని వారు ప్రశ్నించారు. పెయిడ్ బ్యాచ్ తో మా ఎమ్మెల్యే పై ఫిర్యాదు చేసినంత మాత్రాన అవాస్తవాలు వాస్తవాలు కాకుండా పోతాయన్నారు. మాజీ మంత్రి ఆత్మ అయిన మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి గారే ఎమ్మెల్యే గారి భూమి కొనుగోలు, విక్రయాలలో ప్రధాన భూమిక పోషించారని వారు గుర్తు చేశారు. పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామ శివారులో 39 కుంటల భూమిని నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే రిజిస్ట్రేషన్ చేసుకున్నారంటూ బీ ఆర్ ఎస్ నాయకు లు చేసిన తప్పుడు ఆరోపణలు, తప్పుడు ఫిర్యాదులపై వెల్టూరు గ్రామ ప్రజలు నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్న భూమికి సంబంధించిన వ్యక్తులు వాస్తవాలను వారు వెల్లడించారు. రఘుపతి రెడ్డి గారే ప్రధాన భూమిక పోషించి కొనుగోలు విక్రయాలు చేయించిన ఈ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా ఏదైనా ఉంటే నిరుపేదలైన రైతులకు చేస్తానని ఎమ్మెల్యే మీడియా మీడియా ముందు చెప్పారన్నారు. రాజకీయ లబ్ధి కోసం కొందరిపై ఒత్తిడి తెచ్చి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసినంత మాత్రాన అవాస్తవాలు వాస్తవాలు కావని, ఇలాంటి నిందారోపణలు మానుకొని మీరు కబ్జా చేసిన కుమ్మరి వాండ్ల మాన్యాన్ని వారికి వెంటనే అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల అధ్యక్షుడు రవికిరణ్ యాదవ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్,సర్పంచులు రవి నాయక్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేష్, సురేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైకమాండ్ నిర్ణయం.. పార్టీ క్రమశిక్షణకు సంకేతం

నాయకులందరూ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలి

వ్యక్తిగత అభిప్రాయాల కంటే పార్టీ ప్రయోజనాలకే ప్రాధాన్యం: మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతా నరసింహ



**లోకల్ గైడ్ఆమనగల్లు, సెప్టెంబర్ 3 :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విషయంలో కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ తీసుకున్న నిర్ణయం సరైనదేనని ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీతా నరసింహ అన్నారు. హైకమాండ్ నిర్ణయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ కట్టుబడి ఉండాలని, ఇది పార్టీ క్రమశిక్షణకు మంచి సంకేతమని పేర్కొన్నారు. ఆమనగల్లు మార్కెట్ యార్డులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. క్రమశిక్షణ గీత దాటితే పార్టీ ఎవరినీ ఉపేక్షించదనే విషయాన్ని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు, వ్యవహరించిన తీరు పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కొండా సురేఖకు సముచిత స్థానం కల్పించినప్పటికీ, ఆ బాధ్యతను నిలబెట్టుకోలేక పార్టీ ప్రతిష్టకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించి పార్టీ ప్రతిష్టను కాపాడాల్సిన అవసరం ఉందని సూచించారు. పార్టీ నిర్ణయాలను గౌరవించడం, అధిష్టానం ఆదేశాలను పాటించడం ప్రతి నాయకుడి బాధ్యత అని గీతా నరసింహ స్పష్టం చేశారు. వ్యక్తిగత అభిప్రాయాల కంటే పార్టీ ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రతిష్టకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న సమయంలో నాయకుల మధ్య సమన్వయం ఎంతో అవసరమని ఆమె అన్నారు. హైకమాండ్ నిర్ణయాలను ప్రశ్నిస్తూ బహిరంగ వ్యాఖ్యలు చేయడం వల్ల కార్యకర్తల్లో గందరగోళం ఏర్పడటంతో పాటు ప్రజల్లో పార్టీపై ప్రతికూల భావన కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని గీతా నరసింహ పిలుపునిచ్చారు. పేర్లు, హోదాలను ఒకేలా సవరించండివార్తను మరింత కుదించి పదునెక్కించండి శీర్షికను మరింత ప్రభావవంతంగా మార్చండి

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

నృత్యాలతో అల్లరించిన చిన్నారులు







**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్నగర్ పట్టణంలోని స్థానిక కృష్ణవేణి ఉన్నత పాఠశాల భాగ్యనగర్ కాలనీ షాద్నగర్ లో గురు వారం పాఠశాల ఆవరణలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆనంద ఉత్సాహంతో జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణుడు గోపిక వేషధారణలతో అందరిని అలరించారు. పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సల్తాన పండగ విశిష్టత ను తెలియ చేశారు.ప్రిన్సిపల్ మాట్లాడుతూశ్రీకృష్ణుడు దేవకీ మాతకు 8వ సంతానంగా, ఎనిమిదవ తేదీన శ్రీకృష్ణుడు జన్మించాడు. సంస్కృతంలో జమ్నా అనే పదానికి జననం అని అర్థం అలాగే అష్ట అంటే ఎనిమిది. వీటన్నింటి కారణంగా శ్రీకృష్ణుడి పుట్టిన రోజుకు కృష్ణాష్టమి అనే పేరు వచ్చింది.. అని వివరించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను ఆకర్షించాయి.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి

హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ .

మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్..

కాంగ్రెస్ పార్టీ ఫరూక్ నగర్ మండల

అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్...

5 వార్డు కౌన్సిలర్ సింగపాగ శిరీష అనిల్ కుమార్....

షాద్నగర్ మున్సిపల్ 5 వ వార్డులో లబ్ధిదారుడు వల్యా చంది

నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలి



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 5 వార్డులో లబ్ధిదారుడు వల్యా చంది నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ హాజరై రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారుడితో గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. నిరుపేదల సంక్షేమం దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకువచ్చిందని, ఈ పథకం ద్వారా అనేక మంది పేదలు సంతోషంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా లబ్ధిపొందిన కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించడం జరుగుతోంది అని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అనే కలను నిజం చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఎంతో మంది నిరాశ్రయులకు స్థిర నివాసం లభిస్తోంది. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని" తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చి తీరుతామని భరోసా ఇచ్చారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అనే కలను నిజం చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఎంతో మంది నిరాశ్రయులకు స్థిర నివాసం లభిస్తోంది. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని" తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చి తీరుతామని భరోసా ఇచ్చారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు మాట్లాడుతూ నాకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డి కి , స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలిపూర్ నేతలు వెంకటేశ్వరరావు, సింగపాగ లక్ష్మయ్య మాజీ వార్డు సభ్యులు, సింగపాగ జంగయ్య, రవి, బాబు నాయక్, సోమ్లా నాయక్, రాజు నాయక్, రెడ్యా నాయక్, హనుమంతు, వెంకటేష్, శంకర్, శేఖర్, సాయి, కిషోర్, రాజు, నవీన్, రాహుల్, అన్నారం సర్పంచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

# 1000 రోజుల కాంగ్రెస్ పాలన మోసపూరితం

అశ్వారావుపేటలో మిన్నంటిన బీఆర్ఎస్ సమరభేరి

కేటీఆర్ పిలుపుతో కదం తొక్కిన గులాబీ శ్రేణులు

6 గ్యారెంటీలు, 420 హామీలను అటకెక్కించారని మాజీ

ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ధ్వజం

**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలతో పాటు 420 హామీలను నెరవేర్చకుండా ప్రజలను దగా చేసిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు కదం తొక్కాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం అశ్వారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ 420 మోసాలపై భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ?మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, పార్టీ ముఖ్య నాయకులు కాసాని నాగ శేషా పద్మ - చంద్రమోహన్, కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి ప్రసాద్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నిరసన ప్రదర్శన హోరెత్తింది. కాసాని పద్మ చంద్రమోహన్ స్వగృహం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఆంజనేయస్వామి గుడి మీదుగా పట్టణ ప్రధాన వీధుల గుండా రింగ్ సెంటర్ వరకు సాగింది. మార్గమధ్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ 420 మోసాలపై పోరుబాట' అన్న భారీ ఫ్లెక్సీలతో, గులాబీ జెండాలు చేతబూని ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై కార్యకర్తలు పెద్దపెట్టున నినాదాలు చేశారు. ?రైతులు, యువతను వంచించిన కాంగ్రెస్: మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ర్యాలీ అనంతరం మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 100 రోజుల్లో నెరవేరుస్తామన్న 420 హామీలను 1000 రోజులైనా పట్టించుకోకపోవడం ముమ్మాటికీ ప్రజాద్రోహమేనని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలను నమ్మి ఓట్లేసిన రైతులు, మహిళలు, నిరుద్యోగులను కాంగ్రెస్ ఘోరంగా




మోసగించిందన్నారు. రైతు భరోసా, ఎకరానికి రూ.15 వేల సాయం, ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, మహిళలకు మహాలక్ష్మి, కల్యాణలక్ష్మికి తులం బంగారం వంటి కీలక పథకాలన్నింటినీ అటకెక్కించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీరు, విద్యుత్ సమస్యలతో పల్లెలు తల్లడిల్లుతున్నాయని, క్షేత్రస్థాయిలో అభివృద్ధి ఆగిపోయిందని ఆరోపించారు. ప్రభుత్వం మెడలు వంచైనా హామీలు అమలయ్యే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని హెచ్చరించారు. అభివృద్ధిని కుంటుపరిచారు: కాసాని పద్మ - చంద్రమోహన్ బీఆర్ఎస్ నాయకులు కాసాని పద్మ - చంద్రమోహన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో ప్రజలకు నిరాశ తప్ప ఏమీ మిగలలేదని విమర్శించారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ లేదని, రైతులకు సకాలంలో ఎరువులు, సంక్షేమ పథకాలు అందడం లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వం తక్షణమే దిగొచ్చి ఆరు గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన ముసుగులో శాపంగా మారిన హామీలు: డా. ఉదయ జ్యోతి - ప్రసాద్



ఎన్నికల వేళ ఇచ్చిన అభయహస్తం హామీలు నేడు ప్రజలకు శాపంగా మారాయని కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి - ప్రసాద్ విమర్శించారు. మున్సిపాలిటీలు, గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా స్తంభించిపోయిందని, మోసపూరిత పాలనపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ భారీ నిరసన కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అంకితం మల్లికార్జున రావు, మాజీ ఎంపీపీ బరగడ కృష్ణ, మాజీ సర్పంచ్ పొట్ట రాజులు, తిమ్మంపేట సర్పంచ్ తుర్రం శ్రీను, మాజీ ఎంపీటీసీ తిరుపతి రావు, జుజ్జూరపు శ్రీరామ్మూర్తి, గుడవర్తి వెంకటేశ్వరరావు, సత్యవరపు సంపూర్ణ, ఆరేపల్లి గోవింద్, శెట్టిపల్లి రఘురాం, తగరం జగన్నాథం, డాక్టర్ ముస్తఫా, పార్టీ సర్పంచ్ అభ్యర్థి నారం అనురాధ, వార్డు సభ్యురాలు కనకమ్మ, తోడేం అనురాధతో పాటు పలువురు మాజీ సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల, పట్టణ స్థాయి నాయకులు, మహిళా నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాల సమర్పణ

పూసల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు.. పట్టణంలో పండుగ శోభ



**లోకల్ గైడ్ ఆమనగల్లు సెప్టెంబర్ 3: రంగారెడ్డి జిల్లా :** ఆమనగల్లు పట్టణ పూసల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలను అందంగా అలంకరించి, పోచమ్మ తల్లికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భక్తులు ప్రార్థించారు. బోనాల సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించడం తో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. డప్పు చప్పుళ్లు, భక్తిగీతాల తో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, మొక్తల వెంకటయ్య, ఎర్రవోలు మహేష్, ఎనమల్ల రమేష్, నాగిళ్ల జగన్, పుల్లారెడ్డి అనూష శ్రీశైలం పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పూసల సంఘం నాయకులు పూసల సత్యం, వెంకటేష్, మోహన్, నారాయణ, నరసింహ, భాస్కర్, మహేష్, అశోక్, సాయిబాబా, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు.

జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం.

విద్యారంగంలో జడ్చర్లకు మహర్దశ,

ట్రైబల్ ట్రిబుల్ ఐటీ, యంగ్ ఇండియా స్కూల్ నవోదయే లక్ష్యం.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా జడ్చర్లను ముందుకు తీసుకెళ్తాం.

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి.



**లోకల్ గైడ్ జడ్చర్ల సెప్టెంబర్ 3. :** గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయని గత ప్రభుత్వం కారణంగా అనేకమంది పేద కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. గ్రామ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి రూ.30 లక్షల మూడ నిధులు కేటాయించి వివిధ అభివృద్ధి పనులకు సహకారం అందించడం జరిగిందన్నారు. తాను పాదయాత్ర చేసిన సమయంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి, అధ్వానంగా ఉన్న అనేక రహదారులను మంజూరు చేయించి నిర్మాణం పూర్తి చేయించామని తెలిపారు. చర్లపల్లి నుంచి గంగాపూర్ వరకు మిగిలి ఉన్న రహదారిని కూడా త్వరలోనే మంజూరు చేయించి నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే తన ప్రధాన లక్షణం అన్నారు. గత ప్రభుత్వం హయాంలో జడ్చర్ల నియోజకవర్గానికి మూడ నిధులను ఇతర ప్రాంతాలకు మళ్లించారని ఎమ్మెల్యే విమర్శించారు. తాను మూధ సమావేశంలో నియోజకవర్గానికి రావలసిన నిధులు తప్పనిసరిగా జడ్చర్లకే కేటాయించాలని పట్టుబడ్డనని, దాని ఫలితంగానే ప్రస్తుతం మూడ విధుల్లో 30% నియోజకవర్గానికి తీసుకురావడం జరిగిందని స్పష్టం చేశారు. అదేవిధంగా బాలానగర్ మండలంలో హెచ్ఎండిఏ ద్వారా మంజూరైన రూ.2 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలో విద్యారంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని సంకల్పంతో ట్రైబల్ ట్రిబుల్ ఐటీ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల, నవోదయ విద్యాలయం వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మన పిల్లల భవిష్యత్తు బాగుంటేనే మన ప్రాంతాల భవిష్యత్తు బాగుంటుందని, విద్య, వైద్యం, రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ జడ్చర్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తెలియజేశారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో అలరించిన 'చిన్నారి కృష్ణులు'

సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన అవసరం హెచ్ఎం పబ్బ రమేష్ గౌడ్.



**వాజేడు,లోకల్ గైడ్ :** మండల పరిధిలోని చింతూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పబ్బ రమేష్ గౌడ్, ఉపాధ్యాయురాలు దొడ్ల సృజన ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారి కృష్ణుల నృత్యాలు, ఆటపాటలు ఆకట్టుకోగా, పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం హెచ్ఎం పబ్బ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన కల్పించడానికే పాఠశాలలో ఇటువంటి పండుగలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయురాలు దొడ్ల సృజనకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకలతో పాఠశాల ఆవరణలో పండగ వాతావరణం నెలకొంది.

## బహదూర్‌గూడ, సరూర్‌నగర్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి క్షేత్రస్థాయి తనిఖీలు.





రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): బహదూర్‌గూడ, సరూర్‌నగర్ ప్రాంతాల్లో ప్రభుత్వ సంస్థలను సందర్శించి, అక్కడ కొనసాగుతున్న సేవలు, విద్యా కార్యక్రమాలు, వైద్య సేవలను రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కీరణ్మయి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం పి పి ఎస్ బహదూర్‌గూడ, అంగన్‌వాడీ కేంద్రం, ప్రీ-ప్రైమరీ పాఠశాల, బహదూర్‌గూడ, యూ పి హెచ్ సి సరూర్‌నగర్, జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం (డి డి ఆర్ సి ) సరూర్‌నగర్లను సందర్శించారు. జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రంలో విద్యార్థులు, వైద్యులు, సిబ్బందితో మాట్లాడి విద్యార్థులకు అందుతున్న శిక్షణ, నిర్వహిస్తున్న తరగతులు అందుబాటులో ఉన్న పునరావాస సేవలను సమీక్షించారు. విద్యార్థుల అవసరాలు, కేంద్రం పనితీరు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల పురోగతిని సమీక్షించి దివ్యాంగులకు నాణ్యమైన సేవలు సమర్థవంతంగా అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణకు నూతన దిశ..

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో షాద్‌నగర్ అభివృద్ధికి కొత్త ఊపిరి

### 1000 రోజుల కాంగ్రెస్ పాలన ప్రజల నమ్మకానికి నిదర్శనం: మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డిలి



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** రేవంత్ రెడ్డి నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకమే కాంగ్రెస్ ప్రభుత్వానికి అతిపెద్ద బలం. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుండగా, షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న కృషి అభివృద్ధికి మరింత వేగం తీసుకొస్తోంది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రతి కుటుంబానికి సంక్షేమం, ప్రతి ప్రాంతానికి అభివృద్ధి అందించడమే మా లక్ష్యం. ప్రజల ఆశీస్సులతో తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్తాం." తెలంగాణలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా షాద్‌నగర్‌లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

### విద్యార్థులను సన్మానించిన పేరెంట్స్ కమిటీ



**గండిపేట్ సెప్టెంబర్ 3 లోకల్ గైడ్:** నార్సింగి గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు బుధవారం జరిగిన బాక్సింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు పేరెంట్స్ కమిటీ ఘనంగా సన్మానించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగాలలో మరింత రాణించాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. విద్యార్థులు చక్కటి విద్యల అభ్యసించి పై చదువులపై ఆసక్తి పెంపొందించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు కామారం నరసింహులు ప్రధాన కార్యదర్శి వేణు కుమార్ జ్ఞానేశ్వర్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన ఇండియన్ హైట్ స్కూల్ విద్యార్థులు

### అభినందించిన కూల్ చైర్మన్ విశ్వేశ్వర్ ప్రిన్సిపాల్ సునీత

### మాస్టర్ సాయినాథ్ ఆధ్వర్యంలో ఎంపిక



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** సెప్టెంబర్ 6 న మహారాష్ట్రలోని మై హెయిర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ జరిగే జాతీయస్థాయి కరాటే పోటీలకు షాద్నగర్ పట్టణంలోని ఇండియన్ హైడ్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు యాదవ్ బ్రోకాన్ కరాటే క్లబ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ మీడియాకు తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ విశ్వేశ్వర్, ప్రిన్సిపాల్ సునీత కరాటే మాస్టర్ సాయినాథ్ యాదవ్ అభినందించారు. విద్యార్థులు హరీష్ రిత్విక రెడ్డి ఎంపికయ్యారు. కరాటే పోటీలో పాల్గొని తమ ఉత్తమ ప్రతిభను కనబరచాలని విద్యార్థులు చదువులతో పాటు కరాటే రాణించాలని ముఖ్యంగా ఆడపిల్లలు కరాటే కచ్చితంగా నేర్చుకోవాలని ఇండియన్ హై స్కూల్ చైర్మన్ విశ్వేశ్వర్ అన్నారు.

# ఉట్నూర్‌లో మెగా వైద్య శిబిరం ప్రారంభం..

### అన్ని రకాల వైద్య పరీక్షలు, మందుల పంపిణీ..




**ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, లోకల్ గైడ్ సెప్టెంబర్ 3:** నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు మెగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలోని హెచ్‌కేజీఎన్ ఫంక్షన్ హాల్‌లో హెడ్ సొసైటీ--ఉట్నూర్ ఆధ్వర్యంలో, ప్రతిమ ఫౌండేషన్--కరీంనగర్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఉట్నూర్ ఐటీడీఏ పీవో మంద మకరంద్, ఉట్నూర్ సర్పంచ్ అనిత శ్రీనివాస్ జాదవ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. హెడ్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం మంచి పరిణామమన్నారు. ఐటీడీఏ పీవో మంద మకరంద్ మాట్లాడుతూ హెడ్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. సేవా భావంతో కార్యక్రమాలను నిర్వహిస్తే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను విస్తరించేందుకు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. హెడ్ సొసైటీ డైరెక్టర్ శ్రీకాంత్ జాదవ్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా విద్య, వైద్యం, సామాజిక రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలను ఒకే చోట అందించాలనే ఉద్దేశంతో శిబిరాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. మెగా వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వైద్యులు ప్రజలకు ఆరోగ్యంపై పలు సూచనలు అందించారు. మారుమూల ప్రాంతాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్, ఆదిలాబాద్ డీసీసీ ఉపాధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, హెడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు శ్రీకాంత్ జాదవ్, డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్ నారాయణ, మాజీ ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, ఉట్నూర్ పంచాయతీ ఉపసర్పంచ్ అశ్రద్ బేగం అన్సారీ, లక్కారం సర్పంచ్ అజ్మీరా రేణుక, సహకార చైర్మన్ ఎస్.పీ.రెడ్డి, వార్డు సభ్యులు, హెడ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా పిఆర్టియు ఊట్కూర్ మండల కార్య వర్గ ఎన్నిక



**నారాయణపేట సెప్టెంబర్ 3:** ఉట్కూర్ మండల పి ఆర్ టి యు మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కేంద్ర ప్రాథమిక పాఠశాల లో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతి థులుగా హాజరైన జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యద ర్శి పల్లె వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా కోరం గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా కోస్గి నరసింహారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ఫజల్ అహ్మద్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎస్. ఆనంద్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలుగా భ్రమరాంబ, ఉపాధ్యక్షులుగా బాపురం మహేష్, మహిళా ఉపాధ్యక్షులుగా శశిరేఖ, కార్యదర్శులుగా విక్టర్ పాల్, సాయప్ప, మహిళా కార్యదర్శులుగా భార్గవి, భారతి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికా రిగా రఘువీర్ వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో కుసుమ ఉట్కూర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు సభా సుల్తానా, పద్మావతి, సుజాత, శ్రీవిద్య, గుర్నాథ్, నారాయణ, భాస్కర్, శశి ధర్ రెడ్డి, అబ్దుల్ సలాం, శివరాజ్, గోపాల్, భాస్కర్, స్వరూప రాజ్, సోహెల్, రవి, సత్యపాల్, మహేష్, శ్రీనివాస్, నాగేష్, హాజీబాబా తదితర ఉపా ధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:9.కార్యవర్గాన్ని అభినందించిన పి ఆర్ టి లో నాయకులు

# అవినీతి కాదు. ప్రజల ప్రేమే నా సంపాదన

### నసరుల్లాబాద్ చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేస్తాం.
### జడ్చర్ల కు రూ.400 కోట్లతో ట్రిబుల్ ఐటి, విద్యారంగం లో కొత్త శకం.
### మాచరం, మహబూబ్ నగర్ బై పాస్ కు రూ. 600 కోట్ల కోసం కృషి.
### గత పాలకుల అవినీతిని ప్రజలు మరిచిపోరు.
### జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.



**లోకల్ గైడ్ జడ్చర్ల సెప్టెంబర్ 3. :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను జడ్చర్ల మండలంలోని నసరుల్లాబాద్ గ్రామంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం హయాంలో నసరుల్లాబాద్ గ్రామంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. గత పాలకులు అవినీతికి పాల్పడుతూ ప్రజా సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. జడ్చర్ల నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ప్రజలకు అన్ని తెలుసు అని అన్నారు. నేను రాజకీయాల్లోకి వచ్చింది సంపాదించుకోవడానికి కాదు. ప్రజల ప్రేమ, నమ్మకం సంపాదించుకోవడానికి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తనపై గతంలో గ్రామానికి వచ్చినప్పుడు కట్టెలతో దాడి చేసిన ఘటన జరిగినప్పటికీ, వ్యక్తిగత పక్షులకు తానివ్వకుండా గ్రామ అభివృద్ధికి సుమారు రూ. కోటి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులకు సహకరిస్తున్నానని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామానికి ఏమీ అభివృద్ధి చేశారో ప్రజలు ఆలోచించాలని ఎమ్మెల్యే ప్రశ్నించారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని గుర్తు చేశారు. మస్రుల్లాబాద్ గ్రామంలో చెరువును అభివృద్ధి చేసి మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్ది, భవిష్యత్తులో ఒక మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ సమగ్ర అభివృద్ధిని కృషి చేస్తానన్నారు. జడ్చర్ల నియోజకవర్గం లో మట్టి అక్రమ తవ్వకాలు, అవినీతికి పాల్పడిన వారు ఎవరో ప్రజలందరికీ తెలుసని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొందరు నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని విచ్చలవిడిగా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు సుమారు 30 సబ్ స్టేషన్లు మంజూరు అయితే, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని 24 సబ్ స్టేషన్ లో మంజూరు చేయించామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం సహకారంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణలో తొలి ట్రిబుల్ ఐటీ ని అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి బాసరలో మంజూరు చేశారని ఎమ్మెల్యే గుర్తుకు చేశారు. ప్రస్తుతం జడ్చర్ల నియోజకవర్గానికి రూ.400 కోట్లతో ట్రిబుల్ ఐటీ కళాశాల మంజూరు కావడం ఈ ప్రాంత ప్రజలకు గర్వకారణం అన్నారు. విద్యా రంగంలో వ్యక్తులను మరింత అభివృద్ధి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మాచారం నుంచి మహబూబ్ నగర్ వరకు బైపాస్ రహదారి నిర్మాణానికి సుమారు రూ. 600 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. బైపాస్ పూర్తి అయితే జడ్చర్ల నియోజకవర్గంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడి, పారిశ్రామిక మరియు ఆర్థిక అభివృద్ధికి మరింత భూతం లభిస్తుందని అన్నారు. గతంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తెలిపారు. గత పాలకుల మాదిరిగా అవినీతికి పాల్పడకుండా, ప్రజల కోసం పనిచేస్తూ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## జిల్లా పోటీలకు శ్రీ ప్రతిభ విద్యార్థుల ఎంపిక



**సెప్టెంబర్ 3:** మాగనూర్ మండలస్థాయి లో నిర్వ హించిన క్రీడా పోటీ లలో శ్రీప్రతిభ విద్యానికేతన్ కు చెందిన 7గురు విద్యా ర్థులు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు శ్రీ ప్రతిభ విద్యానికేతన్ ప్రిన్సిపాల్ వినీల తెలిపారు. కబడ్డీ బాలికలు నవ్యశ్రీ, మహేశ్వరి, కబడ్డీ బాలురు రమేష్, కోకో బాలికలు భూమిక, మహేశ్వరీ, సంజన లు కోకో బాలురు విష్ణులు ఎంపిక కావడం జరిగినట్లు తెలిపారు. చదు వు తో పాటు విద్యార్థులకు ఆటలలో వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా పోటీలకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం హన్మంతు, భాను,సుష్మ,మోనమ్మ,స్వర్ణ,నవనీత,విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

ఫోటో రైట్ అప్:10.జిల్లా పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

## రాజేంద్రనగర్‌లోని హార్టికల్చర్ కాలేజీలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నిరసన.




**రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ):** కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్ పరిధిలోని ఓ పి ఎస్ ఉ సి పి ఎస్ ఉద్యోగులు, నాన్-టీచింగ్ సిబ్బంది, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాజేంద్ర నగర్ లోని హార్టికల్చర్ కాలేజీలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఉద్యోగుల హక్కులు, ఉద్యోగ భద్రత, భవిష్యత్ ప్రయోజనాల సాధన కోసం ఉద్యోగులు ఐక్యంగా నిలిచి తమ సంఘీభావాన్ని చాటారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాన్-టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పొత్తురాజు యాదయ్య, ఉపాధ్యక్షులు కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ దీపారాణి, జాయింట్ సెక్రటరీ అనిల్ రెడ్డితో పాటు విజయ్, హరికృష్ణ, శ్రీహర్ష, భావిత, హరిత, ఉదయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని, హక్కుల సాధన కోసం సమిష్టి పోరాటాన్ని కొనసాగించాలని కోరారు.

## 'స్మార్ట్ రేషన్ కార్డు'లతో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు.

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

### మండల కేంద్రంలో స్మార్ట్ రేషన్ లను పంపిణి చేసిన ఎమ్మెల్యే.



**లోకల్ గైడ్,జిల్లేడు చౌదరిగూడెం.:** ప్రజలు గత ప్రభుత్వాన్ని విశ్వసించి పదేళ్లపాటు అధికారాన్ని కట్టబెడితే పేద ప్రజలకు ఒక్క రేషన్ కార్డును ఇవ్వలేదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన రెండు న్నర సంవత్సరాల వ్యవధిలోనే ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులను మంజూరు చేయటనే కాకుండా ప్రతి కుటుశీబానికి నూతన స్మార్ట్ రేషన్ కార్డులను మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని ఎమ్మెల్యే అన్నారు. గురువారం జిల్లేడు చౌదరిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసిల్దార్ జగదీశ్వర్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప ఆలోచన చేసి రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం అందించి పేదల కడుపు నింపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. మండలంలో ఇప్పటి వరకే మండల పరిషత్ భవనం పూర్తి కావస్తుందని త్వరలో ఆసుపత్రి నిర్మాణం చేపడుతామని అన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను పేదలందరు సద్వినియోగం చేసుకొని కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని సంఘ అధ్యక్షులు బండి లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి రేషన్ డీలర్ల సమస్యలను గుర్తించి సమస్యల పై మాట్లాడటం జరిగిందన్నారు. డీలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డీలర్ల కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు బండి. లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను డీలర్లు శాలవాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎన్ చంద్రశేఖర్, మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలి వేంద్రంపల్లి రాజు, కొందుర్గు మాజీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జితేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యురాలు రజిత, స్థానిక సర్పంచ్ శ్వేతా చంద్రబాబు గౌడ్,భాస్కర్, భీమ్ రాజ్, రామకృష్ణ, బాలరాజ్,సర్పంచులు బోయ రామచంద్రయ్య, నిల నీలయ్య, చందు నాయక్, నాయకులు ఆంజనేయులు,వెంకట నరసింహారెడ్డి,గోపాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాపోలు బాలరాజు, శశిధర్, సలీం, సత్యం,లింగం గౌడ్, దోమ శ్రీను, దామోదర్, అశోక్, మోహన్ కుమార్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ టీచింగ్‌తో సత్తా చాటిన విద్యార్థులు






**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో గురువారం ముందస్తుగా నిర్వహించిన సెల్ఫ్ టీచింగ్ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవం ముందు రోజు సెలవు కావడంతో పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ముందుగానే నిర్వహించినట్లు యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పాఠశాల ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విభాగాధిపతులు, శారీరక విద్యా ఉపాధ్యాయులు, అటెండర్లు, మండల విద్యాశాఖాధికారి, జిల్లా విద్యాశాఖాధికారి తదితర బాధ్యతలను చేపట్టారు. విద్యార్థి-ఉపాధ్యాయులు క్రమశిక్షణతో తరగతులను నిర్వహిస్తూ తోటి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులపై పాఠాలు బోధించారు. చక్కటి ప్రణాళికతో బోధనా నైపుణ్యాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలకు అనుగుణంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయ వృత్తిపై గౌరవాన్ని పెంచుతుందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఉత్తమంగా పాఠాలు బోధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

### నియోజకవర్గ సమస్యలు,అభివృద్ధి అంశాలపై చర్చ...



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గానికి సంబంధించిన పలు ముఖ్యమైన సమస్యలు,ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు,నియోజకవర్గ అభివృద్ధికై తీసుకోవాల్సిన పలు అవసరమైన అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి,రహదారులు,తాగునీరు,విద్య,వైద్యం,ఉపాధి,పట్టణాభివృద్ధి తదితర అంశాలపై ముఖ్యమంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుండి అవసరమైన నిధులు,ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు,కొత్త అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే ఆయనకు వివరించారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్యే వివరించిన అంశాలను సానుకూలంగా పరిశీలించి,ప్రజల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## సంగారెడ్డి నియోజకవర్గం లో కాంగ్రెస్ నాయకుల భారీ బైక్ ర్యాలీ

### కాంగ్రెస్ ప్రభుత్వం 1000 సదర్భంగా కంది, కొండాపూర్, సంగారెడ్డి పట్టణం లో జెండా ఊపి బైక్ ర్యాలీ లో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి



**లోకల్ గైడ్ /సంగారెడ్డి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 1000 రోజులు పూర్తయిన సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గం లో కాంగ్రెస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కంది, కొండాపూర్ మండల కేంద్రాల్లో, సంగారెడ్డి పట్టణం లో డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. సంగారెడ్డి పట్టణం లో రామ్ మందిర్ నుండి ప్రారంభమైన ర్యాలీ భవానీ మందిర్, నల్సాబ్ గడ్డ, రుక్మిణి థియేటర్, శాంతి నగర్ ల మీదుగా రాజంపేట, ఇందిరా నగర్, తార డిగ్రీ కాలేజ్, బైపాస్ రోడ్డు మీదుగా ఐబీ నెహ్రూ జంక్షన్ దాకా కొనసాగింది. ర్యాలీ పూర్తయిన అనంతరం ఐబీ జంక్షన్ వద్ద మాజీ ప్రధానులు



నెహ్రూ, రాజీవ్ గాంధీ ల విగ్రహాలకు నిర్మలా జగ్గారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ దేశం లో ఎక్కడా లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టిందని అంతేకాకుండా కోటికి పైగా రేషన్ కార్డులు అందించదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మూడేళ్ల కాలం లో మహిళ సంఖేమమే ధ్యేయంగా మహిళ కోసం ఉచిత బస్సు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. గత ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూమ్ పథకం నామ్ కే వాస్తే గా సాగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ ప్రభు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, జార్జ్,మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్,నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మహేష్,కంది సర్పంచ్ శ్రీరామ్, రమేష్, భూమేష్, ఫయాజ్, అన్వర్, సురేష్, కిరణ్, వంశీ,రవీందర్ నాయక్, శ్రీశైలం, ప్రశాంత్, రాజు గౌడ్, హరీష్, తాహెర్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# విద్యార్థులు ఆటల్లో రాణించాలి

క్రీడలే ఆరోగ్యానికి బాట

ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 (లోకల్ గైడ్) :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని సుల్తానాబాద్ మండల ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య అన్నారు. క్రీడలే ఆరోగ్యానికి బాట అని పేర్కొన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో మూడు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు గురువారం ముగిశాయి.ముగింపు కార్యక్రమానికి ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య, పెద్దపల్లి జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్, ఇండియన్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఎస్‌జీఎఫ్ పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదల,సమయపాలనతో సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. అనంతరం వివిధ క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు, పతకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి తాండ్ర ప్రణయ్, ఆల్ఫోర్స్ ప్రిన్సిపల్ సత్యం, సీనియర్ ఖోఖో క్రీడాకారుడు బైరగోని రవీందర్, ఖేల్ ఇండియా కోచ్ గెల్లు మధుకర్, టగ్ ఆఫ్ వార్ జిల్లా కార్యదర్శి సంపత్, వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి ప్రసాద్, వెంకటేష్, ఆసియా, శ్రీవాణి, సంధ్య, సత్యనారాయణ, శివ, సతీష్, జ్యోతి, రాజేష్, వెంకటలక్ష్మి, సునీత తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలు అలవర్చుకోవాలి...

డిసిసి మాజీ అధ్యక్షురాలు సురేఖ




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని15వ డివిజన్ మంచిర్యాల గార్డెన్‌లో అభ్యాస జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలకు మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షిస్తు విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు.కొత్తగా కళాశాలలో అడుగుపెట్టిన విద్యార్థులకు ఫ్రెషర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తు విద్యార్థి దశలో క్రమశిక్షణ,పట్టుదల,కృషితో ముందుకు సాగి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థుల ప్రతిభను అభినందిస్తు వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్,స్థానిక కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్,టిపిసిసి సభ్యులు నస్పూర్ పట్టణ ఇంఛార్జి నూకల రమేష్,కళాశాల కరస్పాండెంట్ రమణ,ప్రిన్సిపల్ ఆర్ శ్రీనివాస్,డైరెక్టర్లు సత్యనారాయణ రెడ్డి,డాక్టర్ సుధాతి,మానయ్య ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్‌కు మార్గదర్శకులుగా

# ఉపాధ్యాయులు నిలవాలి : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

విద్యార్థుల్లో ఆలోచన, ఆవిష్కరణ, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించాలి

విద్యను భవిష్యత్తుకు సిద్ధం చేయడమే కాకుండా.. భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తిగా మలచాలి

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఆశయాలను పెంపొందించాలి

లక్ష్య నిర్దేశం నుంచి సాధన వరకు విద్యార్థులకు నిరంతరం మార్గనిర్దేశం చేయాలి






**ఖమ్మం, సెప్టెంబర్ – 03: లోకల్ గైడ్:**ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన భవిష్యత్ అవకాశాలను పరిచయం చేస్తూ, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకునేలా మెంటార్లు మార్గనిర్దేశం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఏ స్వేర్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న వీవత్‌శీతీ రాఅ దీశ్మీతీఎఅఅస్త్ర ఎతీఋఅఅఅస్త్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పెర్ఫార్మన్స్ గ్రేడింగ్ ఇండెక్స్, ఫౌండేషన్ లిటరసీ మరియు న్యూమరసి అంశాల పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ,.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉన్నత విద్య, వివిధ కెరీర్ అవకాశాలు, భవిష్యత్ లక్ష్యాలపై తగిన అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తమ చుట్టూ ఉన్న పరిస్థితులను చూసి చదువుకోవటం వలన కలిగే ఉపయోగాల పై అవగాహన పరచాలి. ప్రస్తుత కాలంలో విద్యతో పాటు ప్రత్యేక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఎన్నో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థి సంప్రదాయ కెరీర్‌లకే పరిమితం కాకుండా, తన ఆసక్తి, ప్రతిభకు అనుగుణంగా వివిధ రంగాల్లో అవకాశాలను అన్వేషించేలా ప్రోత్సహించాలన్నారు. పదో తరగతి కూడా పూర్తి చేయలేకపోయిన ఒక వ్యక్తి వీడియో ఎడిటింగ్ నైపుణ్యాన్ని నేర్చుకొని కంటెంట్ క్రియేటర్లకు వీడియో ఎడిటింగ్ చేస్తూ నెలకు సుమారు రూ.1.50 లక్షల వరకు సంపాదిస్తున్న ఉదాహరణను కలెక్టర్ వివరించారు. విద్య ఒక అంశమైతే, నైపుణ్యం మరో ముఖ్యమైన అంశమని, విద్యార్థులకు ఇటువంటి అవకాశాలను పరిచయం చేయాల్సిన బాధ్యత మెంటార్లపై ఉందన్నారు. విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడటం, తమ ఆలోచనలను వ్యక్తపరచడం, ఇతరులతో సంభాషించడం వంటి అంశాల్లో వెనుకబడకుండా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. ఒకరోజు ఉదయం నిద్రలేచిన వెంటనే ఆత్మవిశ్వాసం రాదని, ప్రతిరోజూ చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధిస్తూ ముందుకు సాగడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఆంగ్లంలో మాట్లాడేందుకు భయపడే విద్యార్థులు మొదట కుటుంబ సభ్యులతో, స్నేహితులతో, తమ చుట్టూ ఉన్న వారితో మాట్లాడటం ప్రారంభించాలని, తప్పులు జరిగినా నిరుత్సాహపడకుండా నిరంతరం సాధన చేయాలని సూచించారు. నేను స్కూల్‌కి ఎందుకు వచ్చాను? చదువు పూర్తయ్యే నాటికి ఏ స్థాయికి చేరుకోవాలి? భవిష్యత్‌లో ఏం కావాలి?" అనే ప్రశ్నలకు ప్రతి విద్యార్థి సమాధానం తెలుసుకునేలా మెంటార్లు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు ముందుగా తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు దశలవారీగా చిన్న చిన్న లక్ష్యాలను ఏర్పరచుకొని సాధన చేసేలా మార్గనిర్దేశం చేయాలని తెలిపారు.ములుగు జిల్లాలో ఇదే తరహా కార్యక్రమాన్ని నిర్వహించగా మంచి ఫలితాలు వచ్చాయని కలెక్టర్ గుర్తు చేశారు. పలువురు విద్యార్థులు డాక్టర్లు, ఇంజినీర్లు, డేటా సైంటిస్టులు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, ఆస్ట్రోనాట్స్ తదితర విభిన్న కెరీర్‌లను ఎంచుకోవాలని ఆకాంక్షలు వ్యక్తం చేశారని తెలిపారు.మెంటర్ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థి వెంటనే తాను ఎంచుకున్న కెరీర్‌లో విజయం సాధించాలనేది లక్ష్యం కాదని, ముఖ్యంగా లక్ష్యం లేని విద్యార్థుల్లో లక్ష్యాలను, ఆశయాలను నింపడం, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు.మెంటర్లు కేవలం ఉపాధ్యాయులు సూచించిన అంశాలను విద్యార్థులకు చెప్పే వ్యక్తులుగా కాకుండా, వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దే క్యాటలిస్ట్‌లుగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమం ఉద్దేశాన్ని పూర్తిగా అర్థం చేసుకొని ప్రతి విద్యార్థిలో సానుకూల ఆలోచనలు, ఆశయాలు, ఆత్మవిశ్వాసం పెంచేలా కృషి చేయాలని అన్నారు.పాఠశాలలో మంచి భవనం, అన్ని వసతులు ఉన్నప్పటికీ విద్యార్థులకు సరైన మార్గనిర్దేశం అందకపోతే ఆశించిన ఫలితాలు సాధ్యం కావని కలెక్టర్ తెలిపారు. అందువల్ల మెంటర్లు విద్యార్థులతో నిరంతరం మమేకమై, వారి ప్రతిభను గుర్తించి, సరైన దిశలో నడిపించాలని సూచించారు.విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి, వారికి అందుబాటులో ఉన్న వివిధ విద్యా, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పరిచయం చేసి, తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నా హెచ్చు. మెంటర్ల కృషి ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి ఎదగగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓ సదానందం, ఏయంవో పెసర ప్రభాకర రెడ్డి, స్వేర్ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీలక్ష్మి రెడ్డి, సంబంధిత అధికారులు, శిక్షకులు, మెంటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లక్ష్మణ రేఖ దాటితే ఎవ్వరిపైనైనా చర్యలు ఉంటాయి: మల్లు రవి.

**హైదరాబాద్: ( లోకల్ గైడ్ ):** కాంగ్రెస్ లక్ష్మణ రేఖ దాటితే ఎంతటి వారిపై అయినా చర్యలు ఉంటాయని తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి తేల్చి చెప్పారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై తీసుకున్న చర్యలే ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లైన్ దాటిన కొండా సురేఖ, చిన్నారెడ్డిని పదవుల నుంచి తొలగించారని చెప్పారు. దీనిపై ఇప్పటికే ఆలస్యంగా నిర్ణయం తీసుకున్నామని చాలా మంది తమను ప్రశ్నించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యయుతంగా సమస్యను పరిష్కరించాలనే ఆలస్యమైందని మల్లు రవి తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ హయాంలో రాజయ్యను సమాచారం లేకుండానే ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించారని మల్లు రవి గుర్తు చేశారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిపై వచ్చిన ఆరోపణలతో క్రమశిక్షణా కమిటీ నివేదిక రూపొందించి కాంగ్రెస్ అధిష్ఠానానికి ఇచ్చిందన్నారు. ఇద్దరి వ్యాఖ్యలను పరిశీలించి సీరియస్ యాక్షన్ తీసుకోవాలని కోరినట్లు ఆయన చెప్పుకొచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ కేడర్‌కు సందేశం వెళ్లేలా చర్యలు ఉండాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ రేఖ దాటితే ఎంతటి వారైనా చర్యలు ఉంటాయని తెలిసేలా ఏఐసీసీ చర్యలు తీసుకుందని రవి వివరించారు. కేసీ వేణుగోపాల్ విదేశాల్లో ఉండటంతో ఈ అంశంపై నిర్ణయం ఆలస్యమైందని మల్లు రవి తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రెండు సార్లు కలిసే అవకాశం ఇచ్చారని, దీంతో కొండా సురేఖ తన వాదనను అధిష్ఠానానికి చెప్పుకున్నారని పేర్కొన్నారు. వారి మధ్య ఏం చర్చలు జరిగాయో తెలియదని చెప్పారు. సీఎం రేవంత్ బ్లాక్‌మెయిల్ చేసి



చర్యలు తీసుకునే వ్యక్తి అయితే నేరుగా చర్యలు తీసుకునేవారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆ విధానం ఉండదని, మంత్రి పదవి నుంచి తొలగించిన తర్వాత కొండా సురేఖ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే కూర్చుని మాట్లాడుకోవాలన్నారు.మరోవైపు, ముఖ్యమంత్రిపై తన కుమార్తె చేసిన వ్యాఖ్యలను సురేఖ ఖండించలేదని మల్లు రవి మండిపడ్డారు. కొండా సురేఖపై తనకు ఫిర్యాదులు అందాయని, కోమటిరెడ్డి బ్రదర్స్‌పై ఫిర్యాదులు వస్తే వారిపైనా చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా కొండా సురేఖ, మురళీ, చిన్నారెడ్డికి తాను వ్యక్తిగతంగా వ్యతిరేకం కాదన్నారు. సురేఖ చేసిన తప్పుల ఆధారంగానే చర్యలు తీసుకున్నామన్నారు. కులాల ఆధారంగా పార్టీలో చర్యలు ఉండవని, కుట్ర అని ఆమె అనుకుంటే తానేమీ చేయలేనన్నారు. సీఎంను ఏమైనా అంటే ఖండించాల్సిన బాధ్యత కేబినెట్ మంత్రిపై ఉంటుందన్నారు. తన కూతురు చేసింది తప్పు అని ఖర్గే దగ్గర కూడా సురేఖ చెప్పలేదన్నారు.పార్టీకి వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే జిల్లా అధ్యక్షుడు, పీసీసీ అధ్యక్షుడు నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని మల్లు రవి చెప్పారు. పార్టీ నేతలు, కార్యకర్తలను ఉత్సాహపరచడానికే రేవంత్ రెడ్డి.. టికెట్ల ప్రకటన, సీఎంగా తానే ఉంటానని చెప్పారన్నారు. దానిని సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసమే ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారనే తప్పా సొంత ప్రయోజనాల కోసం కాదన్నారు. సీఎంగా ఎవరుండాలి.. టికెట్ ఎవరికి ఇవ్వాలనే దానిపై కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందన్నారు. కొండా సురేఖను మంత్రిగా తొలగించినా ఆమె పార్టీలోనే కొనసాగాలని కోరుకుంటున్నామని మల్లు రవి చెప్పుకొచ్చారు.

# రైతు రాజ్యం కాదు.. రావణ రాజ్యం

**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తీవ్ర అన్యాయం చేసిందని బీఆర్ఎస్ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆరోపించారు. కె.టి.ఆర్. ఆదేశాల మేరకు రైతు సమస్యలపై చర్ల మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ.. రైతు సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో రైతుల కష్టాలు మరింత పెరిగాయని విమర్శించారు. రైతు రాజ్యం వస్తుందని ఆశిస్తే రావణ రాజ్యం వచ్చిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోకుండా రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. రైతు బీమా పథకం విషయంలో నిర్లక్ష్యం వహిస్తోందని, రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బీమా వంటి పథకాలు రైతు కుటుంబాలకు భరోసా కల్పించాయని గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో రైతులకు సంవత్సరానికి రూ.15 వేల చొప్పున రైతు భరోసా అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర, సన్న వడ్లకు రూ.500 బోనస్, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని హామీలు ఇచ్చినా వాటి అమలులో ప్రభుత్వం



విఫలమైందని ఆరోపించారు. ఈ హామీల అమలు పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయడం లేదని దొడ్డి తాతారావు ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి ఒక సీజన్‌కే పరిమితం చేశారని, ప్రస్తుతం బోనస్ విషయంలో నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పంటల సాగు కీలక దశలో రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందించాల్సిన ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరించిందని ఆరోపించారు. షాపుల్లో యూరియా అందుబాటులో లేకుండా యాపుల్లో బుకింగ్ పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో, సరిపడా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల భూములను నిషేధిత జాబితాలో చేర్చడంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని, అసైన్డ్ భూముల సమస్యను పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కో-కన్వీనర్ అయినవోలు పవన్‌కుమార్, కొత్తపల్లి సర్పంచ్ ఉప్పట్ల నాగలక్ష్మి, మొగల్లపల్లి ఉపసర్పంచ్ ఎడ్ల రామదాసు, నియోజకవర్గ యువజన నాయకులు కాకి అనిల్, పంజా రాజు, మండల నాయకులు సయ్యద్ అజీజ్, బట్ట కొమరయ్య, రాట్నాల శ్రీరామ్మూర్తి, యూత్ అధ్యక్ష కార్యదర్శులు అంబోజి సతీష్, కుప్పల నిరంజన్, బీసీ సెల్ అధ్యక్షుడు గోరింట్ల వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంబతీని రాము, యువజన నాయకులు తడికల బుల్లేబాయ్, గదేంశెట్టి కిశోర్, కుక్కడపు సాయి, మైప వెంకటేశ్వర్లు, సాంబ తదితర నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థలలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** విద్యాభివృద్ధిలో భాగంగా విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని భీమిని మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి అదనపు గదులు,భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పిస్తు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని,పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నాణ్యమైన విద్యా బోధన చేయాలని తెలిపారు.పాఠశాలలో విద్యారుల సంఖ్య పెంపొందించాలని,విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు.అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ,ఓటర్లు సమర్పించిన వివరాల పరిశీలన అంశాలను పరిశీలించారు.మ్యాపింగ్ కాని,అనామలిస్ జాబితాలో ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి వారు సమర్పించిన ధృవపత్రాలను పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పారదర్శకంగా చర్యలు తీసుకొని,ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,మండల తహసిల్దార్ బిక్కర్ణదాస్ లతో కలిసి





తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూముల రీ సర్వే,సాదా బైనమా,భూభారతి,రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు.రీ-సర్వే ప్రక్రియలో నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని, ఫీల్డ్ రిజిస్టర్,విలేజ్ రిజిస్టర్‌లలో వివరాలు నమోదు చేస్తు,సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని,రీ-సర్వే పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం నెన్నెల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్,మండల తహసిల్దార్ శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి భూముల రీ సర్వే, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ,విచారణ కార్యక్రమాల నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.అదనపు గదుల పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయని,త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.భోజనశాల,వంటశాలలను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని సూచించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.బెల్లంపల్లి మండలం మాలగురిజాల గ్రామ శివారులో గల భూములలో రైతులు వరి సాగు చేస్తున్న విషయాన్ని గమనించి వారితో మాట్లాడారు.ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని,అధిక సాగునీటి అవసరం ఉన్న వరి సాగుతో నష్టపోయే ప్రమాదం ఉందని రైతులకు వివరించారు.

# అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు

మున్సిపల్ కమిషనర్ రమేష్.

**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి పట్టణంలో అనుమతులు లేకుండా మున్సిపాలిటీ అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ హెచ్చరించారు.బెల్లంపల్లి పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, పట్టణ పరిధిలో మున్సిపల్ అనుమతులు లేకుండా, భవన నిర్మాణ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణ పనులపై కఠిన చర్యలు చేపడుతామని మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ తెలిపారు.పట్టణంలో అక్రమ నిర్మాణాలను నియంత్రించడంతో పాటు,పట్టణ ప్రణాళికా నిబంధనలు,భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన నిబంధనలు ఖచ్చితంగా అమలయ్యేలా చర్యలు కొనసాగుతాయని తెలిపారు.ఈ చర్యల్లో భాగంగా బెల్లంపల్లి బస్తీ ప్రాంతంలో బేస్మెంట్ దశలో ఉన్న అక్రమ నిర్మాణం,అదేవిధంగా నేషనల్ హైవే 363కు ఆనుకొని ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు మరో అక్రమ నిర్మాణాన్ని మున్సిపల్ సిబ్బంది తొలగించారు.సంబంధిత నిర్మాణాలకు అవసరమైన మున్సిపల్ భవన నిర్మాణ అనుమతులు లేకపోవడం అమలులో ఉన్న నిబంధనలకు





అనుగుణంగా నిర్మాణ పనులు చేపట్టకపోవడం వల్లనే ఈ చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు.పట్టణ ప్రజలు76జిఓ కింద హక్కులు,పట్టా పొందిన భూముల యజమానులు తమ స్థలంలో ఇండ్లు భవన నిర్మాణం చేపట్టే ముందు తప్పనిసరిగా మున్సిపాలిటీ నుండి భవన నిర్మాణ అనుమతి పొందాలని,కేవలం76జిఓ,సంబంధిత భూ హక్కు పత్రాలు కలిగి ఉన్నంత మాత్రాన భవన నిర్మాణానికి అనుమతి లభించినట్లు భావించరాదని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా ఇంకా పట్టాలు పొందని వారికి కూడా వర్తించే నిబంధనల ప్రకారం అర్హత కలిగి ఉంటే,తమ వద్ద ఉన్న సంబంధిత పత్రాలతో నిర్మాణ పనులు ప్రారంభించే ముందు మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించి,తమ స్థలానికి వర్తించే నిబంధనలు,అవసరమైన అనుమతులపై పూర్తి వివరాలు తెలుసుకొని నిబంధనలకు అనుగుణంగా భవన నిర్మాణ అనుమతి పొందిన అనంతరం మాత్రమే నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు.పట్టణంలో భవన నిర్మాణ అనుమతి లేకుండా లేదా మం జూరైన అనుమతులు,ఆమోదిత నిర్మాణ ప్రణాళికకు విరుద్ధంగా ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టినా,వాటిని మున్సిపల్ అధికారులు క్షుణ్ణంగా వ రి శీ లిం చి, అ వ స ర వై న సందర్భంలో నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయడం,అక్రమ నిర్మా ణాలను తొలగించడం,కూల్చివేయడం జరుగుతుందని తెలిపారు.అక్రమ నిర్మాణాల వల్ల రహదారి భద్రత,పట్టణ ప్రణాళిక,ప్రజా సౌకర్యాలు,భవిష్యత్ మౌలిక వసతుల అభివృద్ధికి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని,పట్టణ ప్రజలు మున్సిపల్ అనుమతి లేకుండా నిర్మాణ పనులు ప్రారంభించి,అనంతరం సమస్యలు తలెత్తినప్పుడు అధికారులను సంప్రదించడం వల్ల ప్రయోజనం ఉండదని ఆయన తెలిపారు.పట్టణ ప్రజలు భవన నిర్మాణ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తు,అవసరమైన చట్టబద్ధమైన అనుమతులు పొందిన అనంతరం తమ ఇంటి,భవన నిర్మాణ పనులు చేపట్టాలని,అలా కాని పక్షంలో అనుమతి లేని భవన నిర్మాణాల యజమానులపై తెలంగాణ మున్సిపల్ యాక్ట్ 2019 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499